RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 315 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఫిబ్రవరి, 18, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## మహా కుంభమేళాలో మరో అగ్నిప్రమాదం



ప్రయోగ్‌రాజ్,ఫిబ్రవరి17:
ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా పెద్ద ఎత్తున కొనసాగుతోంది.ఇదిలా ఉంటే ఈ కుంభమే ళలో సెక్టార్ 18, సెక్టార్ 19 మధ్య అగ్నిప్రమాదం జరిగిన రెండు రోజులకే మరోసారి చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. అగ్నిప్ర మాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని పోలీసులు, అధికారులు తెలిపారు. జనవరి 13న ప్రారంభం అయిన ఈ కుంభమేళలో ఇప్పటి వరకు 52 కోట్ల మంది ప్రజలు పవిత్ర స్నానాలు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ మహాకుంభమేళ కోసం ప్రభుత్వం ప్రపంచంలోనే అతిపెద్ద టెంట్ సిటీ ని నిర్మించింది. కాగా ఈ టెంట్ సిటీల్లో నిత్యం.. మానవ తప్పిదాల వల్ల అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ అగ్నిప్రమాదాల వల్ల ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇదిలా ఉంటే సోమవారం సమయంలో మరోసారి ప్రయాగ్‌రాజ్‌లో సెక్టార్ 8 లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళలో సెక్టార్ 18, సెక్టార్ 19 మధ్య అగ్నిప్రమాదం జరిగిన రెండు రోజులకే మరోసారి చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. ఈ అగ్నిప్రమాదంలో గుడారాలు మినహా.. ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని కుంభ మేళాకు వచ్చిన భక్తులు, స్వామీజీలకు అధికారులు సూచించారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

హైదరాబాద్, ఫిబ్రవరి,17,తెలంగాణ పత్రిక :
ఇసుక అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించిన చెప్పారు. అక్రమార్కులు ప్రభుత్వ ఆదా యానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఇదిలా ఉండగా.. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం అందిస్తుండగా.. ఖర్చును తగ్గిం చేందుకు గాను ఇసుకను ఉచితంగా ఇవ్వాలని డిసైడ్ అయింది. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరాపై సర్కార్ దృష్టి పెట్టింది. ఈ మేరకు నలుగురు ఉన్నతాధికారులతో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇసుక సరఫరాకు ఎటువంటి కొరత రానివ్వ కుండా ఏం చేస్తే బాగుంటుందో సూచించడానికి ఈ కమిటీ అడ్వైజ్ ఇవ్వనుంది. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను స్థానిక వాగుల నుంచి అందిచా లని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఖర్చు తక్కువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అందుకే అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.


- సాగునీటికి,తాగునీటికి ఇబ్బందులు రాకూడదు
- రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ ప్రక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ రోజు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి తాజా ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు (ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న ప్రాంతాలు) మినహాయించి మహబూబ్ నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా, ప్రజలు పునరావళి చేసినందున జారీ ప్రక్రియను వాస్తవంగా వారితో సమాచారం ఇవ్వడం, జిల్లా తకునెప్పుడు ఇది కొనసాగించబడేలా సూచనలు ఇచ్చారు.ప్రస్తుతం కరీంనగర్,మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం , నల్గొండ జిల్లాల్లో ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాలలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఇది కేంద్రంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించిన కొత్త ఆదేశాలు జారీ అవుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు, జారీ ప్రస్తుతములో ఎలాంటి ఎంచుకొనే లక్ష్యాలు వలన మంచి ప్రాముఖ్యత ఇవ్వాలని పర్యవేక్షించారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగునీటి విడుదలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,



ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

## అమెరికా, రష్యా అధికారుల సమావేశం



ఉక్రెయిన్: రష్యా,అమెరికా దేశాలకు చెందిన అత్యున్నత అధికారులు మంగళవారం సౌదీ అరేబియా వేదికగా సమావేశం కానున్నారు. కొన్నాళ్లుగా ఇరు దేశాల మధ్య చెడిపోయిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు డొనాల్డ్ ట్రంప్, పుతిన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా సౌదీలో కీలక సమావేశం నిర్వహించనున్నారు. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, పుతిన్‌కు విదేశాంగ విధాన సలహాదారు యూరీ యుషాకోవ్ రష్యా తరపున చర్చల్లో పాల్గొననున్నట్లు ఆ దేశ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడానికి తీసుకోవాల్సిన చర్యలపైకూడా చర్చించనున్నట్లు తెలిసింది. 'విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, పుతిన్ సలహాదారు యుషాకోవ్ సౌదీ బయలుదేరి వెళ్తున్నారు. రియాద్‌లో అమెరికా ప్రతినిధులతో రెండు దేశాల దౌత్య సంబంధాలపై చర్చలు జరుపుతారు.

# అబద్ధాలతో అభివృద్ధిని కనుమరుగు చేయలేరు

## కాంగ్రెస్ సర్కార్ పై కెసిఆర్ విసుర్లు



హైదరాబాద్, ఫిబ్రవరి,17,తెలంగాణ పత్రిక :
తెలంగాణ పురోగతితెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలోనీళ్లు, నిధులు,నియామకాలపై తీసుకున్న స్పష్టమైన ప్రణాళికలతోనే అద్భుత ఫలితాలను సాధించామని మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఆర్‌బిఐ సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని ప్రశంసిస్తూ ప్రస్తావిస్తున్నాయనిఆయన చెప్పారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఉన్నప్పటికీ అతి తక్కువ సమయంలోనే అన్ని రంగాల్లో ప్రగతి సాధించినట్లు,ఆర్‌బిఐ నివేదికలో స్పష్టంగా పేర్కొనబడిందని కేసీఆర్ వెల్లడించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నేడు జరిగిన కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా, జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన "వందేళ్ళ ముందుచూ పు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణను తిరిగి సస్యశ్యామలం చేసి, ఎగువ భూములకు సాగునీరు అందించామన్నారు. పూడిపోయిన చెరువుల నుతవ్వి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించామన్నారు.ప్రతి గ్రామా నికి తాగునీరు అందించటం, ప్రజలకు హామీలు ఇచ్చినంత మాత్రాన కాకుండా,అంతకుమించి సేవలను అందించే ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్‌మాత్రమే అనికేసీఆర్ అన్నారు. 24గంటల విద్యుత్‌సరఫరా సాధ్యం చేసి, దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. రైతుబంధు పథకం దేశానికే ఆదర్శమని, తెలంగాణను ధాన్యాగారంగా మార్చినట్లు అన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ప్రతీకగా తెలంగాణ అభివృద్ధిని చూపిస్తున్నట్లు పేర్కొన్న కేసీఆర్, 10 ఏళ్లలోనే దేశానికి మోడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని, ఆర్‌బిఐనివేదిక ద్వారా ఈవిషయాన్ని వెల్లడించినట్లు చెప్పారు. తెలంగాణ సమాజానికి ఈ విషయం బాగా తెలుసు,అబద్ధాలు నిలబడవని, సాధించిన ప్రగతిని ఎవరూ తక్కువ చేసిచూపలేరని ఆయన స్పష్టం చేశారు.



## మొన్న అడవులు.. ఇప్పుడు నదులు..

### అమెరికాపై ప్రకృతి పగపట్టిందా..?

లాస్ ఎంజెల్స్: అమెరికాను భారీ వర్షాలుముంచెత్తుతున్నాయి. దీంతో అక్కడి ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కెంటుకీలో భవనాల్లోని వరద నీరు వచ్చి చేరింది. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాలకు 9 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు.అమెరికాపై ప్రకృతిపగపట్టినట్లే కనిపిస్తోంది. మొన్న వరకు కార్చిచ్చు లాస్ ఎంజెల్స్ ను తగులబెట్టింది. కార్చిచ్చు కారణంగా భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఆ తర్వాత అమెరికాలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైనచలిని ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు భారీ వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకుగురిచేస్తున్నాయి. వాతావరణంలోవచ్చినమార్పుల కారణంగా కనీసం తొమ్మిది మంది మరణించారు. మరణించిన వారిలో ఎనిమిది మంది కెంటుకీకి చెందినవారు. భారీ వర్షాల కారణంగా నదులు పొంగి ప్రవహిస్తున్నాయి,



## మళ్లీ పెళ్లి చేసుకుంటున్నా..

- పూలదండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు..!
- మాజీ సీఎం చమత్కారంతో విరబూసిన నవ్వులు.!
- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు..!

గజ్వేల్ నియోజకవర్గంప్రతినిధి,ఫిబ్రవరి17,(తెలంగాణ పత్రిక): మళ్లీపెళ్లి చేసుకుంటున్నా అంటూ మాజీ సీఎం కేసీఆర్ చమత్కరించారు. వివరాల్లోకి వెళితే ఓ దినపత్రిక ఎడిటర్ కుమారుడు వివాహం ఆదివారం సిద్దిపేటలోని గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో జరగగా కేసీఆర్ శోభ దంపతులు ఇవాళ మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని లయ అన్న ఫార్మ్‌కు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. సోమవారం కేసీఆర్ పుట్టిన రోజు కావడంతో అర్చకులు పూలదండలు ఇవ్వడంతో కెసిఆర్ దంపతు లు దండలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా మళ్లీ పెళ్లి చేసుకుం టున్న అంటూ కేసీఆర్ చమత్కరించడంతో అక్కడ ఒక్కసారిగా నవ్వులు విరబూసాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## బీసీ అంశాన్ని దృష్టి మరల్చేందుకే


# కాంగ్రెస్, బీజేపీ నాటకాలు

### - ఎమ్మెల్సీ కవిత




గజ్వేల్, ఫిబ్రవరి 17,తెలంగాణ పత్రిక : బీసీ అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని శాసనమండలి సభ్యురాలు కవిత ఆరోపించారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలం ఎర్రవల్లిలో మాజీ సీఎంకేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించినసుదర్శన యాగం, ఆయుష్ హోమంలో కవిత పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవ పట్టించడానికి మోడీ బీసీనా, కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారన్నారు. వీళ్లు వాళ్లను, వాళ్లు వీళ్లను తిడుతూ వాళ్లిద్దరు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. మోదీ బీసీ అయితేంది కాకపోతేంది ? రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేందీ బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే మా డిమాండ్ అన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలని, ఇవి చేయకుండా మోదీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలకు ఎందుకు అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ చాలా రాజకీయ కుట్రలు చూసింది ఆ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవయన్నారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను హెచ్చరిస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వంకర టింకర మాటలు మాట్లాడి ప్రజలను ఆగం చేస్తున్నారని, ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూపలేదన్నారు.తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ ను తలవని గుండెలేదని, ప్రతి ఒక్కరూ కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆరాధిస్తున్నారన్నారు.

## అగ్గికి బూడిదైన లక్నవరం అడవులు



ములుగు,ఫిబ్రవరి,17,తెలంగాణ పత్రిక :
ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలంలో అతిముఖ్యమైన పర్యాటక కేంద్రంగా ఎప్పుడూ పర్యాటకులతో సందడిగా ఉండే లక్నవరం చెరువు ఒకటి ముఖ్యమైనది. పచ్చని దట్టమైన అడవులు, గుట్టల మధ్య పర్యాటకులను ఆకర్షించే విధంగా నీళ్లతో ఉండే లక్నవరం చెరువు ఉన్న ప్రాంతంలో నిప్పు అంటుకొని మసిగా మారిపోయి అందవిహీనంగా కనబడుతూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతోంది.

## సుజాతనగర్ సెంటర్లో ఘనంగా

# కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్లో డాక్టర్‌తో మొక్క నాటి హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఫ్రూట్స్ బ్రెడ్ పాలు పంపిణీ చేసిన అనంతరం సుజాతనగర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి బాంబులు కాల్చి అంబరానంటిన సంబరాలు జై తెలంగాణ జై కేసీఆర్ జై వనమా జై రేగా మారు మోగిన సుజాత నగర్ సెంటర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సుజాతనగర్ రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్దమల నరేంద్ర కుమార్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లావణ్య సత్యనారాయణ బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు ఎండి హుస్సేన్ ఎక్స్ ఎంపిటిసి కాజా సర్పంచులు బానోతు లక్ష్మణ్ గూగుల్ నెహ్రూ గరిక నాగేంద్ర యూత్ అధ్యక్షులు మాన్సింగ్ బాలాజీ నాయక్ చంద్రగిరి కొండలు దొడ్డి రమేష్ తమ్మిశెట్టి అశోక్ సీతారాములు చల్లి రవి మాలోత్ భీముడు కుమార్ లక్ష్మణ్ ఓర్సు ఉపేందర్ మండే పూర్ణచంద్రరావు ధర్మరాజు నరసింహారావు కత్తి బాలకృష్ణ మాసిన శ్రీకాంత్ చిట్లూరి సుధీర్ కుమార్ చిమట అప్పారావు ఓలిశెట్టి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్యం ముసుగులో చిల్కూర్ బాలాజీ అర్చకుడు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - దాడి చేసిన వ్యక్తులను సంఘ బహిష్కరణ చేయాలి- మతం పేరుతో అరాచకాలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి -సీపీఐ



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ):రామరాజ్యం ముసుగులో చిల్కూర్ బాలాజీ అర్చకుడు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,తెలిపారు. బుధవారం సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమాకుల జంగయ్య, ఆందోజ్ రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రమావత్ అంజయ్య నాయక్, రామస్వామి, ప్రభు లింగం, కన్యగారి నరసింహారెడ్డి, సత్యనారాయణ, సత్తిరెడ్డి, శీను,సుధీర్, లతో కలిసి దేవాలయ అర్చకులు రంగరాజన్ ను ప్రమర్శించి దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడిని తీవ్రంగా ఖండించారు. ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారుని, రంగరాజన్, లౌకికవాది, ప్రజాస్వామ్యవాది, పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భద్రాద్రి జిల్లాలో బీసీ లందరూ కుల గణన చేయించుకోగలరు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు కురుమేల్ల శంకర్, పిలుపు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మరల లెక్కించని కుటుంబాలను లెక్కించాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వ బల్దియా టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కాల్ చేస్తే ఎన్యుమారేటర్ మన ఇంటికే వచ్చి కుటుంబ లెక్కలు కులానికి సంబంధించిన లెక్కలు సామాజిక స్థాయి వివరాలన్నిటిని నమోదు చేస్తారు రాష్ట్రంలో బీసీలందరూ మన హక్కులను మనమే ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గత 75 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టాలని ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు జిల్లా నాయకులు కాసు రామాచారి జక్కుల పాల్గుణ తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

### వెల్దుర్తి మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ 72వ జన్మదిన సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి నాయకులు సంబరాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన నాయకుడు కేసీఆర్ అని తెలంగాణ అభివృద్ధి కోసం పది సంవత్సరాలు కృషి చేసిన నాయకుడు కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాం తెలిపారు, ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి వెల్దుర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సాకారం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శేఖర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పడిగి నరసింహులు, తోట నరసింహులు, మహేష్ యాదవ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి శ్రావణ్, మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి లెటర్ ఇచ్చిన ఎమ్మెల్యే రామదాస్ నాయక్

### షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల పరిధిలోని, ఎదురుగడ్డ లో ఉన్న వారి గృహంలో ముక్క కార్యకర్తల సమావేశంలో,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ ను సోమవారం కొత్తగూడెం ఆయన నివాస గృహంలో కలవడం జరిగింది. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు కోల్పోయిన రాజ్యాంగ హక్కులను,ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏజెన్సీ ప్రాంతా ఎస్సీ కులాలకు స్థానిక రిజర్వేషన్ కొనసాగింది.రాష్ట్ర ఏర్పడ్డాక ఎస్సీ రిజర్వేషన్ జనరల్ లో కలిపి అంధకారంలో నెట్టి వేశారని గోడు వెలిబుచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే రామదాస్ నాయక్ ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థితిగతులను తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెటర్ ఇవ్వడం జరిగింది.లెటర్ ఇచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఉద్యమం తరఫున బొమ్మెర శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఉద్యమానికి సహకరించే ప్రజా ప్రతినిధులకు, మరియు అధికారులకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు కండే రాములు,సలిగంటి కొమరయ్య, వెంకటేశ్వర్లు,ఎనగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, రవీందర్, సాయి




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక): స్థానిక ములకలపల్లి మండలం బీసీ ప్రీమెట్రిక్ హాస్టల్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, రవీందర్, సాయి మాట్లాడుతూ హాస్టల్ చుట్టుపక్కల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్లో ప్రహరీ గోడ లేక బయటనుంచి కుక్కలు, పందులు సంచరిస్తూ పిల్లల్ని ఇబ్బంది పెడుతున్నాయన్నారు. కావున వెంటనే హాస్టల్ యందు ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు త్రాగడానికి శుద్ధమైన నీరు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. స్థానిక డిడి గారు హాస్టల్ ని సరైన పర్యవేక్షణ లేదన్నారు. తక్షణమే డిడి గారు సంబంధిత అధికారులు హాస్టల్ యందు సందర్శించి పిల్లల యొక్క ఇబ్బందులు తెలుసుకొని కావాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు హాస్టల్ నందు అధికారుల యొక్క పర్యవేక్షణ లోపం వల్ల ఇబ్బందులు ఏర్పడి సరైనా సౌకర్యాలు అందలేదన్నారు. ఇకపై హాస్టల్ అభివృద్ధికై కావాల్సిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంక అఖిల్ పాల్గొన్నారు.

# క్షయ (టీబీ) వ్యాప్తి నివారణ పై అవగాహన

### - నిక్షయ్ శివార్ నిర్ధారణ పరీక్షలు- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని



పినపాక, పిబ్రవరి 17(తెలంగాణ పత్రిక ):మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిక్షయ్ శివార్ క్షాయా నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య వైద్యురాలు దుర్గాభవాని అన్నారు.అందులోని భాగంగా ఏడూళ్ళ బయ్యారం, పోతి రెడ్డిపల్లి, గొల్లగూడెం, రావిగుడాలలో సోమవారం నాడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగినది. మనిషిని బలహీనపరిచి మరణానికి దగ్గర చేసే క్షయ వ్యాధి(టీబీ)పై సంపూర్ణ అవగాహన ఉంటేనే దాని నుండి రక్షణ పొందవచ్చని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ దుర్గా భవాని మాట్లాడుతూ ఈ వ్యాధి బారినపడితే ఊపిరితిత్తులు చెడిపోయి ఆయాసం, దగ్గు, తరచూ జ్వరం రావటంతో పాటు బరువు తగ్గిపోయి రోగనిరోధకశక్తి క్షీణిస్తుందన్నారు. వ్యాధి ముదరక ముందే తగిన చికిత్స తీసుకుంటే దీని నుంచి ఉపశమనం పొందవచ్చునని అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిని కట్టడి చేయకపోవటానికి ప్రధాన కారణం వ్యాధిగ్రస్థుల నిర్లక్ష్యము, అవగాహన లేమి కనిపిస్తుందన్నారు. టీబీ లక్షణాలు గుర్తించిన వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తే ఆదిలోనే నివారించటానికి వీలుంటుందని అయితే చాలామంది అలసత్వం వహించటం వల్ల వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాంతకంగా మారుతోందని వివరించారు. వ్యాధి తీవ్రంగా మారితే తప్ప తమ విభాగానికి రావడం లేదని, మరికొందరు చికిత్స మొదలుపెట్టి మధ్యలోనే ఆపేయటంతో వ్యాధి పూర్తిగా నయం కావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





పినపాక, పిబ్రవరి 17(తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పినపాక మండలం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మండల అద్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేసి కె సి ఆర్ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఉన్నంతకాలం కేసీఆర్ అనే పేరు చిరస్థాయిలో ఉంటుందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో తెలంగాణ దూసుకుపోయిందని రేవంత్ రెడ్డి పాలనకి కెసిఆర్ పాలనకు తేడా స్పష్టంగా అర్థం అవుతుందని ప్రజలు మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని అన్నారు.మండల ఉపాధ్యక్షులు కటకం గణేష్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పటేల్ భద్రయ్య,మాజీ ఎంపీటీసీ డాక్టర్ సత్యం , పోలిశెట్టి సత్తిబాబు,కొండే రాము , బి ఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం


### లక్ష్మీదేవి పల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, కేక్ కటింగ్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని.బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి రేగళ్ల ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు,రోగులకు పాలు, పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దాము, ఆత్మ కమిటీ డైరెక్టర్లు శేషాద్రి వినోద్, పొగాకు వెంకటేశ్వర్లు, మైనారిటీ అధ్యక్షులు ఎగ్బాల్, బట్టు కనకరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు, టీ టైప్ మునీర్ బాయ్ , అజ్మీరా విజయ్ కుమార్ మరియు మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడురి రజాక్, మాజీ వార్డు మెంబర్లు పొదిలి వెంకటాచలం, యర్రబడి శ్రీను, చిర్రా ఎంకన్న, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తుంపిరి ప్రసాద్, రేగళ్ల బాలకృష్ణ, రామకోటి, తరాల దాము, బాలు, సంగెం నాగేందర్, రసూల్, లావుడియా పూర్ణ, రాజవరపు మురళి, మెరుపు రమేష్, లోతు వాగు మైబూబ్, రేపల్లి రాము తుర్పాటి కట్టమల్లు, రిజ్వాన్, భరత్, హరి సింగ్, సాగర్, హెమ్లు, రవి తదితరులు పాల్గొన్నారు,

## పిల్లల ఆసక్తికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలి

### - సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ



సిద్దిపేట, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):పిల్లల మనోభావాలు, ఆసక్తులను తల్లిదండ్రులు తెలుసుకొని అందుకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. ఆర్చరీ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో బంగారు పతకం సాధించిన రశ్మిత రెడ్డిని, సోమవారం అభినందించి సన్మానించారు. సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో మొదటి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రశ్మిత రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనరేట్ లో రశ్మితారెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి ఉన్న పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రోత్సహించిన పాప తండ్రి హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆర్చరీలో బంగారు పతకం సాధించి డిపార్ట్మెంట్ పేరు, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

కొల్చారం/తెలంగాణ పత్రిక/కొల్చారం గ్రామ శివారులోని లోతు వాగు కు సుమారుగా 200 మీటర్ల దూరంలో మృతుడు అగు బసవన్న కేసు రాజేందర్ తండ్రి లేట్ రామచంద్రయ్య 26 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి ప్రైవేట్ జాబ్ గ్రామం కన్నారం

ఆమ్లెట్ ఆఫ్ మహమ్మద్ నగర్ గారు నిన్న తేదీ 16 .02.2025 నాడు ఉదయం అందాగా ఎనిమిది గంటలకు తన సొంత పనుల నిమిత్తం తన యొక్క పల్సర్ బైక్ నెంబర్ TS 35E- 6579 గలదానిపై మెదక్ వెళ్లి పనులు ముగించుకొని తిరిగి కన్నారం

గ్రామానికి వెళుచుండగా మార్గమధ్యలో కొల్చారం గ్రామ షివారులోని లోతు వాగుకు సుమారుగా 200 మీటర్ల దూరంలో కి రాగానే ఎదురుగా అనగా హైదరాబాద్ వైపు నుండి ఆర్టీసీ బస్సు నెంబర్ TS 08 UH 2346 గలదాని డ్రైవర్ తన బాసును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి టక్కరి ఇవ్వగా మృతుడు ఎగిరి రోడ్డుపై పడగా ఎడమవైపు తలపై ఎడమ చేయి భుజంపై ఎడమ కాలుపై కుడి చెయ్యి పై మరియు కడుపుపై అక్కడక్కడ గీరుకపోయిన గాయములై అక్కడికక్కడే మరణించినాడని

మృతుడి మేనమామ ఆకు పడాల సిద్ధిరాములు సన్నాఫ్ వెంకటయ్య వయసు 53 సంవత్సరాలు గ్రామం చందాపూర్ చిన్న శంకరంపేట్ మండల్ మెదక్ జిల్లా గారు ఫిర్యాదు ఇవ్వగా నేను కొల్చారం ఎస్ఐపి మొహమ్మద్ గౌస్ ని కేసు నమోదు శశి దర్యాప్తు చేస్తున్నారు .

# సంపాదకీయం

## ఉచితాలలకు బ్రేక్ పడేనా ?

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే సంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించకముం దే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగం లో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వు ల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందు పరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరుల కోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటి కంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు

## బోయినపల్లి మండలం కేంద్రం తో పాటు కొదురుపాకలో , నీలోజి పల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 17):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు బోయినిపల్లి మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు కొదురుపాక నీలోజిపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, హాజరై పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ నాయకులు కత్తెరపాక కొండయ్య,లు మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిపిన కేసీఆర్ ధీర్ఘాయుష్యుతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,తిరిగి మళ్లీ తెలంగాణా ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సింగిల్ విండో చైర్మన్ ల అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగరాజు,నాయకులు గుంటి శంకర్, కొంకటి శేఖర్, మాజీ కో ఆప్షన్ అజ్జు,నల్లగొండ అనిల్ కుమార్, గంగ్గిపెల్లి రాజశేఖర్, తదితరులు బిఅర్ఎస్ నాయకులు.పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





నంగునూరు, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను నంగునూరు మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సోమవారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలోని ప్రఖ్యాత సెంటిమెంట్ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వెలుపల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయి అని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సం క్షేమ పథకాలన్ని నిలిచిపోయాయని వాపోయారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వేముల వెంకట్ రెడ్డి, రాగుల సారయ్య, సంగు పురేందర్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జాప శ్రీకాంత్ రెడ్డి, దువ్వల మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు రాజిరెడ్డి, బట్ట బాల రత్నం, బద్దిపడగ కిష్టారెడ్డి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు కమల్ షరీఫ్, నాయకులు నిమ్మ శ్రీనివాసరెడ్డి, చెలికాని మల్లేశం, వేణు చక్రవర్తి, అనగోని పరశు రాములు గౌడ్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు...- ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత రెడ్డి..







చిగురుమామిడి,ఫిబ్రవరి17 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ఒక తిరుగులేని నాయకుడని,అలుపె రుగని యోధుడని తెలంగాణ స్వరాష్ట్రాన్ని తెచ్చిన సాధకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణలో మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని వారు తేల్చి చెప్పారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,మండల ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,బిసి సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్, మాజీ మండల దూడ్డేల లక్ష్మీనారాయ, గ్రామశాఖ అధ్యక్షులు ఎస్కె సిరాజ్, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, సన్నీళ్ల వెంకటేశం, నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, శెరబందరెడ్డి,మక్బుల్ పాషా, కిష్టారెడ్డి,బొట్ల సురేష్,బొల్లి రవి, పిల్లి శ్రీకాంత్, తిరుపతి,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి రెహమాన్ ఫౌండేషన్

## రూ.10000/- వేలఆర్థిక సాయం అందజేత

### జనం కోసం - సామాజిక సేవే మార్గం : జాటోత్ దవిత్ కుమార్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక :ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన జాధవ్ కలిబాయి భిక్కు నాయక్ దంపతుల కుమార్తె నిహారిక (సోనా) సచిన్ వివాహ మహొత్సవానికి రెహమాన్ ఫౌండేషన్ సామాజిక సేవకులు హాజరై రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో సామాజిక సేవలో భాగంగా జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆడబిడ్డ పెళ్ళికి కానుకగా సోమవారం 10000/- రూపాయలు అందజేయడం జరిగింది.రెహమాన్ ఫౌండేషన్ సామాజిక సేవకులు వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే రెహమాన్ ఫౌండేషన్ ద్వారా ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి ఎన్నో కుటుంబాలకు పెద్ద కొడుకుగా జాటోత్ దవిత్ కుమార్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఫౌండేషన్ సామాజిక సేవకులు జాధవ్ సుశీల్, జాధవ్ మారుతి, జాధవ్ రాజేష్, ఆడే కేతన్ నాయక్, రాథోడ్ రాజేష్, జాధవ్ అజేశ్, జాధవ్ వెంకటేష్, రాథోడ్ ప్రణీత్ తదితరులు ఉన్నారు.

## బిల్లులు చెల్లించకపోతే పంచాయితీలు నడపాలెం



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17:వట్టిపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ టి. పి. ఎస్. సి. ఎఫ్. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం పిలుపు మేరకు ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు గ్రామపంచాయతీలలో నిధుల లేమి కరణగా మరియు పెండింగ్ చెక్కుల చెల్లింపులు. ఈనెల 28 లోపు పెండింగ్ చెక్కులు చెల్లించకపోతే, గ్రామ పంచాయతీల నిర్వహణ చేయలేమని వట్టిపల్లి మండల ఎం.పీ.డీ.వో. శశి ప్రభ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కేసీఆర్ నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్ రావు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని కొత్త గూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో కలిసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకులు, పరిపాలనదక్షకులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి దేశానికే ఆదర్శంగా నిలిపిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. తెలిపిన వారిలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, వనమా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నాని శుభాకాంక్షలు తెలియజేసినారు,

## పాల్వంచ మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, ఈరోజు తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి రైతుల ఆత్మబంధువు కేసీఆర్ జన్మదిన సందర్భంగా, ప్రభుత్వ ఆసుపత్రులలో, తాడ్వో ఇంటర్నేషనల్ క్రీడాకారిని బి.ఆర్.ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి ఆధ్వర్యంలో, పాలు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో, పాల్వంచ పట్టణ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు, మంతపురి రాజు గౌడ్, కాంపల్లి కనకేశ్ పటేల్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షులు మంజుల, బేధం శెట్టి విజయ్, నీలం సమ్మయ్య గౌడ్, హర్ష,అఖిల్, మహర్షి,వీరన్న, రామారావు,బాబు ధర్మ,మురళి, కృష్ణ తలుపులు పాల్గొన్నారు.

## నూకల రంగారావు మాతృమూర్తి మృతి. బాధాకరం- సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, కాంట్రాక్టర్ కాలనీలో, ఆదివారం తెల్లారుజామున, ఏ వన్ కాంట్రాక్టర్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు, నూకల రంగారావు, మాతృమూర్తి అయినటువంటి, నూకల వీర రాఘవమ్మ( 80 ) అకాల మృతి చాలా బాధాకరం, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుని మనసారా కోరుకుంటున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎడవల్లి కృష్ణ, కట్ట సోమయ్య, ఎల్ఎండి కోఆర్డినేటర్ బద్ది కిషోర్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు,

## భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ బృందాన్ని కలిసిన యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక )హైదరాబాద్ ( ) మహేశ్వరం లోని కార్పోల్ చంద్రారెడ్డి రిసార్ట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ యువజన కాంగ్రెస్ "యువ క్రాంతి- బనియాది" శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటు అసెంబ్లీ అధ్యక్షులను యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి కలిసి యువజన కాంగ్రెస్ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కార్యదర్శి జూపల్లి రామారావు, నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, గుంపుల రవితేజ, ఎడారి ప్రదీప్ పాల్గొన్నారు.



## నూతన స్వీట్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ...



జగిత్యాల ఫిబ్రవరి 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద న్యూ బాలాజీ స్వీట్ హౌస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రారంభించారు .స్వీట్ హౌస్ యాజమాన్యానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యవజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జెల కృష్ణ మురళి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 17.:ండల పరిధిలోని కోనేరు పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా గజ్జెల కృష్ణ మురళి, ఉపాధ్యక్షులు గజ్జెల మొగిలయ్య, ప్రధాన కార్యదర్శిగా కోలాపురి శంకరయ్య (పెద్ద ),కార్యదర్శిగా గజ్జెల రాజశేఖర్ (చిన్న ),కోశాధికారిగా గజ్జెల అశోక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గజ్జెల తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా గజ్జెల కొమురయ్య మరియు సంఘ సభ్యులను ఎన్నుకున్నారు. ఈరోజు నుండి ఈ నియామకం అమలులో ఉంటుందని నూతన కమిటీ పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం జన్మదిన వేడుకలు



గంగాధర ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. మళ్లీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల విజేంధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు మల్లేశం, బుర్ర లక్ష్మీనారాయణ, బొల్లబత్తిని రాకేష్, చొక్కాల శ్రీనివాస్, బోయిని మునీందర్, ఏనుగుల పరశురాం, రామంచా రమేష్, గోనెపెల్లి పరశురాం, బొల్లబత్తిని సురేష్, బొడ్డు శ్రీనివాస్, నవీన్, ప్రసాద్, గుని గౌతం బాలకృష్ణ, రాకేష్, ప్రసన్న, లు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర జాతిపిత జన్మదిన వేడుకలు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర జాతిపిత తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి 71 వ జన్మదిన వేడుకలు కేకే -5 గనిలో ఘనంగా నిర్వహించిన మందమర్రి ఏరియ టిబి జీకే ఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, జె .రవీందర్, ఫిట్ కార్యదర్శి, విర రెడ్డి,నాయకులు సారయ్య , సీపెల్లి రాజలింగు, బొడ్డు మల్లేష్,పెదం కృష్ణ సాయి, తోట శ్రీనివాస్, కొప్పుసెట్టి శ్రీనివాస్, టి, వెంకటేష్, వేణు గోపాల్,కుమార్ స్వామి, కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సి.ఎం.కెసిఆర్ జన్మదిన వేడుకలు

వెల్గటూర్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదినం పురస్కరించుకొని వెల్గటూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.నాయకులు పండ్ల పంపిణీ మరియు కేక్ కటింగ్ చేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీవెల్గటూర్ మండల అధ్యక్షుడు రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎం.పి.టి.సి.లు పెద్దురి హారిక -భరత్, మూగల రాజేశ్వరి -సత్యం,పత్తిపాక వెంకటేష్, కుంటాల రాజు,బందెల నర్సయ్య,రాజయ్య, బాను,తదితరులు పాల్గొన్నారు



# ఎదురుగడ్డలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక

### పాల్గొన్న కొత్తగూడెం, వైరా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ జితేష్-రాజకీయ ప్రజా కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 286వ జయంతి వేడుక





కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక): సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీ కేంద్రంలో గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బంజారా జాతి ముద్దుబిడ్డ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండారో సమర్పించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడారు. 1739 ఫిబ్రవరి 15న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతంలో సేవాలాల్ మహారాజ్ జన్మించాడని చెప్పారు. జగదాంబ దేవి ఆశీస్సులతో అనేక తండాల్లో పర్యటిస్తూ బంజారా జాతిని జాగృతం చేశారని కొనియాడారు. బాల బ్రహ్మచారిగా, జగదాంబ దేవి భక్తుడిగా బంజర జాతిని సన్మార్గంలో నడిపిన ఆదర్శ ధర్మ గురువు అని గుర్తు చేశారు. వారు చూపిన బాటలో నేటి బంజారా సమాజం నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, దేవీలాల్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, సీతారాంపురం గుగులోత్ బాలు నాయక్, గోర్ సీక్వాడి బోజ్యా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శులు మోహన్, పూర్ణచందర్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్, అరుణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సురేష్ నాయక్, రవి రాథోడ్, కాన్షిరామ్, శివ నాయక్, బట్టు హుస్సేన్ నాయక్, గోర్ బంజారా పోరాట సమితి దుర్గాప్రసాద్, సేవాలాల్ ఉద్యోగ సేన బాలకృష్ణ, మోహన్ నాయక్, జుమ్కీలాల్, లాలూ నాయక్, కృష్ణ నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు, కోనేరు చిన్ని, జేబీ శౌరి, మండే హనుమంతరావు, విగ్నేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంబాబు, దల్సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మాజీ ఎంపీటీసీ గోవింద్, రామనాథం, మాజీ కౌన్సిలర్ గొబ్రియా నాయక్, గిరిజన సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### జ్యువెలరీ షాపులలో చోరీ-కొన్న నెలల నుండి

# మండల కేంద్రంలో వరుస దొంగతనాలు

చర్ల ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి సోమవారం తెల్లవారుజామున జ్యువెలరీ షాపులలో చోరీ జరిగింది. గత కొన్ని నెలల క్రితం నుండి వరుసగా దొంగతనాలు జరుగుతునే ఉన్నాయని, దొంగలు గృహంలో ఎవరూ లేని సమయం, షాపులే వారి టార్గెట్ గా పెట్టుకొని అర్ధరాత్రి, తెల్లవారుజామున దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు భయబ్రాంతులకు గురౌతున్నారు. భద్రాద్రి రామ జ్యువెలరీ వర్కుషాపు, శ్రీ లక్ష్మీ నరసింహ జ్యువెలరీలో చోరికి పాల్పడగా భద్రాద్రి రామ జ్యువెలరీలో 3 కేజీల వెండి, 50 గ్రాముల బంగారం దొంగిలించారు. సుమారు రూ 6 లక్షలు ఉంటుందని దుకాణం యజమాని శంకరాచారి తెలిపారు. రెండవ షాపులో చోరీ చేస్తుండగా ఇనుపగేట్లు ఉండటం వల్ల పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ప్రక్కన ఉన్న మరో షాపు యజమాని లేచి గట్టిగా అరవడంతో దొంగలు పారిపోయారు అని పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వటంతో సదరు ఎస్ఐ కేశవ్, సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. జ్యువెలరీ యజమాని శంకరాచారిని వివవరణ అడిగి తీసుకున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారం భిం చారు. గతంలో కూడా



అన్నయ్య జ్యువెలరీ షాపులో కుడ దొంగలు పడ్డారని అప్పుడు ఎటువంటి న్యాయం జరగలేదని. ఇప్పుడైనా పోలీసు అధికారులు దర్యాప్తు చేసి వారి సొమ్ము వారికి అందేలా చెయ్యాలని అధికారులను కోరారు.

# కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17( తెలంగాణ పత్రిక ) మహి ళలకు చీరలు పంపిణీ చేసిన పిల్లి నాగరాజు,తెలంగాణ ప్రధాత తెలంగాణ బాపు, తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు71 వ జన్మదినసందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్లో టిఆర్ఎస్ నాయకులు నాయకులు పిల్లి నగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగులు, చీరల పంపిణి కార్యక్రమం , ఈ కార్యక్రమం లో మహిళలకు చీరలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఈ సందర్భం గా పిల్లి నాగరాజు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసి తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అలాగే, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమాలను ఉద్దేశించిఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా. నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాక ఎగరేసిన నాయకుడు, హక్కులు, వాటాలకు అన్యాయం జరిగితే పోరుగళమై గర్జించే తెలంగాణ బాపు కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరైనారు

# మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక ) : మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్. మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిలో మలిపెద్ది సుధీర్ రెడ్డి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఆయన చేసిన అభివృద్ధి పనులు చిరస్మరణీయమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆరోగ్యంగా,



ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు బండిరాళ్ల భాస్కర్, నాదం గౌడ్, బండి శ్రీరాములు, వంగూరి పరమేష్, సుదర్శన్ రెడ్డి, సోమయ్య, సైదా నాయక్, కృష్ణ, కపిల్, విష్ణు,పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,ఎన్.ఎన్.కె. దుర్గ,అరుణ, అంజమ్మ మరియు ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం చేసిన కాసిపేట వన్ సింగరేణి కార్మికులు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) మందమర్రి వృద్ధ దంపతుల సమస్యని వెలుగులోకి తెచ్చిన మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు దాసరి శ్రావణ్ కుమార్, నాలుగు రోజుల క్రితం శ్రావణ్ కుమార్, తన వద్ద ఉన్న కొంత డబ్బుతో దాతల సహకారంతో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేసిన విషయం మీడియా పత్రికా మాధ్యమాల ద్వారా అందరికీ తెలిసిన విషయమే వృద్ధ దంపతుల బీదరిక సమస్యను తెలుసుకున్న కాసిపేట వన్ సింగరేణి కార్మికులు చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోమూడు వేల రూపాయల నిత్యవసర వస్తువులు 25 కిలోల బియ్యం, మృదురాలికి ఒక చీర పంపిణీ చేయడం జరిగింది. సేవా సమితి అధ్యక్షులు ఆడెపు రవీందర్, కార్యదర్శి అంకం రాయమల్లు, ప్రచార కార్యదర్శి ముఖ్య ప్రవీణ్, షకీల్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్సీఎఫ్ఈ వారి సహకారం తో విడ్స్ మేడిపల్లి సీఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు.

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 17.ఆర్బిఐ వారి సహకారంతో విడ్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మేడిపల్లి సీఎఫ్ ఎల్ సెంటర్ వారిచే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎన్ సీ ఎఫ్ ఈ (నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ )వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పై కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పిల్లలకి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మేడిపల్లి విడ్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్, విద్యాలక్ష్మి పోర్టల్,సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్ట్,సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్పి ఎస్ వాత్సల్య, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పీఎంఈజిపి తదితర అంశాల పట్ల వీడియోల రూపంలో చూపించి వివరించినందుకు గాను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విడ్స్ మేడిపల్లి సీఎఫ్ ఎల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్, మహేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు మర్పల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో



( తెలంగాణ పత్రిక రేగోడు ఫిబ్రవరి 17) రేగోడు మర్పల్లి మధ్యన ఉన్న రోడ్డు అధ్వానంగా మారి సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని వాహన దారులు ప్రయాణికులు వాపోతున్నారు. రేగోడు సబ్ స్టేషన్ నుండి మర్పల్లి గ్రామం వరకు రోడ్డు గుంతల గుంతలు మారడంతో రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రేగోడు మర్పల్లి రోడ్డును త్వరగా బాగు చేయించాలని వాహన దారులు ప్రయాణికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ఓబీసీ సమావేశంలో పాల్గొన్న ఓబీసీ భద్రాద్రి జిల్లా, అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ రాష్ట్రస్థాయి సమావేశానికి, హాజరైన. ఓబీసీ మిత్రబృందం.రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవనంలో రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్స్ రాష్ట్రస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షులు అజయ్ సింగ్ యాదవ్ , టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్న సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లడి నరసింహారావు తో పాటు జూలూరుపాడు మండల ఓబిసి అధ్యక్షులు గోపు రామకృష్ణ( ఆర్కె), కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు అమరగాని జయప్రకాష్ పాల్గొన్నారు .





## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు-పిల్లల పేర్ల డిపాజిట్ చేసి పత్రాలు అందజేత..



చిగురుమామిడి,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు 2001,2002 కు చెందిన 10వ తరగతి మిత్ర బృందం 22వేలు,చిగురు మామిడి లోకల్ స్నేహితులు 8వేలు మొత్తం కలిసి 30వేల రూపాయలను వారి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకుల తిరుపతి, కయ్యం వసంత,జంగా రజిత, తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలను విజయవంతం చేయండి



మందమరి టౌన్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):యోగ పోటీలను విజయవంతం చేయాలని యోగా శిక్షకులు ములకాల శంకర్ పేర్కొన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 23 ఆదివారం రోజున సింగరేణి పాఠశాల మైదానంలో భారీ ఎత్తున జరుగుతున్న యోగ పోటీలను విజయవంతం చేయాలని యోగ పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు యోగాను ప్రతి ఇంటికి చేర్చాలని మా లక్ష్యమని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగ కమిటీ సభ్యులు లయోలా కుమార్ గంప అనిల్ పూసాల ఓదెలు మధ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు యండి హమీద్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కెంద్రానికి చెందిన నేతుకుంట నర్సయ్య గుండెపోటుతో ఇటీవల మరణించారు వారిది నిరుపేద కుటుంబం వారి కుటుంబ పరిస్థితుల గురించి తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ తృణప్రాయంగా వారి కుటుంబానికి 25 కేజీల సన్న బియ్యాన్ని వితరణగా సోమవారం రోజున అందిస్తు వారి ఆత్మ శాంతించాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హతలను బట్టి వారి కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, లక్కం బాబు, బరిగల సురేష్, చంద్రం యాదవ్, , బంగ్లరాజు గౌడ్, జంగం రాజులు తో పాటు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక) సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేసి అనంతరం డా బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి షర్టు దాటి వృక్షాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు




# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): ఎంఎన్ఆర్ఇజిఎస్ లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా, ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలి

### - ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ ను జర్నలిస్టులు సుభాష్ నగర్ లోని ఆయన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు అభివృద్ధి పనులు తదితర అంశాలపైచర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ..జర్నలిస్టుల వరుస మరణాల బాధాకరమని, విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వరుస మరణాలు బాధాకరమని, అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటున్నానని ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలనుప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ ను జర్నలిస్టులు సుభాష్ నగర్ లోని ఆయన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు అభివృద్ధి పనులు తదితర అంశాలపైచర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ. .జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని, విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు.ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వరుస మరణాలు బాధాకరమని, అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటున్నానని ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలనుఎంపీ అడిగి తెలుసుకున్నారు ఎంపీ ని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోహన్, సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్, ప్రసాద్, శ్రీనివాస్, దేవీదాస్, సుదర్శన్, ఆంజనేయులు, అహ్మద్, భూపతి ఉన్నారు.

## శాసనమండలి ఎన్నికలు

# సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రులలు, మరియు నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహించేలా ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో ఓటు వేసేవారు అందరూ చదువుకున్న వారు కాబట్టి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలా ఓటు వేయాలో వారికి పూర్తి అవగాహన ఉన్నా కూడా ఓటు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఎలా ఓటు వేయాలో చూపే ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పిఓ డైరీ మెయింటెన్ చేయడం, రిపోర్ట్స్ అందించడం సమయానికి చేయాలని, పోలింగ్ ఏజెంట్ల విధులు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్ తదితర అన్ని రకాల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎలాంటి రిమార్క్ రాకుండా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓస్ యూనియన్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టిఎస్.




ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: టిఎన్జిఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన జరిగిన టిఎన్జిఓస్ యూనియన్ ములుగు జిల్లా డైరీ మరియు క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐఏఎస్,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎం. సంపత్ రావుతో కలిసి పాల్గొని డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నాలుగవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్ మరియు మహిళా విభాగం కాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ములుగు జిల్లా ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర కృషి అమోఘమని కొనియాడారు అంతేకాకుండా, చిన్న స్థాయి ఉద్యోగి నుండి అధికారుల వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని పనిచేస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవోస్ యూనియన్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని, ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించినందుకు, వారు సంఘం మీద చూపిస్తున్న అభిమానానికి, యూనియన్ కార్యక్రమాలకు భవనాన్ని కేటాయించడం కొత్త భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు భూక్య లాల్ నాయక్, కోశాధికారి ఏ కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వారి నూతన కార్యవర్గ సభ్యులు మరియు నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు నాలుగవ తరగతి మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



గుండాల, తెలంగాణ పత్రిక : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఈ సందర్భంగా కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గిరి కత్తుల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి సినియర్, సీనియర్ నాయకులు గార్లపాటి స్వామి రెడ్డి,సోమి రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అట్లా రంజిత్ రెడ్డి విద్యార్ధి అధ్యక్షులు కొమ్మగల్ల దయాకర్, మదర బోయిన శ్రీనివాస్, మాదరబోయిన రామ్మల్లు నాగెల్లి రమేష్, బబ్బురి సుధాకర్, రంగా రెడ్డి, ఎం.చెన్న రెడ్డి,మల్ల రెడ్డి జటంగి రాజు అంజి రెడ్డి రమేష్ లక్ష్మారెడ్డి, రాజు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం



నంగునూరు, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని తోకల కొండ పైశ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు సోమవారం స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం గ్రామ పురోహితులు అదిరాల సాయినాథ్ శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారు. అనంతరం ఘనంగా కళ్యాణం నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కళ్యాణంకు సహకరించిన దాతలకు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్,నాయకులు మెతుకు హన్మంత రెడ్డి, కోల సతీష్ గౌడ్,ఉల్లి చిన్న మల్లయ్య, చింతల రాం రెడ్డి,గాడి పల్లి మల్లారెడ్డి, గోనెపల్లి శివ,బాల పోచయ్య, శ్రీధర్ గౌడ్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## వార్షికోత్సవాలకు హరీశ్ రావును ఆహ్వానించిన రెడ్డి సంఘం సభ్యులు



నంగునూరు, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించే శ్రీ మహంకాళి సహిత మాతమ్మ ప్రథమ వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రికను రెడ్డి సంఘం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావును ఆహ్వానించారు. హైదరాబాదులోని కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో రెడ్డి సంఘం సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లతా కృష్ణ, మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు, రెడ్డి సంఘం అధ్యక్షుడు,చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రజినీకర్ రెడ్డి, రెడ్డి, సంఘ సభ్యులు చల్లారం దామోదర్ రెడ్డి, వి.నారాయణరెడ్డి, చల్లారం గాల్ రెడ్డి చల్లారం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) :కొత్తగూడెం నియోజకవర్గం,పాల్వంచ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు గారి తల్లి నూకల వీర రాఘవమ్మ గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు,వీరితో పాటుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోగాని.మురళి,ఆవుల.మధు, ఆలపాటి.రాజేంద్రప్రసాద్, శ్రీలక్ష్మి, అబ్దుల్లా ఉన్నారు.

## ఓబిసి సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక)సోమవారం గాంధీభవన్ ఓ బి సి సమావేశం లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం పై ధన్యవాదాలు తెలపడం జరిగింది. టీపీసి సీ కమిటీలో నామినేట్ పదవుల్లో. బీసీలకు అవకాశాలు ఇవ్వాలని.. ఈ సమావేశంలో చర్చించారు.. ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఓబీసీ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్... పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.. ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ ముఖ్యతిధిగా విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కన్వీనర్.. గరిక సుధాకర్.. కొండ స్వామి... ఏరువా అశోక్ తదితరులు పాల్గొన్నారు



## క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలిచిన ఐఎఎస్ నరహరి కి ధన్యవాదాలు - ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక)గతవారం పుష్కరాలకు వెళ్లి తిరుగుప్రయాణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్ పూర్ జిల్లా సిహెూరా వద్ద జరిగిన దుర్ఘటనలో ఇద్దరికీ మెరుగైన వైద్య సదుపాయాల కొరకు మరియు మరణించిన వారి పార్థీవ దేహాలను తరలించేందుకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి కి ఆ రాష్ట్రంలో అధికారులకు ఆదేశాలు ఇస్తూ అన్ని విధాల సహకరించిన మధ్యప్రదేశ్ కాడర్ ఐఎఎస్ అధికారి ఆరోగ్య శాఖా ప్రిన్సిపాల్ సెక్రటేరి నరహరి గొప్ప సహాయానికి శామీర్పేట్ లోని వారి నివాసంలో కృతజ్ఞతలు తెలిపిన సుదర్శన్ రెడ్డి ,వారి మిత్రులు జీవన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 17)జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో ఈ రోజు జరిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలలో పార్టీ నాయకులు చంద్రకాంత్ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో చల్లా భరత్ రెడ్డి తన అనుచరులతో ఈ రోజు టీజీఎస్సి సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు టి.నారాయణ పిఎసిఎస్ చెర్మెన్ మస్చెందర్ తదితరులు ఉన్నారు

## బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది హాజరు వివరాల నమోదు కోసం బయోమెట్రిక్ విధానం అమలులో కి తెస్తున్నట్లు జిల్లాకలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. బయోమెట్రిక్ యంత్రాల ఫిట్టింగ్ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశించి జిల్లా అధికారుల నుండి కింద స్థాయి సిబ్బంది వరకు బయోమెట్రిక్ విధానం లో హాజరు నమోదు చేసుకునేందుకు మరియు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులు పూర్తి చెయ్యాలని ఈడిఎం. ఆనంద్ కి తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..! - పీ.డీ.ఎస్.యు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): విద్యార్థులను టీచర్లు చితకబాదుతున్నారని శ్రీ చైతన్య విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన సిద్దిపేటలో నెలకొంది. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో వంగ నాగిరెడ్డి కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఏజిఎం మధు తమను అసభ్య పదజాలంతో తిడుతూ విపరీతంగా కొడుతున్నాడని ఈ విషయం బయటకు చెప్తే చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో తల్లిదండ్రులతో మాట్లాడే పూర్తి విషయాలు తెలుసుకుని పాఠశాల యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు.విద్యార్థులను ఎలా కొడుతారని ప్రశ్నించారు.సమస్యలు ఉంటే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని కానీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో ఉన్న నాలుగు బ్రాంచిలకు చెందిన విద్యార్థులను ఇదే భవనం హాస్టల్ ఉంచుతున్నారని అన్నారు.కనీసం పాఠశాల బోర్డు కూడా పెట్టకుండా గుట్టుగా పాఠశాలను ఏ విధంగా నిర్వహిస్తారని ఆరోపించారు.తక్షణమే జిల్లా డీఈఓ శ్రీచైతన్య పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నష్టపరిహారం

# ఇప్పించాలని నినాదాలు చేసిన అన్నదాతలు..

### నష్టపరిహారం ఇప్పించాలని కోరిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17: హైటెక్ మొక్క జొన్న సీడ్ వేసి ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు దారుణంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసి పంట నష్టపోయిన రైతులు నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్య ని కలిసి వినతిపత్రం అందజేశారు.

అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అంతర్జాతీయ మొక్కజొన్న విత్తన కంపెనీలు గత కొన్ని ఏళు ్లగా మోసాలకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కి తెలిపారు. తాయిలాండ్, జపాన్, అమెరికా వంటి దేశాల లో తయారు చేసిన విత్తనాలను పరీక్షించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకొని అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశలు చూపెట్టి నష్టపోయేలా చేస్తున్నట్లు తెలియజేసారు. పరీక్షలో సక్సెస్ అయిన సీడ్స్ ని ఇక్కడ ఇవ్వకుండా తమ దేశాల్లో వ్యవసాయానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒప్పంద వ్యవసాయం అంటే కంపెనికి, రైతుకు మధ్య జరగాలి. కానీ దళారీకి కంపెనికి మధ్య ఒప్పందం జరగడం ఏమిటని ప్రశ్నించారు. టన్ను ఇంతని కంపెనీ నిర్ణయించిన ధరకు బదులుగా తక్కువ ధరను నిర్ణయించి రైతుకు నష్టం చేయడం పైన ఆయన మండిపడ్డారు. అసలు కంపెనీలు ఎంత ధర నిర్ణయిస్తోంది అనేది రైతుకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోతే కంపెనీ ఎంత చెల్లించ నుంది అనేది, కంపెనీలు రైతుకు ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నాయో కూడా రైతు కు తెలవాలని డిమాండ్ చేసారు. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చివరికి నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి వచ్చిందని మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన చెందినారు.

సంబంధిత డీలర్ కి కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నదాతలు తమ గోడు వెళ్ళబుచ్చారు. హైటెక్ మొక్క జొన్న ఆర్గనైజర్ జాడ లేదని, తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్ ని కోరినారు. గత ఐదు ఏళ్ల నుండి సింజెంట, మోన్సెంట, పోయినీర్ వంటి బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీల డీలర్ల యొక్క బ్యాంక్ ఖాతాలు, తమ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలు తక్షణమే సీజ్ చేయాలని తహసీల్దార్ కి కోరినారు. రైతుల ఖాతాలో పడాల్సిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని తెలిపారు. డీలర్ల బ్యాంక్ ఖాతాలు ఆడిట్ చేయాలని సూచించారు. ఈ అవినీతి బాగోతం లో వ్యవసాయ అధికారుల హస్తం ఉందన్నారు. నకిలీ విత్తనాలను, మందులను అరికట్టే బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఉందన్నారు. కంపెనీలు ఇచ్చే ఆఫర్లకు కక్కుర్తి పడి రైతులకు అన్యాయం చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి యాభై వేల రూపాయలు కౌలు, ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఫిర్యాదు లో కోరినారు. కంపెనీ డీలర్ ని, కంపెనీ వారిని పిలిచి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమం లో బర్లగూడెం, మొరుమూరు, మరికాల, రాచపల్లి, పాత్రపురం పంచాయతీ ల మొక్కజొన్న బాధిత రైతులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ప్రధాన

# పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి

### బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 17:– సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన "ప్రజావాణి" కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదు దారులు నిర్మల్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదులు అందించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 వినతి పత్రాలను స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా భార్యాభర్తల సంబంధిత ఫిర్యాదులు (1), భూ వివాదాలు(5), కుటుంబ కలహాలు (1) మొదలైన వివిధ అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ జానకి షర్మిల అందిన వినతి పత్రాలని పరిశీలించి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రజలకు శాంతి భద్రతలకు



సంబంధించి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాంకు ఘన సన్మానం.



నిజామాబాద్ జిల్లా.కోటగిరి (తెలంగాణ పత్రిక) పిబ్రవరి 17.కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఎంఆర్పి ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోంపూర్ పోచిరాంకు నిజామాబాద్ అంబేద్కర్ భవనంలో రాష్ట్ర నాయకులు వెంకటస్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీలో సహాయ కార్యదర్శిగా ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. అందుకుగాను పోచీరాంకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం దావులయ్య మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగతో కలిసిమెలిసి ఉండి గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో చురుకుగా పని చేస్తూ మాదిగ జాతి కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర జిల్లా నాయకులు జిల్లా కమిటీలో సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా గర్వపడుతున్నామన్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నందుకు రాష్ట్ర జిల్లా నాయకులకు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నా సేవలను గుర్తించి నాపై పూర్తి విశ్వాసాన్ని నమ్మకాన్ని ఉంచి సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యత పెరిగిందని ఆ బాధ్యతను సక్రమంగా ముందుకు తీసుకెళ్తానని సన్మాన సభ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దావులయ్య, మండల నాయకులు శ్రీనివాస్, దినేష్ శ్రీకాంత్ విజయ్ సాయిలు, ఆర్టీసీ సాయిలు, వెంకటి, రాజయ్య ,రాములు, నాగేష్ ,రవీందర్ ,భూమయ్య, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ.

తొగుట, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):కేసీఆర్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం తొగుట పీహెచ్ సి, లో రోగులకు పండ్లు, పంపిణీ చేసి మొక్కలు నాటి, కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయడం తో పాటు తెలంగాణను దేశంలో అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పోరాటంలో ఎవరికీ సాధ్యం కాని తెలంగాణ సాధన కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో సాధ్యమైంద న్నారు.తెలంగాణ సాధించడం తో పాటు నీళ్లు, నిధులు, నియామకాలు, అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులు జీవితాంతం ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించిన కేసీఆర్ తెలంగాణ జాతిపితగా చరిత్రలో నిలిచిపోయాడని పేర్కొన్నారు. భవిష్యత్



లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కాయమన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనివారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, కంది రాంరెడ్డి, బక్క కనకయ్య, మంగ నర్సింలు, చంద్రారెడ్డి, ఎల్లం, సుతారి రమేష్, కొమ్ము శరత్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస

# విద్యార్థి అధ్యాయన యోజన పోటీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి. / ఉప్పల్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక )తెలంగాణా కళాశాల విద్యాశాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి జ్ఞిస విద్యార్థి అధ్యయన యోజన పోటీలలో 1047 ప్రాజెక్టు లు పోటీపడగా.. 291 ప్రాజెక్టు లు రాష్ట్రస్థాయి పోటీల కోసం ఎంపికయ్యాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నుంచి 05 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జంతుశాస్త్రంకి – డా.ఎ.రవిప్రసాద్, అర్థశాస్త్రంకి – డా.ఎన్ రాజశ్రీ , రసాయన శాస్త్రంకి – కె.గీత, భౌతిక శాస్త్రంకి – డా.వి.శ్రీనివాసరావు, గణితశాస్త్రంకి – జి.శ్రీదేవి లు పర్యవేక్షణ వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పరిశోధన చేశారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో క్షేత్రస్థాయి పరిశోధన పట్ల ఆసక్తి పెరగాలని కోరారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులకు , విద్యార్థులకు ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, జ్ఞిస సమన్వయకర్త డా.ఆర్. చంద్రసాగర్, డా.సిహెచ్.సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్.యమున తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో డార్విన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



చిగురుమామిడి,ఫిబ్రవరి17 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో డార్విన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ 16 వ తేదీన ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2025 శ్రీ పదరావు మెమోరియల్ కప్ పోటీలలో చిగురుమామిడి మండలం కేంద్రంలోని డార్విన్ హై స్కూల్ విద్యార్థి బండారుపల్లి ఇషాన్ కట విభాగంలో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ స్పారింగ్ విభాగంలో మూడవ స్థానంలో బ్రోంజ్ మెడల్ సాధించారు. రెండు పథకాలు సాధించిన ఇషాన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంపల్లి సమ్మిరెడ్డి కరస్పాండెంట్ దమయంతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారని కరాటే కోచ్ బండారుపల్లి రమేష్ తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిబాయ్ పూలే పాఠశాలలో ఘనంగా నిర్వహించిన అన్యువల్ డే సెలబ్రేషన్స్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 17) సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్ గ్రామంలో శ్రీ మహాత్మ జ్యోతిబాయ్ పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గురుకుల పాఠశాల యందు బాల బాలికల అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కె. స్రవంతి జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను, దేశభక్తి గేయాలను ఆలపించారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి తమ తమ సందేశాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె. స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి.మహేశ్వరి,హిమబిందు, మునియమ్మ, మునేశ్వరి అధ్యాపక బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త పాడె మోసిన కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక )::కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పందిరి వెంకన్న సోమవారం మృతి చెందాడు.అతడి అంత్యక్రియల్లో కొప్పుల వేణారెడ్డి పాల్గొని స్వయంగా పాడె మోశారు.పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి నిరూపించారు.వివరాల్లోకి వెళ్తే..జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పందిరి వెంకన్న సోమవారం మృతి చెందాడు.అతడి అంత్యక్రియల్లో కొప్పుల వేణారెడ్డి పాల్గొని స్వయంగా పాడె మోశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.వేణారెడ్డి వెంట వివిధ నాయకులు పాల్గొన్నారు.





### ఓ...లింగా... ఓ.. లింగా... అంటూ నామ స్మరణలతో

# మారు మ్రోగుతున్న పెద్దగట్టు జాతర

## జాతర లో మౌలిక వసతుల ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు, ప్రజలు







సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక ):యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పిస్తున్నారు. ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో,పూలు, పసుపు, కుంకుమలతో పూజించిన గంపలతో,డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ ,ఓలింగా ఓ లింగా అంటూ నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా 3 లక్షలపైగా రెండు రోజులలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. డి. పొ ల ద్వారా 100 కి పైగా ఆర్ టి సి బస్సు ల లో భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఏర్పాటు చేసిన 17 మెడికల్ క్యాంప్ లలో ప్రథమ చికిత్స సేవలు అందించటం తో పాటు అత్యవసర సేవల కొరకు అంబులెన్సు సర్వీస్ కూడా అందుబాటులో ఉంచటం జరిగింది. జాతరలో భక్తులు కొరకు స్నానఘట్టాలు వద్ద నీటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలించి నీటిని విడుదల చేయటం జరుగుతుంది. జాతరలో రెండురోజులలో తప్పిపోయిన 25 మంది చిన్న పిల్లలను శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వారి తల్లితండ్రులకి అప్పగించారు. జాతరలో 2 వేల మంది పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏర్పాటు చేసిన మార్గాల ద్వారా భక్తులని గుట్ట పైకి స్వామి వారి దర్శనానికి పంపించటం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ మళ్ళించి భక్తులకి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.పారిశుధ్య పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గుట్టపైన, పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ జాతరలో పలు ప్రాంతాలను పరిశీలించి భక్తులు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యేక అధికారుల ద్వారా తెలుసుకొని ఎప్పటికప్పుడు దిశానిర్దేశ్యం చేస్తున్నారు. అలాగే చెరువులో నీరు ఎక్కువగా ఉన్నందున కట్ట వైపు పిల్లలు, వృద్ధులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవటంతో పాటు నిరంతరం నీటిపారుదలశాఖఅధికారులు,పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు.జాతరలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు





ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారము రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ ఐస్క్రీనింగ్ ను ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా ఈరోజు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు ఐస్క్రీనింగ్ నిర్వహించడము జరిగింది. ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్. జగదీశ్వర్ మాట్లాడుతూ, గుర్తించిన కంటి సమస్యలున్న స్కూల్ విద్యార్థులను నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని ,ప్రణాళిక యుతంగా ఒక్కొక్క రోజు 100 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని, సూచించారు. స్కూల్ విద్యార్థుల ఐస్క్రీం వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విద్య శాఖ మరియు వైద్య విధాన పరిషత్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, మొదటి రెండు దఫాలలో ప్రభుత్వ స్కూల్లో ఆశ్రమ, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ మరియు కస్తూరిబా గాంధీ బాలిక స్కూళ్లలో కంటి సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించి 1427 మంది పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించినామని, ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా స్కూలు విద్యా ర్థులను జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తీసుకువచ్చి రీ – స్క్రీనింగ్ చేస్తున్నామని ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆర్బిఎస్కే ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ తెలిపారు. ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,డాక్టర్. అఫ్రిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డిలు స్కూల్ విద్యార్థులకు ఐ,రీ– స్క్రీం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. వెంకటేష్ డాక్టర్. నవీన్ , డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, ఫార్మసిస్టులు, డీఈవో అనిల్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం10 వవార్షికోత్సవ ఉత్సవాలు

# సామూహిక108 కలశాల ఊరేగింపు.. పల్లకి సేవ..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 17):పట్టణంలోనిహా స్థానికహా శ్రీసంగమేశ్వర మందిరం10 వ వార్షికోత్సవ ఉత్సవాలను సోమవారం నాడు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో ఆలయ పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు నారాయణరావుల ఆధ్వర్యంలో ఉదయం దీపా స్థాపన . ధ్వజారోహణం. గణపతిపూజ. స్వస్తి పుణ్య వాచనం. హెూమం. పూర్ణావతి తదితరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం సామూహిక మహిళల చే108హా కళాశాల ఊరేగింపును స్థానిక గాంధీ చౌక్ల మీదగా డప్పు వాయిద్యాలు శివ స్వాముల భజన కార్యక్రమం ద్వారా ఆలయం చేరుకొని కలశాల నీటితో వారికి అభిషేకం చేశారు. చేశారు ఆలయంలో మడుగుల సర్వోత్తమ శర్మ ఆధ్వర్యంలో హెూమం. పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద విత్తరణ లక్ష్మీ నరసింహ బుక్ స్టాల్ మల్లికార్జున పూర్ణచందర్ గుప్తా సౌజన్యంతోచేశారు . గాండ్ల సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 6 గంటలకు పల్లకి సేవ.8 గంటల నుండి భజన భక్త బృందం ఆధ్వర్యంలో తెల్లవారులు భజన కార్యక్రమం ద్వారా ఆలయ పదో వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో. ఆలయ భక్త బృందం మారేపల్లి శివకుమార్. మునిగి మల్లేశం. సుధాకర్. నరసింహారెడ్డి. సంగమేశ్వర్ రెడ్డి. శంకర్ గౌడ్. పరమేశ్వర్. రాజన్న స్వామి. సంగమేష్ స్వామి. మల్లేశం స్వామి. తదితర శివ స్వాములు ఆలయ కమిటీ భక్త బృందం పాల్గొన్నారు

# స్కిల్ డెవలప్మెంట్ తప్పనిసరి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... కాకతీయ విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయులకు సాధారణ అకాడమిక్ విద్యతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ని విద్యార్థులకు అందించాలని, తాము అహర్నిశలు ఆధునిక సమాజానికికావలసినటువంటి విద్యను అభ్యసిస్తూ, విద్యార్థులను భవిష్యత్ దిశగా శిక్షణ అందించాలని కోరారు. విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రేమతో పెంచుతూనే విద్య నేర్పే గురువుల ఎడల భక్తి భావంతో మెలగాలని, అలాగే ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు విద్యార్థుల ఎడల అకుంఠిత భావంతో విద్యను అందించాలని, విద్యార్థులు కూడా పూర్తి శ్రద్ధతో విద్యను అభ్యసించాలని సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ మార్చి నెలలో వచ్చే టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తి నిబద్ధత జరగాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి ని కోరారు. ఇప్పుడు వచ్చేది ఎగ్జామ్ టైం కాబట్టి విద్యార్థులందరూ పూర్తిగా శిక్షణ పొంది మాత్రమే ఎగ్జామ్స్ రాయాలని ఎవరు కాపీలపై ఆధార పడవద్దని రజనీకాంత్ సూచించారు. సాధారణ విద్యతో పాటు నైపుణ్య విద్యను కూడా నేర్చుకోవాలని, తల్లిదండ్రులకు చేదోడు బాదోడుగా ఉండడానికి నైపుణ్య విద్య ఎంతో తోడ్పడుతుందని రజనీకాంత్ సూచించారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజనీకాంత్ మరియు ప్రిన్సిపల్ ఎం.డి ఫరీదుద్దీన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ హుందాన్, నూడా చైర్మన్ కేశ వేణు, అగ్రికల్చర్ బోర్డ్ మెంబర్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి , అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరాల రత్నాకర్ మరియు మాజీ కార్పొరేటర్లు,కాకతీయ అధ్యాపక, ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జానుండి కాపాడి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి


## రోడ్డు బౌండ్రీ కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.



కోటగిరి( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17. కోటగిరి మండల కేంద్రంలోని సర్వే నెం.1314 లోగల15.30 ఎకరాలు, సర్వే నెం. 1302/1/4/3/3 లో గల 65.02 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు వెంటనే గుర్తించి ఆ భూములకు హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,కోటగిరి మండల కేంద్రంలోని విజయ డైరీ ఎదుట రోడ్డుకు అటువైపు రోడ్డు బౌండ్రిని ఆక్రమించి ఓ వర్గం వారు చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోటగిరి గ్రామ పెద్దలు యువకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కోటగిరి తహసీల్దార్ కు అక్రమ నిర్మాణాలు ఆపి ప్రభుత్వ స్థలాలకు హద్దులు నిర్ణయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాపు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు స్థానికంగా ఉండరని గ్రహించి కొందరు ముస్లింలు రోడ్డు బౌండరీని ఆక్రమించి అది ఖబ్రాస్తాన్ స్థలం అని అందులో షెటర్లు నిర్మించేందుకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖబ్రాస్తాన్ స్థలం పేరుతో సర్వే నెంబర్ 1302,1314 లో గల దాదాపు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎలాంటి పత్రాలు లేకున్నా ఆక్రమించి ప్రహరీ గోడను నిర్మించినా అధికారులు పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. కోటగిరి లోని హిందూ సమాజం ఇకనైనా మేల్కొనకపోతే ప్రభుత్వ స్థలాలు మిగలవని ఇప్పటికే సర్వేనెంబర్ 1302 లోని 65 ఎకరాల భూమిలో చాలామంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని తమ స్థలంగా చెబుతూ ఇష్టారించిన అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఓవర్గం నాయకులపై అధికారులు చర్యలు తీసుకోకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేయడానికైనా హిందూ సమాజం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వెంటనే తహసిల్దార్ ఆధ్వర్యంలో 1302, 1314 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు,బందులు ప్రకటిస్తామని ఎంతటి ఉద్యమానికైనా వెనకాడ బోమని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లెల మోహన్ రావు, ఏముల నవీన్, పంది ముక్కుల సతీష్, పత్తి సతీష్,యార్లగడ్డ రవి, దయానంద్,కన్నం శ్రీను ,వడ్ల శ్యామ్, మామిడి శ్రీనివాస్, డాన్ రాజు, హస్కుల విజయ్, మామిడి సాయి ప్రసాద్, రమణ,బర్ల మధు, తోట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

### అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని

# మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలి:కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): జిల్లాలో గల అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన జరిగంది. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ లో జిల్లాలోని గజ్వేల్ మరియు మైలారం గ్రామం లో గల 28 హెక్టార్ల అటవీ భూమిలో నుండి వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఫారెస్ట్ రైడ్ యాక్ట్ లో ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే జిల్లాలో గల అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ భూమిలో కొత్త ప్లాంటేషన్ మరియు పాత మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. అటవీ అభివృద్ధిలో స్వచంద సంస్థల బాధ్యత చాలా ఉందన్నారు. పర్యావరణం కలుషితం నుండి అడవులు మనల్ని రక్షిస్తాయి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. జోజి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, ఎడి సర్వేల్యాండ్ వినయ్ కుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థలు (ఎన్ జి ఓస్), యూత్ ఎడ్యుకేషన్ సేవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింలు, ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధి ఈశ్వర్, ఆనంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి వెంకటేశం, శ్రేయాస్ సొసైటీ ప్రతినిధి అంజమ్మ తదిదరులు పాల్గొన్నారు.

### వాజేడు ఎస్సై రాజ్ కుమార్ ని మర్యాదపూర్వకం

# కలిసిన కాపెడు స్వచ్ఛంద సంస్థ బృందం





వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17. వాజేడు మండల కేంద్రంలో వాజేడు ఎస్సై రాజ్ కుమార్ సారు ని కాపేడు స్వచ్ఛంద సంస్థ బృందాము మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ఐ రాజ్ కుమార్ సార్ కు సెలవతో సన్మానించడం జరిగింది. కాపేడు స్వచ్ఛంద సంస్థ ప్రజలతో ఎక్కువగా పని చేస్తామని ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి గ్రామాలు ఉన్న యువత యువకులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి స్కిల్స్ డెవలప్మెంట్ గురించి అవగాహనాలు కల చేస్తామని కాపేడు స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కామేష్ తెలియజేయడం జరిగింది . వాజేడు ఎస్సై రాజ్ కుమార్ సారు మీరు ప్రజలతో పనిచేయడం అనేది నాకు సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది అందు నిమిత్తము నేను కూడా మీకు సహకారం అందిస్తానని చెప్పడం జరిగింది యువత యువకులతో స్నేహభావాలు కలిగి ఉండాలని చెప్పడం జరిగింది. సన్మాన కార్యక్రమానికి యని మేటర్ సిహెచ్ భాస్కర్, స్వరూప, రమాదేవి, ప్రసాదు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ సిఎం జన్మదిన వేడుకలు




పాలకుర్తి,ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయ ఆవరణలో భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉద్యమ నాయకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్,మండల బిఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన సీనియర్ నాయకురాలు కోల సద్గుణ



కుంకునూరుపల్లి, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును సోమవారం బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు కోల సద్గుణ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని కేసిఆర్ సూచించినట్లు సద్గుణ తెలిపారు.

## ఖాతాదారులను ఇబ్బంది పెడుతున్న ఎస్.బి.ఐ




పాలకుర్తి ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని ఖాతాదారులను ఇబ్బంది పెడుతున్న ఎస్.బి.ఐ బ్యాంక్ అధికారులు గూడూరు గ్రామం నుండి కొండపర్తి విష్ణుమూర్తి 10 ఫిబ్రవరి 2025 రోజున ఎస్బిఐ బ్యాంకులో ఉన్న చెక్ డ్రాప్ట్ బాక్స్ లో చెక్కు వేయగా వారం రోజులైనా బాక్స్ ఓపెన్ చేసి ఖాతాలో అమౌంట్ జమ చేయని బ్యాంక్ అధికారులు.ఈ విధంగా పలు రకరకాల కారణాలతో ఖాతాదారులు ఇబ్బంది పెడుతున్న బ్యాంకు అధికారులు .వేంటనే ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూడాలని , పై అధికారులను కోరుతున్న ఖాతాదారులు.

## తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ ఓబీసీ నేత కీలక వ్యాఖ్యలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఎలాంటి మార్పు ఉండదని, కానీ భవిష్యత్తులో తమ పార్టీ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాబోయే నాలుగేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ, తెలంగాణకు మున్ముందు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. భవిష్యత్తు అంతా బీసీలదే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు. బీసీలకు ఇదొక గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఓబీసీలు లేరని, అన్ని పోస్టులలో కూడా అగ్ర కులాల వారే ఉన్నారని అన్నారు. దేశంలో 1 శాతం ఉన్న అగ్రకులాల చేతుల్లో 40 శాతం దేశ సంపద ఉందని ఆయన విమర్శించారు. అన్నింటా అన్ని కులాలకు సమ ప్రాధాన్యం దక్కాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం, మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలహీనుల వైపు నిలబడుతుందని ఆయన అన్నారు. తాము ఎప్పుడూ ఓబీసీలకు వ్యతిరేకం కాదని ఆయన అన్నారు.

# కేసీఆర్ కు పదేళ్ళు.. రేవంత్ రెడ్డికి ఏడాది..
# అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత..

**- ప్రగల్బాలు పలికిన కేసీఆర్ మట్టి కరిచారు..!**
**- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటెలరాజేందర్..!**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత రావడానికి కేసీఆర్ కు పదేళ్ల పడితే, రేవంత్ రెడ్డికి ఏడాది కాలంలోనే వచ్చిందని, బిఆర్ఎస్ పరంగా ఎమ్మెల్సి ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేక పోయిందని, కాంగ్రెస్ కూడా ఈ యన మా అభ్యర్థి అని నిలిపే ప్రయత్నం చేయలేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గజ్వేల్ లో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రులు, టీచర్లు సామాజిక దృక్పదం, ప్రాపంచిక దృక్పదం ఉన్నవారు స్వతంత్ర ఆలోచనతో ఓటు వేస్తారని, ఎవరిని ఎన్నుకుంటే రేపు మాకోసం నిలబడతారు అనే ఆలోచించి ఓట్లు వేస్తారని స్పష్టం చేశారు. టీచర్ల ట్రాన్స్ఫర్స్ సమయంలో 317 జీఓ తెస్తే దానికి వ్యతిరేకంగా బరిగిసి కొట్లాడిన పార్టీ బీజేపీఅని స్పష్టంగా టీచర్లలో ఉందని చెప్పారు. ఆనాడు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి టీచర్ల దుఃఖానికి కారణం అవుతున్న పార్టీ కాంగ్రెస్ అని, టీచర్ల బాధ ఇంకా కొనసాగుతుందని, అందుకే బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే మీకు సంపూర్ణంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్లు కూడా ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అమెరికా సైతం ఆంక్షలు విధించిన నేపథ్యంలో మన పిల్లలకు మనమే ఉద్యోగావకశాలు కల్పించాలని, అందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, నాణ్యమైన యువశక్తిని తయారుచేయాలని, 2024-25 బడ్జెట్ లో నాలుగు లక్షల కోట్ల రూపాయలు బాజాప్తా పెట్టారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం మొదటి సారిగా ఈ ప్రయత్నం చేస్తుందని, నిరుద్యోగ సమస్య కంటే పెద్ద సమస్య లేదని భావిస్తున్నామన్నారు. భారత అభివృద్ధిలో నిరుద్యోగులను భాగస్వామ్యం చేయకపోతే క్షమించరాని తప్పని భావించి ఈ పని చేస్తుందన్నారు. ప్రజలకు కేసీఆర్ గురించి తెలుసుకోవడానికి పదేళ్ల పడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం ఒక యాడాదిలోనే బయటపడిందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ బిఆర్ఎస్ ను నమ్మడం లేదని ఒక్క బీజేపీని మాత్రమే నమ్ముతున్నారని పేర్కొన్నారు. ఇవాళ ఆయన గజ్వేల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ ఈ గడ్డమీద తమకు తిరుగు లేదని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ను ఆయన పార్టీని గత లోక్సభ ఎన్నికల్లో ప్రజలు మట్టి కరిపించాలని తెలిపారు. తనతోపాటు అనేకమంది బీసీ నేతలను బయటకు పంపిన పార్టీ బిఆర్ఎస్ అని వారి పాలనలో మంత్రులంతా ఉత్సవ విగ్రహాలేనని, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు అవకాశం ఇచ్చి ఉంటే ఆ పార్టీకి ఈనాడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. బీసీ అని మాట్లాడే అర్హత ఆ పార్టీకి కేసీఆర్ కుటుంబానికి లేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో అత్యధికంగా బీసీలకే అవకాశం లభించింది అన్నారు. 37 జీవోతో టీచర్లను కేసీఆర్ హింసిస్తే బీజేపీ అండగా నిలిచిందని గుర్తు చేశారు. అలాగే తాను గజ్వేల్ లో పోటీ చేస్తే ప్రజలు గొప్పగా ఆదరించారని అన్నారు. కేంద్రం నిధులు ఇస్తేనే గ్రామంలో పనులు జరుగుతున్నాయని అన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలు ప్రవర్తిస్తున్న తీరును చూసి దేశ ప్రజలు అసహ్యించు కుంటున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఇంకా ఎక్కువ సీట్లు ఇవ్వాల్సిందని అనుకుంటున్నారని చెప్పారు. నిరుద్యోగులు, టీచర్స్, మహిళలు, యువకులు, రైతుల సమస్యలు తీరాలంటే బీజేపీ రావాలని అందరూ కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మెహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, టేకులపల్లి రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, కప్పర ప్రసాద్ రావు, వెంకటరమణా, నందన్ గౌడ్, సింగం సత్తయ్య, కుడిక్యాల రాములు, సురేష్, వివిధ పట్టణ, మండలాల అధ్యక్షులు మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, రామ్ రెడ్డి ఐలయ్య యాదవ్, మన్నే శ్రీనివాస్ సంపత్ రెడ్డి, సత్యం ముదిరాజ్, జానకిరామ్ గౌడ్, బక్క వెంకటేష్, నత్తి శివకుమార్ ఎల్కంటి సురేష్, బండారు మహేష్, వెంకట్ రెడ్డి, మద్దురి నర్సింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల క్యాలెండర్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రావు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):ఉద్యోగాల క్యాలెండర్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన కరీంనగర్- మెదక్- నిజామాబాద్-అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో కల్సి ప్రజారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నిరుద్యోగ విద్యార్థి యువకులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగిందని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయించడం జరిగిందని తెలిపారు. కావున ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ప్రచార సభలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మఖాన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాలరావు అడ్వకేట్, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు..



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):ప్రజలు మళ్లీ సీఎంగా కేసీఆర్ ను కోరుకుంటున్నారని మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిరుపేద కుటుంబాలు ముగ్గురికి పదివేల చొప్పున 30 వేల రూపాయలు కరుణాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కోరికను నెరవేర్చిన ఘనుడు, ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో సీఎంగా పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తూ మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, కర్కపట్ల తాజా మాజీ సర్పంచ్ నర్సింలు, భవానందపూర్ తాజా మాజీ సర్పంచ్ నాగరాజు, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజ్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్, నాయకులు బాపురెడ్డి, నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంఘం ఎన్నికలు

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో చేనేత కార్మికుని ఎలక్షన్లు ఈరోజు సోమవారం ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు నిర్వహించారు మధ్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు చేశారు ఎన్నికల్లో విజయం గెలుపొందిన అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, 95 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడు రేణికుంట దయానంద్, కార్యదర్శి శ్యామల శంకరయ్యను చేనేత కార్మికులు ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఏలాంటి ఆపద విషయంలోనైనా నేను ముందుంటాను కార్మికులకు చేసిన కష్టానికి ఫలితం ఉండేలా కూలి గిట్టు బాటు అయ్యేందుకు కార్మికుల సమక్షంలో నేను ముందు ఉండి తోడుగా ఉంటానని మాట్లాడారు ఎలక్షన్లు నిర్వాహకులు చిందము అశోక్, కొలిపాక తిరుపతి, పోలింగ్ ఏజెంట్ గా దూస వెంకటేశం, అంబాటి రమేష్ , ఓటు వేసేందుకు వచ్చిన వారిని క్యూ పద్ధతి గా బూర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు





## మహిళలకు రు 12,000 చెల్లించాలి..

**- సిపిఎం కార్యదర్శి సైదులు.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 17: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు వెంటనే సంవత్సరానికి రూ.12,000 చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి సోమవారం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు పరచడం లేదని విమర్శించారు. గ్రామ సభలలో అనర్హుల పేర్లు చదివి అర్హులను విస్మరించాలన్నారు. రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో పెరుమాండ్ల బాబు గౌడ్,బిచ్చానాయక్,లింగన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ను ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ప్రతాప్ రెడ్డితో పాటు మర్కుక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, నాయకులు గుంటకు రాజు, గంగిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





మందమర్రి టౌన్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర జాతిపిత తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదిన సందర్భంగా పాలచెట్టు ఏరియాలో గల పంచముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సింగరేణి గ్రౌండ్ లో ఉన్న మనో వికాస స్కూల్ విద్యార్థులకుపండ్ల పంపిణీ, చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె , రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ , మందమర్రి టిబి జీకే ఎస్,వైస్ ప్రెసిడెంట్,మేడిపల్లి సంపత్ మందమర్రి పట్టణ సీనియర్ నాయకులు యూత్, విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17ఆర్మూర్ మండలం లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని డి ఎం హెచ్ ఓ రాజశ్రీ తెలిపారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. వ్యాక్సిన్లు, మందుల నిల్వలను వెరిఫికేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఆహారకల్తీపై అవగాహన సదస్సు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17జక్రాన్ పల్లిమండలం పడకల్ గ్రామంలో పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారకల్తీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఆహార కల్తీ జరిగే తీరుపై వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా రూరల్ డివిజన్ అధ్యక్షుడు దేవేష్, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిల్, వర్మ, తదితరులున్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 17)జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో ఈ రోజు కేసిఆర్ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు ముఖ్య అతిధిగా పాల్గొని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ పిఏసిఎస్ చెర్మెన్ మస్చెందర్ చంద్రకాంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి,బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా వై నరోత్తం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలన పట్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారని కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం చేతకావడం లేదని అన్నారు తన ప్రాణాలను సైతం అడ్డంపెట్టి తెలంగాణా సాధించిన నేత కేసీఆర్ గారని ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజా క్షేమం కోరిన ఏకైక నాయకుడు కేసీఆర్ గారే అనీ ప్రజలు కేసీఆర్ గారి పాలనను కోరుకొంటున్నారని వచ్చేది కేసీఆర్ గారి పాలన అని అన్నారు ఈ కార్యక్రమంలో యం అనిల్ బి క్రిష్ణ బిరావ్ టినర్శింలుగులాం ముల్తానీబి నర్శింలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్ పేరున పూజలు పీఠాధిపతులకు సన్మానం

## - వైదిక విద్యార్థుల పుస్తకాల పంపిణీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 17) తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 71 వ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ దత్తక్షేత్రంలో జహీరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ సుభద్రమ్మ ట్రస్ట్ అధ్యక్షులు నామ స్రవంతి రవికిరణ్ ఆధ్వర్యంలో కెసిఆర్ గోత్రనామాలతో సోమవారం జ్యోతిర్లింగాలకు దత్తాత్రేయ స్వామి వారికి రేణుక మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 1008 అవధూత గిరి మహారాజ్ మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లకు వస్త్రాలు సమర్పించి సన్మానించారు 100 మంది వైదిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పీఠాధిపతులు వైదిక పాఠశాల విద్యార్థులు ఆశీర్వదించారు

# ఆర్థిక సాయం చేసి పిల్లల చదువులకు సహకరిస్తానన్న జెల్ల పరమేష్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17 కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న పేద కుటుంబానికి చెందిన యజమాని పాల సిద్ధులు గౌడ్ తాటిచెట్టి పై నుండి పడి మృతి చెందడంతో చలించిన సామాజికవేత్త బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పరమేష్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేసి ముగ్గురు పిల్లల చదువుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాజపేట మండలం నెమల గ్రామానికి చెందిన పాల సిద్ధులు ఆకస్మిక మృతి గ్రామస్తులందరినీ కలచివేసి0ది. జెల్ల పరమేష్ ఉదారత,మానవత్వం చాటుకోవడం పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు మేకల రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ యాదవ్, జిల్లా నాయకులు బుర్గు శేఖర్ రెడ్డి మంత్రి రాజు,సోమారం భిక్షపతి,భీమగాని శివ, ప్యాట నగేష్, మెందు భగవాన్ రెడ్డి పవన్,సందీప్,వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డిఓ వెంకన్న





పాలకుర్తి ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన టువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ ఆలయంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈఓ మోహన్ బాబు మరియు తహసీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పర్యవేక్షించిన ఆర్డీఓ బానోతు వెంకన్న..ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకొని, అన్నింటిని పరిశీలించి, తగు సూచనలు సలహాలు అందించారు.ఆలయంలో జరుగుతున్న పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించారు. ఈ నెల 22 వరకు అన్ని పనులను పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగు నీరు, చలువ పందిళ్ళు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, ఆర్.ఐ రాకేష్ లతో పాటు ఆలయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# సోమప్ప దేవాలయానికి నిధులు కేటాయించాలి

## - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 17 కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా, సోమారం సోమప్ప దేవాలయంలో,కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత కెసిఆర్ ప్రభుత్వంలో,సోమవారం సోమప్ప దేవాలయం అత్యధికంగా అభివృద్ధి చెందిందని,ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక, ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని దుయపట్టారు, మేళ్లచెరువు మరియు జాన్ పాడు దేవాలయాలకు కోట్లల్లో నిధులను కేటాయించి,అతి పురాతనమైన,పవిత్రమైన సోమప్ప దేవాలయానికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని డిమాండ్ చేశారు,ఈ విధమైన కక్ష సాధింపు పరిపాలనను కొనసాగిస్తుంటే,పురాతనమైన దేవాలయాలు అభివృద్ధికి నోచుకోకుండా,కనీసం భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా జాతరను నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారని,ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల మరియు పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17నిజామాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశానుసారం..బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ నందు... ముందుగా జిల్లా యువజన విభాగం నాయకుడు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్ డే కేక్ కట్ చేసి అనంతరం చెట్టును నాటి. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది.మరియు జిల్లా నాయకులు కదంబ మొక్కలను నాటి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం భారత రాష్ట్ర సమితి 2025 నూతన డైరీ మరియు కేలండర్ లను అందరూ కలిసి పంచుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో..మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సిర్పారాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, కొత్తూర్ లక్ష్మారెడ్డి, యువజన విభాగం నాయకులు అభిలాష్ రెడ్డి, చిన్న రామ్, ప్రశాంత్, చిన్నయ, గంగాధర్ మరియు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేశారు.హ్యాపీ బర్త్ డే టు కేసీఆర్...లాంగ్ లీవ్... లాంగ్ లీవ్. కేసీఆర్ లాంగ్ లీవ్ అంటూ నినాదాలు చేశారు.

# ఎట్టకేలకు ఉపాధ్యాయ ఉద్యోగం



చిన్నకోడూరు, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): 2008 డిఎస్సీ బాధితుడు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన పున్నం సురేష్ 17సంవత్సరాల సుదీర్ఘ కాలం అనంతరం ఎస్జీటీగా ఎంపికయ్యాడు. మరి కొన్ని గంటల వ్యవధిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందుతాను అనే ఆనందం తెల్లవారేసరికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆపేయడం, వారి ఆశలు గల్లంతు కావడం, ఇలాంటి బాధ వర్ణనాతీతం. ఎట్టకేలకు 2008 డిఎస్సీ బాధితులకు దాదాపు 17 సంవత్సరాల నిరీక్షణ అనంతరం ఎస్జీటీగా ఉపాధ్యాయ ఉద్యోగం లభించడం ఎంతో ఆనందంగా ఉందని డిఎస్సీ బాధితుడు పున్నం సురేష్ అన్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం హాసన్ మహ్మద్ పల్లి తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా నియమితుడు అయ్యాడు.

# కర్కపట్ల గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని గ్రామ కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించి కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని, ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకుడు రాళ్ల బండి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బింగి నర్సింలు, మధు గౌడ్, సత్యం గౌడ్, దిలీప్ కుమార్, సత్యనారాయణ, శ్రీకాంత్ సాయి గౌడ్, నాగరాజు, బాలరాజు, బాబు గౌడ్, సాయి చరణ్, మైస కృష్ణ, మహేందర్ గౌడ్, పెంటయ్య, బాలరాజు, వెంకటేష్, బాలా చారి, ప్రశాంత్, చిన్న, సత్యనారాయణ సాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17)గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదినం సందర్భంగా గర్శకుర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి తదుపరి కార్యకర్తలు చెట్లను నాటి కెసిఆర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కొలిపాక లవన్, ఎండి సాదిక్, మామిడిపల్లి అనిల్, రమేష్, రవి, కొమురయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు

# ఎర్రజొన్న వ్యాపారుల సిండికేట్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 ఎర్రజొన్న, తెల్లజొన్నసాగు చేసిన రైతులను మరోసారి మోసంచేయడానికి వ్యాపారులు సిద్ధమయ్యారు.సిండికేట్ గా మారి ధర తగ్గించే ప్రయత్నాలుచేస్తున్నారు. దీని కోసం ఆర్మూర్ ప్రాంతంలోని సీడ్ కంపెనీల వ్యాపారులుగుజరాత్ కేంద్రంగా సిండికేట్ అయినట్లుతెలిసింది.అంతేగాకుండా ఎర్రజొన్నక్వింటాల్ రూ.3,700కు,తెల్లజొన్నల క్వింటాలు కు రూ.3,000లకు కొనుగోలుచేయాలని ధరను సైతం నిర్ణయించారు.ఏటా వ్యాపారుల మాయాజాలంతో జొన్నరైతులు నష్టపోతూనే ఉన్నారు. ఈ ఏడాది కూడా పలువురు రైతులతో బై బ్యాక్ఒప్పందం చేసుకోగా, మరికొంత మందినేరుగా విత్తనాలుసరఫరాచేశారు.తాజాగా ఆ ఒప్పందాన్ని తుంగలో తొక్కిధర తగ్గించడానికి సిండికేట్గా మారారు.మరోవైపు ఇతర రాష్ట్రాల నుంచి జొన్నకొనుగోలు కోసం ఇటీవల ఆర్మూర్ ప్రాంతానికి వచ్చిన వారినిసైతం ఈసిండికేట్ సభ్యులు పంపించేసినట్లుతెలిసింది.

# అధికారులను నిరంతరం నిఘా ఉంచాలి ఉంచాలి



## - జగిత్యాల కలెక్టర్

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17కథలాపూర్ మండలం సిరికొండ గ్రామాల్లో ఇసుక రీచులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రామ శివారులో నిల్వ ఉన్న ఇసుక దంపులను ఆయన పరిశీలించారు నిల్వ ఉన్న ఇసుక దప్పులను వెంటనే సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు అన్ని శాఖలు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు కాదా సామాన్య ప్రజలు కు అతి తక్కువ ధరకు ఇస్కాన్ అందుబాటులోకి రావాలని నిర్ణత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలన్నారు ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కేమెరలు లైట్స్ ఏర్పాటు చేయాలని ఇసుక స్టాక్ యాండ్ల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ లతో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జివాకర్ రెడ్డి, తహసిల్దార్లు ఇట్యాల కిషన్, వి వినోద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## -కథలా పూర్ - దుంపేట్ మధ్యలో వరద కాలువ వద్ద కెసిఆర్ గారి చిత్ర పటానికి జలాభిషేకం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో 'ఉద్యమ నేత %దీ=ూ% పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ పుట్టిన రోజు' సందర్భంగా కథలా పూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణి చేసి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిమండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ రాష్టంగా తీర్చిదదిన మహా నాయకుడు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కలల్ని నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని పథకాలు అమలు చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర రైతును రాజుగా చేసిన ఘనత కేసీఆర్ అదేవిధంగా సంక్షేమ ఫలాలు ఒకవైపు మరోవైపు అభివృద్ధి పథకాలను ప్రజలకు నేరుగా అందించారు, అలాగే రైతు కనుల్లో సంతోషం కోసం ఉచితంగా 24 గంటలు కరెంటు ఇవ్వడం జరిగింది,రైతు కుటుంబ పెద్ద అకాల మరణం చెందితే కుటుంబం రోడ్డున పడకూడదు అని రైతు బీమా అమలు చేసిన ముందు చూపు ఉన్న నాయకుడు కెసిఆర్ అలాగే రాష్ట్ర



ప్రజల కోసం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి నేరుగా ప్రజలకు అందించిన గొప్ప పథకాలు అందులో భాగంగానే కేసీఆర్ కిట్లు,అమ్మఒడి,రైతుబంధురైతుబీమా,మిషన్ కాకతీయ,,టీఎస్ఐపాస్,మిషన్ భగీరథ,టీహబ్,పెన్షన్ ఇలా ఒక్కటి కాదు రెండు కాదు అనేక పథకాలు తీసుకొచ్చిన మహా నాయకుడు అందుకే రాష్ట్ర ప్రజలు మళ్ళీ కెసిఆర్ ఏ మళ్ళీ ముఖ్య మంత్రి కావాలి అని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండలం మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్స్ వర్ధినేని నాగేశ్వర్



రావు,గుండారపు సౌజన్య గంగాధర్,వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు,మాజీ వైస్ ఎంపీపీ నాం పెల్లి లింబాద్రి,కో ఆప్షన్ సభ్యులు ఎండీ. రఫీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమా దేవేందర్,పాక్స్ వైస్ చైర్మన్ మిట్ట పెల్లి లక్ష్మి గంగరెడ్డి,మాజీ రైతు సమితి జిల్లా నాయకులు చీటి విద్య సాగర్ రావు, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు యువత అధ్యక్షులు మండల గ్రామస్థాయి నాయకులు,మహిళా మండల నాయకురాలు తోట గోదావరి, స్వప్న, కార్యకర్తలు అభిమానులు పలువురు పాల్గొన్నారు

# మళ్ళీ కెసిఆర్ కావాలనుకుంటన్న యావత్తు తెలంగాణా ప్రజానీకం

## - కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు
## - మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17) గంగాధర చౌరస్తా మధుర నగర్ లో స్థానిక టిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ నాయకులతో కలిసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు బంధు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో



తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారుకానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు.కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందదాయకంగా ఉందని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు కంకణాల విజేందర్ రెడ్డి.వేముల దామోదర్.ఆకుల మధుసూదన్.జోగు సాగర్.రామిడి సురేందర్. వడ్లూరి ఆదిమల్లు.ఆకుల శంకర్.బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి.టీఆర్ఎస్ నాయకులు సామంతుల శ్రీనివాస్. మామిడిపల్లి అనిల్, కొలిపాక లవన్, ఎండి సాదిక్, రమేష్, రవి, కొమురయ్య, అఖిల్.సముద్రాల అజయ్.ఎండి అజ్జు.లింగాల లింగయ్య.రమేష్.అబ్బాస్.కొమురయ్య.మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి...

## - విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్న
## - కార్యకర్తలు కాదని కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్
## - స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) :విద్యను వ్యాపారం చేయలేదని, సర్వీస్ చేస్తున్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం కరీంనగర్ పట్టణంలోని వాల్మీకి స్కూల్లో జరిగిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని, నిస్వార్థంగా సేవ



చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని, వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతలేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈ రోజు ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారన్నారు. తస్మా తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

# 72 కిలోల భారీ కేక్ తో రామాయంపేట మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

## - ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72వ జన్మదిన వేడుకలను సిద్దిపేట చౌరస్తాలో 72 కిలోల భారీ కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి పరిచిన మహా



నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆయన జన్మదిన వేడుకలు సోమవారం రామాయంపేట పట్టణంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బాధే చంద్రం, ఎస్కె హైమద్, ఉమామహేశ్వర్, దోమకొండ శ్రీనివాస్, మల్యాల కిషన్, చింతల ఎస్పాల్, రాములు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్కపట్ల గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని గ్రామ కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించి కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని, ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకుడు రాళ్ల బండి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నామని అన్నారు. ఈ



కార్యక్రమంలో బింగి నర్సింలు, మధు గౌడ్, సత్యం గౌడ్, దిలీప్ కుమార్, సత్యనారాయణ, శ్రీకాంత్ సాయి గౌడ్, నాగరాజు, బాలరాజు, బాబు గౌడ్, సాయి చరణ్, మైస కృష్ణ, మహేందర్ గౌడ్, పెంటయ్య, బాలరాజు, వెంకటేష్, బాలా చారి, ప్రశాంత్, చిన్న, సత్యనారాయణ సాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాడే శేఖర్ రావు కే మా మద్దతు

## -ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) :రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల సమస్యలపై, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే పట్టభద్రుల ఎమ్మెల్సీ యాదగిరి శేఖర్ రావుకి తాము మద్దతు ఇస్తున్నట్లు కరీంనగర్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తెలిపారు. సోమవారం కరీంనగర్లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో యాదగిరి శేఖర్ రావు ను బలపరుస్తున్నామని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి మేము మరువలేనిదని అన్నారు. అంతేకాకుండా మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం కూడా ఆయన పోరాటం చేశారని అన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రతి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయలను ప్రభుత్వం నుండి ఇప్పించిన ఘనత శేఖర్ రావుదేనని అన్నారు. ప్రవేట్ పాఠశాలల సంరక్షణ చట్టం, ఉపాధ్యాయుల కోసం హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ ఇప్పించడం కోసం గత కొంతకాలంగా ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారని అన్నారు. తమ సమస్యలపై పోరాడే వ్యక్తి కోసం తాము స్వచ్ఛందంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నామని అన్నారు. 272 మండలాల్లో ఆయన పర్యటించి నిరుద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై పట్టబద్రుల సమస్యలపై ఎన్నో సమావేశాలు నిర్వహించి పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.


# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు నమ్మొద్దు



## - బీఆర్ఎస్ పార్టీలో కుదునూరు గ్రామస్తులు చేరిక

చర్ల ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) చర్ల మండలం పరిధిలో ఉన్న కుదునూరు గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలోకి సోమవారం చెరారు. ఇంత కాలం కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎటువంటి న్యాయం జరగలేదని, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల కల్లబోలు మాటలు నమ్మి మొసపోయామని, ప్రజా వ్యతిరేక పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు పాయం రామకృష్ణ, తుర్రం వెంకటేష్, మేడబత్తిని సురేష్ లు తెలిపారు. చర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్, సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అతి త్వరలో చర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని పార్టీ నాయకులు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



జగిత్యాల ఫిబ్రవరి 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోవడంతో పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యుడు కావడం తో భవాని మాల సభ్యులు మరియు కమిటీ సభ్యులతరపున 31600/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్, సేవాసమితి సభ్యులు మ్యాకల భాను, బూర్ల గోపి, అనుమల్ల సాయి , బొమ్మకంటి నవీన్ , సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జగిత్యాల ఫిబ్రవరి 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుంటామని నిరూపించారు రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ అతని తో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా మృతునికి కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదర్శంగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు, ఆర్మూరు రవి, మట్టిమల్ల శ్రీనివాస్, తిరుమల నరేష్, రాజశేఖర్ ,కంటే నవీన్, వేములవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిఆర్ఎస్ పరిపాలనకు జమీన్ ఆస్మాన్ ఫరక్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17పథకాల ఆలస్యానికి కేసీఆరే కారణంమంత్రి జూపల్లికాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలపరిపాలనను పోల్చితే జమీన్ ఆస్మాన్ల ఫరక్ ఉంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావువ్యాఖ్యానించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పచేశారన్నారు. ఆర్థిక దుర్బర పరిస్థితుల్లో ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు.ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలిస్తున్నామని,అలాగే ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చామన్నారు.ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కేసీఆర్ అవినీతి అప్రజాస్వామిక రాచరిక కుటుంబ పాలన చూసి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని చెప్పారు.తెలంగాణ కు కేంద్రం చేస్తున్న అన్యాయం తెలియాలంటే కాంగ్రెస్ కు పట్టబద్రులు ఓటేయాలని కోరారు.కులగణన సర్వే పక్కాగా జరిగిందని, సర్వేలో పాల్గొనని వారి కోసం రీ సర్వే చేస్తున్నామన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేకుచట్టరూపం ఇవ్వలేదని, ఇప్పుడు మేము చేసిన



సర్వేకు చట్ట రూపమిస్తున్నామన్నారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.తెలంగాణలోకులగణనను ఆదర్శంగా తీసుకొని కేంద్రం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన రాహుల్ గాంధీ కుటుంబ కులం మతం గురించి మాట్లాడడం అర్థరహితమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పీఎం పదవి తీసుకోకుండారాహుల్,సొనియాలు పదవీత్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, నియోజకవర్గ ఇన్చార్జులు, నాయకులు,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయం పునరుద్ధరణ..

## - రానున్న కాకతీయులనాటి కోవెల కు పునర్వైభవం..
## - రాజుల కొత్తపల్లిలో 21-23 విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు.

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 17: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లిలో సహజ సిద్ధంగా గుట్టలో రాతి స్వయంభూహు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దాతల సహకారంతో గ్రామస్తులు పునరుద్ధరణ చేశారు. నూతన విగ్రహాలు ప్రాణ ప్రతిష్ఠ గావించడానికి సుముహూర్తం నిర్ణయించుకున్నారు.కాకతీయుల రాజుల కాలంలో నిర్మించిన ఆలయానికి పూర్వవైభవం చేకూర్చడానికి గ్రామస్తులు కంకణ భక్తులై యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ ముగింపు దశకు తీసుకువచ్చారు.

### కాకతీయులనాటి ఆలయం:


రాజుల కొత్తపల్లి లోని చారిత్రక వేణుగోపాల స్వామి ఆలయం కాకతీయ రాజుల నాటి కాలానికి చెందినది.గ్రామానికి కుబేర స్థానమైన ఉత్తర దిక్కున గుట్ట ఉండడం గ్రామస్తులకు శ్రేయస్కరం కాదని, ఆర్థికంగా వెనుకబడి దారిద్ర్యంతో చితికి పోతారని గ్రామాన్ని అన్ని విధాలుగా రక్షించాలని ఆ వేణుగోపాలస్వామి స్వయంగా గుట్టపై సొరంగం తరహా లో ఉండే సొరికలో వెలిశాడు.ఇప్పటికి స్వామివారి నాటి పురాతన స్వరూప రాతి ప్రతిమలు సాక్షాత్కరిస్తున్నాయి.స్వామివారి గుడి పేర సుమారు 21 ఎకరాల భూమి ఉంది. గ్రామంలోని మరో 2 ఆలయాలకు కైంకర్యాది



పూజలు చేస్తూ సంబంధిత భూమిని అర్చకులు అర్వపల్లి రఘురామాచార్యులు కుటుంబం అనుభవిస్తోంది.ఉన్నట్లుండి స్వామి వారి విగ్రహం కొంతకాలం క్రితం పడిపోయింది.దీంతో మూలవిరాట్ కు పగుళ్లు ఏర్పడ్డాయి.

### భక్తులకు స్వప్నంలో స్వామి వారు..

స్వామివారి విగ్రహం పడిపోవడంతో గుళ్ళు ఏర్పడినందున అరిష్టంగా భావిస్తారు.ఈ మేరకు శ్రీ వేణుగోపాలస్వామి గ్రామానికి చెందిన స్వామివారి భక్తులు పల్లె రవి గౌడ్,దోమల అశోక్ లతో పాటు మరికొందరికి స్వప్నంలో కనిపించి నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. దీంతో వారు తమ కల వృత్తాంతం రాజుల కొత్తపల్లి వాసులకు చెప్పారు. ఆలయాన్ని పునరుద్ధరించి రుక్మిణి దేవి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్నారు. గ్రామస్తులు దాతల సహకారంతో



ఆలయ పునరుద్ధరణ,మెట్లు నిర్మాణం,సిసి రోడ్డు ఏర్పాటు నూతన విగ్రహాల తయారీ చేపట్టారు.

### 21-23 విగ్రహ ప్రతిష్టాపనో ఉత్సవాలు..

ఈనెల 21 నుంచి 23 వరకు మహిమాన్విత ఆలయంలో నూతన విగ్రహాలు ప్రతిష్టాపన గావించడానికి ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. గుడి వద్దకు గతంలో సరైన దారి లేదు.కొత్తగా ఆలయానికి దారిని ఏర్పాటు చేసి మెట్లు సైతం నిర్మించారు. దేవాలయం వద్దకు ఇటీవల సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీతోపాటు పలువురు వ్యక్తులు యువకులు గ్రామస్తులు గుడి పునర్నిర్మాణంలో చురుగ్గా పాల్గొంటూ తమకు తోచిన విధంగా పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్నారు. ఇదంతా చూస్తూ గ్రామస్తులు ఆనందంతో మురిసిపోతూ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలకు సమాయత్తమవుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తూ చర్యలు తీసుకోండి

## - గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచుతూ గంజాయి కిట్లతో తనిఖీలు చేయాలి
## - వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,

సిరిసిల్ల, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యక్రమంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపి కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,నేరం జరిగిన ఘటనా స్థలపరిశీలన , సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు,నిందితుల అరెస్టు, దర్యాప్తు,ఛార్జిషీటు దాఖలు,కోర్టు ట్రయిల్స్ వరకు తీసుకోవలసిన చర్యల పై అధికారులకు సూచనలు చేసిన ఎస్పి .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని అధికారులను అదేశించారు.జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారియెక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గంజాయి కిట్ల సహాయాంతో తనిఖీలు నిర్వహించి తనిఖీల్లో పాజిటివ్ వస్తే కేసులు నమోదు చేస్తూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు.“ లాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించలని,నేరాల నియంత్రణ కోసం సాంకేతిక పరిజ్ఞానం వినియెగించుకోవాలని అధికారులకు సూచించారు.అటవీ జంతువులను వేటాడే వారిపై నిఘా కఠినతరం చేయాలని, తరచు జంతువుల వేటకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు.కుల పంచాయతీ పేరుతో కుల బహిష్కరణకు పాల్పడుతే



చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,ఎస్.ఐ లు మారుతి, అశోక్, ప్రశాంత్ రెడ్డి,పృథ్వీందర్ గౌడ్,ప్రేమనందం, ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్, డిసిర్బీ ఎస్.ఐ జ్యోతి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదిలో వంద-శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి.
## - లెఫ్ట్ పోచంపాడ్ పాఠశాలను సందర్శించిన-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి -17:- విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి లెక్కలను విద్యార్థులచే చేయించారు. పరీక్షలు సమీపిస్తున్నందున ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటూ పరీక్షలకు సిద్ధంకావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సిలబస్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. విద్యార్థులందరూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. సబ్జెక్టుల్లో ఎటువంటి సందేహాలు ఉన్నా ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్, అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ పత్రిక కథనాలకు

# కదిలిన యంత్రాంగం..!


- ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో కదిలిన యంత్రాంగం
- పుట్టుడు దుఃఖంలో ఉండి న్యాయం కోసం పోరాడుతున్న తల్లిదండ్రులు
- ఈనెల 12వ తారీకు ఫిర్యాదు చేసిన పనికిరాదని తోసేసిన పోలీస్ శాఖ
- కొత్తగా ఫిర్యాదు చేయాలంటూ ఆంక్షలు పెట్టిన అధికారి..?
- బాధితులు అండగా నిలిచిన స్వచ్ఛంద కార్యకర్తలు
- న్యాయం కోసం పోరాడితే ఫలితం ఉంటుందో లేదో అని బంధువుల ఆవేదన
- తెలంగాణ పత్రిక కథనాలు అమోహం అంటూ ప్రజానీకం
- దమ్మున్న వార్తలు అందిస్తుందంటున్న నియోజకవర్గం ప్రజలు








అశ్వరావుపేట ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగి నాలుగు నెలల పసిపాపను పొట్టను పెట్టుకున్న కథనాలపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ యంత్రాంగంలో కదలికల మొదలయ్యాయి పుట్టుడి దుఃఖంలో ఉండి కూడా న్యాయం కోసం స్థానిక రక్షక నిలయం చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదక్షిణలు చేసినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం కనుకరించే పరిస్థితి లేకుండా పోయింది. సోమవారం మరల తమ పసికందును చితిమేసిన అధికారిపై చర్యలు



తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి ఓ అధికారులు వేడుకోగా గతంలో ఇచ్చిన ఫిర్యాదు పనిచేయదని మరల కొత్తగా ఫిర్యాదు చేయాలని ఆంక్షలు పెట్టడం కొసమెరుపు దీనికి కొందరు స్వచ్ఛంద కార్యకర్తలు బాధిత కుటుంబాలకు అండగా నిలిచి న్యాయం కోసం పోరాడేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న చివరికి ఫలితం ఉంటుందో లేదో అని బంధువులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిజానికి తెలంగాణ పత్రిక కథనాలు అమోహం అంటూ ప్రజానీకం ప్రశంసలు కురిపిస్తున్నారు దమ్మున్న వార్తలు అందిస్తున్న పత్రిక తెలంగాణ పత్రిక అని యావత్తు నియోజకవర్గం ప్రశంసలు అందిస్తున్న చిన్నారిని చితివేసిన కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పత్రిక అండగా ఉంటుందని తెలుస్తుంది.

**పుట్టుడు దుఃఖంలో ఉండి కూడా ప్రజావాణిలో ఫిర్యాదు**

గత మూడు రోజుల నుండి తెలంగాణ పత్రికలో అనేక కథనాలతో ప్రచరించబడుతున్న ప్రభుత్వ అధికారుల్లో చలనం లేనప్పటికీ పట్టు విడని విక్రమార్కుల్లా తెలంగాణ దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేయడం చక చక జరగటం బాధిత కుటుంబానికి కొంత భరోసా ఇచ్చినట్లు ఉందని తెలంగాణ పత్రిక సాహసానికి రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఫిర్యాదు ఇచ్చిన పని చేయదు మరల**
**కొత్త ఫిర్యాదు ఇవ్వండి రక్షకభటులు**

ఈనెల 5వ తారీఖున తమ కుమార్తెకి వ్యాధి నిరోధిక టీకా వేయించటం ఆరో తారీకు మృత్యువాత పడటం తదుపరి దాన సంస్కారాలు జరిపించడం కొంచెం ఆలస్యం అయినప్పటికీ 12వ తారీకు రాతపూర్వకంగా నారదాసు రామకృష్ణ మరియు వరలక్ష్మి దంపతులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ వంటి ఫిర్యాదు పనిచేయదని మరలా కొత్త గా తాము ఫిర్యాదు చేసుకోవాల్సిందని సోమవారం రక్షక బట్టు నిలయంలోని ఓ అధికారి సూచించడంతో ఒక్కసారిగా దంపతులు కంగుతున్నట్లు తెలుస్తుంది నిజానికి తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకునే రక్షణ శాఖ ఈ విధంగా ప్రవర్తించడం దురదృష్టకరంగా ఉందంటూ మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తెలంగాణ పత్రిక రుణపడి ఉంటాము శ్రావక తల్లిదండ్రులు**

తమకు న్యాయం జరగాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినప్పటికీ ఎటువంటి న్యాయం జరగకపోవడంతో తెలంగాణ పత్రిక మీడియాను ఆశ్రయించడం జరిగిందని గత మూడు రోజుల నుండి మంచి కథనాలు ప్రచురించడంతో అధికార యంత్రంలో కదలికల వచ్చాయని సోమవారం నాడు ప్రజావాణిలో ఫిర్యాదు సైతం ఇవ్వటం జరిగిందని దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందించి కిందిస్థాయి అధికారులను ఆదేశించడం జరిగిందని ఇటువంటి విజయానికి తెలంగాణ పత్రిక ఎంతో సహాయం అందించిందని మంచి కథనాలతో ప్రజల మనసులో ముద్రపడే విధంగా తెలంగాణ పత్రిక ఉంటుందని శ్రావిక తల్లిదండ్రులు మరియు నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి17,(తెలంగాణ పత్రిక): సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండల పార్టీ తరఫున తెలంగాణ సాధించిన ఉద్యమనేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి చింత ప్రభాకర్ నాయకత్వం వర్ధిల్లాలని పలువురు మండల కార్యకర్తలు నినాదాలు చేస్తూ నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత ఉద్యమ నేత పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తొలి ముఖ్యమంత్రిగా పదేళ్లు రైతులకు తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారికిఎనలేని సేవలను అందించిన కెసిఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. అలాగే మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సుస్థిరమైన పాలనను అందించాలని ఆకాంక్షించారు తెలంగాణ ప్రజలు కూడా మళ్లీ కేసీఆరే కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య, తాజా మాజీ ఎంపీటీసీలు మాధవరెడ్డి, సుధాకర్, అల్లం లలిత, సంతోశ్ గౌడ్,రాములు, అహ్మద్, తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, నల్లల్ల కుమార్, అశోక్, సళావుద్దీన్, రాములు, శ్రీనివాస్, సిద్దన్న, శేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, డైరెక్టర్ విఠల్ రెడ్డి, అదిపద్దీన్, నాయకులు యాద గౌడ్, అక్షయ్ కుమార్, శివకుమార్, ప్రసాద్ గౌడ్, నాగేష్ కురుమ, శంభు ప్రసాద్, మనోహర్, రమేష్, అంజన్న, రాచన్నస్వామి,చంద్రయ్య, మానేయ, అశోక్, నర్సింలు, చోటు మియా, నబీసాబ్, వీరయ్య, తొంటరాజు, శ్రీరాములు గౌడ్, శ్రీశైలం నరసింహులు, రవి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



### హుజూర్ నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన

## దేవరం అనిత ప్రభాకర్ రెడ్డి

### 13వ వార్డు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం...



సూర్యాపేట జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారం, ఆశీస్సులతో హుజూర్ నగర్ పట్టణం 13వ వార్డుకు చెందిన దేవరం అనిత ప్రభాకర్ రెడ్డి కి మహిళ సభ్యత్వాలు చేయడం ద్వారా హుజూర్ నగర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైనందుకు 13వ వార్డు ఆధ్వర్యంలో పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికకాకబడిన మహిళా అధ్యక్షురాలు దేవరం అనితా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుటకు తెలంగాణ మహిళలు ముఖ్య భూమిక పోషించారని అలాంటి మహిళలను గత ప్రభుత్వాలు పట్టించుపోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల ను ప్రోత్సహించి వారిలో నైపుణ్యల ద్వారా పురుషులతోపాటు దీటుగా లీడర్లుగా మారుస్తున్నారు అలాగే వారికి గతంలో కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యతాలతో ఎన్నిక నిర్వహించడం వలన మహిళలకు ప్రత్యేక గుర్తింపుతో పాటు వంద రూపాయలు కట్టి సభ్యత్వాల్లో పాల్గొన్న మహిళలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వంటి మంచి మంచి స్కీములు ఏర్పాటు చేసిందన్నారు అలాగే ఎన్నడూ లేని విధంగా ఎక్కడ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అలాగే మహిళా ఆత్మీయ భరోసా తో పాటు 6 గ్యారంటీలు మరియు ఇతర స్కీములు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మహిళలందరూ రుణపడి ఉంటారని తెలిపారు ఈ ఎన్నికకు సహకరించిన జాతీయ మహిళ అధ్యక్షురాలు అంకాలమ్మ , రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధారావు కి, అనిత రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్ రవి నాయక్, హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ చైర్మన్ తేజవత్ సైదులు నాయక్, దేవరం ప్రభాకర్ రెడ్డి, బట్టు సోమయ్య, బానోతు వినయ్, చల్లా సైదులు ,ఆవురేనీ మోక్షిత్ ,కొత్త రవి, కొమ్ము మహేష్, బయ్యారపు రవీంద్ర గల్లా నవీన్ ,జాషువా, రవితేజ, కస్తాల యాకోబు, గోపి , తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం సమస్యలను పరిష్కారం చేయండి..!

### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి - ప్రజావాణిలో పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరణ



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): చట్ట ప్రకారం సమస్యలను పరి ష్కారం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి ఎస్పీ సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తు న్నామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.



## రాజా మార్కండేయ సినీ యూనిట్ సంబరాలు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):
శ్రీ జగన్మాతా రేణుక క్రియేషన్ పతాకంపై నిర్మించిన రాజా మార్కండేయ వేట మొదలైంది చిత్ర యూనిట్ సభ్యులు గజ్వేల్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో సోమవారం ఆటపాటలతో గెట్ టుగెదర్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బన్నీశ్వంత్ ప్రొడ్యూసర్స్ సామా శ్రీధర్, వెంకట్ గౌడ్, హీరోయిన్ దేవి, మ్యూజిక్ డైరెక్టర్ మీరావాలి, కో ప్రొడ్యూసర్ గౌరీష్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్ పతాకంపై చిత్రీకరించిన ఫోర్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో రాజా మార్కండేయ వేట మొదలైంది అనే సినిమాను ఎంతో ఇష్టంతో నిర్మించామని, ఈ చిత్రం ఎంతో సందేశాత్మకమైన చిత్రమని, ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుందని, త్వరలో ఈ సినిమాను రిలీజ్ చేసి ప్రేక్షకు ముందుకు తీసుకువస్తామని అన్నారు. మా యొక్క చిత్రాన్ని విజయవంతం చేయాలని ప్రేక్షక మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్స్ సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, కో ప్రొడ్యూసర్ గా గౌరిశెట్టి శ్రీనివాస్,




విలన్ పాత్రదారుడు నాగేష్, హీరోయిన్ దేవి, సామ నరేష్, గౌరిశెట్టి శ్రీనివాస్ ,పూజారి పాత్రలో మెప్పించిన వంగపల్లి అంజయ్య స్వామి, ఫ్రెండ్స్ పాత్రలో నటించిన సామ నికిత, భార్గవి, డైరెక్టర్ బన్నీ యశ్వంత్, మ్యూజిక్ డైరెక్టర్ మీరావలి షేక్, మేకప్ ఆర్టిస్ట్ రమ్యశ్రీ బిట్టు, అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ ధరావత్, టెక్నీషియన్స్ , చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంటింటి ప్రచారం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,ఫిబ్రవరి, 17)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంటిటి ప్రచారంలో భాగంగా బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో బోయినిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్, మరియు విలాసాగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాగరం కనకయ్య, మరియు మహమ్మద్ హుస్సేన్,దయ్యాల రాజశేఖర్, ఫైల్డ అనిల్, మరియు సంపత్ రావు, ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిడాక్టర్ ఊట్కూరి నరేందర్ రెడ్డి లికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విలాసాగర్ గ్రామంలో పట్టబద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది విలాసాగర్ గ్రామంలో పట్టబద్రులు టివిఎన్ఆర్ కి పూర్తి మద్దతు తెలపడం జరిగిందిపోలింగ్ తేది: 27/ 02/ 2025

# ఘనంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక 17 చిన్నంబావి మండల కేంద్రంలోని బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నంబావి మండల మాజీ జెడ్పీటిసి కేశిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం మాట్లాడుతూ ఆనాడు ఆంధ్రా పాలకుల చేతిలో ఆగమయ్యిన తెలంగాణ ను ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగానికి కూడా వెనుకాడకుండా స్వరాష్ట్రాన్ని సాధించినఘనుడు,తెలంగాణజాతిపితకేసీఆర్అనిఅన్నారు..రాష్ట్రంసా ధించాకదేశంలోనేఅతిఅత్యద్భుతపాలనఅందించిందికేసీఆర్అని,2,రై తుబంధు,రైతుభీమామిషన్భగీరథ,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,దళితబం ధు భూ పంపిణీ,కేసీఆర్ కిట్,ఇలా ఎన్నో పథకాలను కేసీఆర్ ప్రజలకు అందించారని అన్నారు.గెలుపోటములు సహజమని,ఆనాడు రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన కేసీఆర్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు విశ్రమించరని,వచ్చే ఎలక్షన్లో కచ్చితంగా మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి,కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాట్లాడారు.నేటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సరిగ్గా అమలు పరచడం లేదని,అర్హులకు ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే వరకు బీఆరెస్ పార్టీ తరపున పోరాటాలు చేస్తామని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో చిన్నంబావి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకను జరుపుకోవడం జరిగింది

ఏటూరునాగారం ఫిబ్రవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా నూతి కృష్ణమూర్తి .తాడూరి రఘు .మాదరి రామయ్య. కుమ్మరి చంద్రబాబు.దొడ్డ కృష్ణ. అల్లి శ్రీను. తురం పద్మ.ఈసం స్వరూప ,బండి లక్ష్మి,వావిలాల పోశయ్య, కొమ్మెర రమేష్ జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ వలస సత్యం,చామర్తి మనోజ్ కుమార్,ఆకుల సాంబయ్య,పల్ల రఘు,మెరుగు వెంకటేశ్వర్లు, వంగాళా వీరన్న,కొప్పుల కృష్ణ, వావిలాల రాంబాబు, గండేపెల్లి నర్సయ్య,రేడియో షాప్ రమేష్గగ్గూరి రాము, వావిలాల ముత్తయ్య,పర్వతాల ఎల్లయ్య, వావిలాల కిషోర్,మంద పెల్లి



చంద్రం,మాదరి రాంబాబు, దేపాక శ్రీరాములు వావిలాల రామ్ నర్సయ్య,ఎంపెల్లి రాజు, దేపాక సాగర్,పాలకుర్తి విజయ్ బట్టు రమేష్ పెంచికల లక్ష్మీనారాయణ మాధరి రాంబాబు లాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెనూ ప్రకారమే పిల్లలకు పౌష్టిక భోజనం అందించాలి సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ లో అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టిక అందించి ,పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని విద్య భోధన అందిస్తూ బాధ్యత గా చూసుకోవాలని అంగన్వాడీ ఆయా లను కోరారు



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 17)జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మరియు హరీష్ రావు గారి పిలుపు మేరకు గౌరవ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి న్యాల్కల్ మండల మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్ మోహియుద్దీన్ మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల బిఆర్ఎస్వీ అధ్యక్షులు రాకేష్మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# కొత్త క్రిమినల్ చట్టాలపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అదనపు ఎస్పీ

ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజూలై 1 నుంచి అమలు కానున్న కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు అదనపు ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కొత్త చట్టాలపై అధికారులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డీఎస్పీ నుంచి కానిస్టేబుల్ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు.



# దామరచెరువులో కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను రామాయంపేట మండలం దామరచెరువులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకొని



ఆయనకు పుట్టినరోజు గిఫ్ట్ గా ఇస్తామని పేర్కొన్నారు.

# భారతీయులకు బేడీలు వేస్తుంటే.. ప్రధాని మోడీకి ట్రంప్ మర్యాదలు అంటారా

**-కుల మతాల పేరిట లబ్ధి పొందుతున్న బీజేపీ**

**-బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేసిన కాంగ్రెస్ పార్టీకి కులం, మతం అంటగడతారా..!?**

**- దేశ ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే రాహుల్ గాంధీ కులం.. మతం..**

**-డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):భారతీయులకు బేడీలు వేసి తన్ని తరిమేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మర్యాదలంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడారు. లక్షలాది రూపాయల అప్పులుచేసి అమెరికా వెళుతున్న యువత, విద్యార్థులపై కొత్త కొత్త ఆంక్షలు విధిస్తూ వేధిస్తున్న ట్రంప్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అమెరికాకు వత్తాసు పలకడం ఆ పార్టీ నైజాన్ని బయటపెడుతోందని ఆక్షేపించారు. కుల గణన చేపట్టి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని కులగణన పూర్తిచేశారని స్పష్టం చేశారు. జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీని, రాహుల్ గాంధీ కులం, మతం పేరిట విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ కులం, మతానికి మద్దతు పలకదని, కుల మతాలకు అతీతంగా దివంగత ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని పేర్కొన్నారు. అదే బాటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. గాంధీల కుటుంబం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీజేపీ నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దేశాన్ని అప్పులపాలు చేసిన బీజేపీ రూ 125 లక్షల కోట్ల అప్పును దేశ ప్రజల నెత్తిన రుద్దినట్లు చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో దేశంలో పేద, మధ్యతరగతి ప్రజల పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో కుల గణనలో పాల్గొనని బిఆర్ఎస్ నేతలు తప్పుల తడకగా ఉందని పేర్కొనడంతో పాటు బీసీలను తప్పుదో పట్టించే విధంగా మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కేసీఆర్ కుటుంబం కోసమే కుల గణన మరోసారి నిర్వహిస్తుండగా, ఇప్పుడు కూడా తమ వివరాలు బయటపడొచ్చనే భయంతో పాల్గొనే అవకాశం కనిపించడం లేదని నర్సారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# వెంకటరావుపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మల్లాపూర్ ఫిబ్రవరి 17 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలోతెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వెంకట్రావుపేట గ్రామం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . మరియు కేక్ కట్ చేసి పూల మొక్కలు నాటడం జరిగింది. కెసిఆర్ అంటే ఒక తెలంగాణ నినాదమని, ప్రత్యేక తెలంగాణ రావడంలో తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడారని, ఎన్నో మంచి మంచి పథకాలు తెలంగాణ ప్రజలకు అందించారని, వారి సేవలను తెలంగాణ ప్రజలు ఇప్పటికి మర్చిపోలేరని, బిఆర్ఎస్ కార్యకర్తలు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాదగిరి నర్సింగరావు మాజీ ఉప సర్పంచ్ కొడిమ్యాల రవి నాయకులు మచ్చర్ల దశ రెడ్డి మీనుగు



చంద్రశేఖర్ ఆరె పెద్దిరెడ్డి తోట శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ ఎండి హైమత్ ఎండి కాసిం సార్ల రాజేశ్వర్ మేడారపు మహేష్ బొండ్ల ప్రవీణ్ చిన్నారెడ్డి ముప్పి స్వామి ఆర్య లింగారెడ్డి కనుమల ఆశాలు పెనుగుల నరేష్ అన్నవు చంద్రయ్య అన్నవు గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మోర్తాడ్ అన్వేష్

మల్లాపూర్ ఫిబ్రవరి 17 2025 (తెలంగాణ పత్రిక) సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం మరియు తెలుగు పెరియార్ జయ గోపాల్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని సంవత్సరాలుగా ఉద్యమాల్లో చురుగ్గా న్యాయమైన పోరాటాల్లో పాల్గొంటు మూఢనమ్మకాలను నిర్మూలించేదుకు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నటువంటి మోర్తాడ్ అన్వేష్ గారిని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ%ద%అధ్యక్షులు వేదాంత్ మౌర్య నియామక పత్రాన్ని అందించడం జరిగింది. మోర్తాడ్ అన్వేష్ లి మాట్లాడుతూ మూఢనమ్మకాలను కలరాస్తు సైన్స్ విధానాన్ని పెంపొందించే దిశగా మరియు విద్యార్థులకు జరుగుతున్న అన్యాయలపైన



వారికి ఉన్నటువంటి సమస్యల పైన ఎంతో కృషి చేయాల్సిన అవసరంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ లి ముందుటుంది అని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రిన్సిపాల్ కాశిం,ప్రజాకవి జయరాజ్,శాస్త్రీయ దృక్పథ విజ్ఞాన దర్శిని రమేష్,నాస్తిక్ రాకేష్,శివ కళ్యాణి,మోహన్,ద్రావిడ విజయ్ వెంకటేష్ ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శంభు దేవాలయంలో ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు....

కొండపాక, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామంలో సోమవారం శ్రీ స్వయంభూ శంభు దేవాలయంలో కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అదేవిధంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల స్థాయి నాయకులు, మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, బైరి రాధా కిషన్ రెడ్డి, బొద్దుల కనకయ్య, ర్యాగల దుర్గయ్య. పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, సీనియరనాయకుడు దోమల ఎల్లం, గోనె శ్రీనివాస్, బిఆర్ఎస్ దుద్దెడ గ్రామ పార్టీ అధ్యక్షుడు



సిలుముల రామ్మోహన్, గుండెల్లి ఆంజనేయులు, అంబటి బాలచందర్ గౌడ్, చిక్కుడు భాను, పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లాపూర్ శ్రీ కనక సోమేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న నిర్మల్ డిఎస్పీ

మల్లాపూర్ ఫిబ్రవరి 17 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండల కేంద్రంలో కొలువుతీరిన శ్రీ కనకసోమేశ్వర ఆలయాన్ని నిర్మల్ డిఎస్పి జయరాం దర్శించుకున్నారు. వీరికి అర్చకులు ప్రత్యేకమైన పూజలు చేసి అర్చన చేయడం జరిగింది. డి.ఎస్.పి మాట్లాడుతూ పల్లె ప్రకృతిలో అందంగా కొండపై కొలువుదీరి భక్తులందరి సేవలు అందుకుంటున్న శ్రీ కనక సోమేశ్వరుని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చుట్టు పచ్చని వాతావరణం లో మధ్యలో కోనేరు గలిగి వచ్చే భక్తులకు కనువిందుగా ఉందని పేర్కొన్నారు. వీరి వెంట పలువురు మండల అధికారులు యువకులు ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ



సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ కనక సోమేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్ ఫిబ్రవరి 17 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలం కేంద్రంలో శివదీక్ష స్వాముల చేత శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ శివరాత్రి ఒకరోజు ముందు నుండి మూడు రోజులపాటు జరిగే అన్ని రకాల కార్యక్రమాల వివరాలను మరియు స్వామివారి కల్యాణోత్సవం మరియు నిత్య అన్నదాన కార్యక్రమము పూర్ణాహుతి వివిధ సామాజిక కార్యక్రమాల వివరాలను మొత్తం కూడా ఇందులో తెలియపరిచామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శివరాత్రి రోజు జరిగే రథోత్సవ కార్యక్రమాలు మరియు పూజల వివరాలను తెలిపారు. మీరు వెంట ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామ



యువకులు శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71 పుట్టినరోజు వేడుకలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 17)ఈరోజు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు సదాశివపేట మండల పార్టీ తరఫున తెలంగాణ సాధించిన ఉద్యమనేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేయడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది కెసిఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి చింత ప్రభాకర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి అని పలువురు మండల కార్యకర్తలు నినాదాలు చేస్తూ నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశార మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత ఉద్యమ నేత పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి ఘనత కేసిఆర్ గారికి దక్కుతుందన్నారు తొలి ముఖ్యమంత్రిగా పదేళ్లు రైతులకు తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎనలేని సేవలను అందించిన గౌరవ



కెసిఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు అలాగే మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సుస్థిరమైన పాలనను అందించాలని ఆకాంక్షించారు తెలంగాణ ప్రజలు కూడా మళ్లీ కేసీఆరే కావాలని కోరుకుంటున్నారన్నారు ఇట్టి కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ, కృష్ణయ్య, తాజా మాజీ ఎంపీటీసీలుమాధవరెడ్డిసుధాకర్,అల్లంలలిత,అహ్మద్,తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి,నరేష్ గౌడ్, నల్లల్ల కుమార్, అశోక్, సళావుద్దీన్, రాములు, శ్రీనివాస్ సిద్దన్న శేఖర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు యాద గౌడ్, అక్షయ్ కుమార్, శివకుమార్, ప్రసాద్ గౌడ్, నాగేష్ కురుమ, శంభు ప్రసాద్, మనోహర్, రమేష్, అంజన్న,రాచన్నస్వామి ,చంద్రయ్య, అశోక్,నర్సింలు,చోటు మియా,నబీసాబ్, వీరయ్య,తొంటరాజు, శ్రీరాములు గౌడ్, శ్రీశైలం, నరసింహులు, రవి గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు

# నెల్లికుదురును సిఐ సర్కిల్ గా చేయాలి..

### -హెూం శాఖ సహాయ మంత్రికి మదన్ వినతి..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 17: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురును సిఐ సర్కిల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మాజీ ఎంపీటీసీ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్లాల్ సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోనికేసముద్రం,ఇనుగుర్తి,నెల్లికుదురులను కలుపుతూపోలీస్ సర్కిల్ గా ప్రకటించాలన్నారు.పోలీస్ అధికారులకు, సిబ్బందికి కేటాయించిన గెస్ట్ హౌస్ లో క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయని, నూతన భవనాలు ఏర్పాటు చేయాలని



కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ హాస్టల్ లను ఆకస్మిక తనిఖీలు





### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లాలోని, గూడూరు మండల కేంద్రంలోని, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహాలను (బాలికలు) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారు చేసి అందించాలన్నారు. విద్యా సంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి, ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వార్డెన్స్, సంబంధిత వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ.. సబ్జెక్టుల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని వారికి సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు. వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ సంగు శ్వేతా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్ర వీరస్వామి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# ఆసిఫాబాద్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి17.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి మొక్కలు నాటి ఘనంగా నిర్వహించిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత , అలుపెరగని సేవకుడు , తెలంగాణ రాష్ట్ర అభవృద్ధి ప్రదాత అని కేసీఅర్ ని అన్నారు , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు మండలంలోని వివిధ గ్రామాల ఆలయాలలో పూజలు నిర్వహించి మొక్కలు నాటారు అనంతరం మాట్లాడుతూ ఆనాడు ఆంధ్రా పాలకుల చేతిలో ఆగమయ్యిన తెలంగాణ ను ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగానికి కూడా వెనుకాడకుండా స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనుడు,తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు రాష్ట్రం సాధించాక దేశంలోనే అతి అత్యద్భుత పాలన అందించారు,రైతుబంధు,రైతు భీమా మిషన్ భగీరథ,కళ్యాణలక్ష్మి,షాదీముభారక్,దళితులకు భూ పంపిణీ,కేసీఆర్ కిట్,ఇలా ఎన్నో పథకాలను కేసీఆర్ ప్రజలకు అందించారని అన్నారు.గెలుపోటములు సహజమని,ఆనాడు రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన కేసీఆర్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు విశ్రమించరని,వచ్చే ఎన్నికలలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి,కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ నేటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సరిగ్గా అమలు పరచడం లేదని,అర్హులకు ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే వరకు బీఆరెస్ పార్టీ తరపున పోరాటాలు చేస్తామని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గోగు లింగం యాదవ్ చిట్టంపల్లి రాజు మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్ మాజీ జెడ్పి కో ఆప్షన్ హైమద్ మాజీ సర్పంచ్ ఈరవేణి శివయ్య నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ చేరాల వెంకట స్వామి గౌడ్ కూర సురేష్ గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి బరిగల అభిలాష్ పిట్ల బాబు ప్రశాంత్ బండ రమేష్ దండవేని మీను సందీప్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆనందం బాల ఎల్లయ్య పిట్ల శ్రీధర్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# పలు ప్రయివేట్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 17దమ్మపేట అశ్వారావుపేట మండలాలలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు ప్రయివేట్ కార్యక్రమాలలో పాల్గొన్నారుముందుగా స్వగ్రామం గండుగులపల్లిలో కొత్తగుళ్ల వాసు మనవరాలి నూతనవస్త్రాలంకరణ వేడుక, జమేదార్ బంజర పంచాయతీ కారంగుంపులో తాటి కృపాకరరావు - నాగమణి దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను దీవించారు, అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామంలో కోలా వెంకన్న - లక్ష్మీ దంపతుల కుమారుడు సాయిగణేష్ - నాగదుర్గాదేవి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు...గండుగులపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు రెడ్యాలపాడు గ్రామంలో ఉడతనేని సాంబశివరావు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# హనుమాన్ దేవాలయం లో ద్వజస్తంభం ప్రతిష్టాపన

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 17)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలో ఈ రోజు హనుమాన్ దేవాలయం లో ద్వజస్థంభం ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహించి ద్వజస్థంబం ప్రతిష్టించారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

**-ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-116 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల, ఫిబ్రవరి17,(తెలంగాణ పత్రిక)ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు.. రెవెన్యూ శాఖకు - 52, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు- 14, జిల్లా సంక్షేమ అధికారి, ఉపాధి కల్పన అధికారికి 6 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేటకు 4, జిల్లా వైద్యాధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీఆర్ డీఓ, విద్యా శాఖకు మూడు చొప్పున, వ్యవసాయ శాఖ, సెస్, ఎస్పీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్లపల్లికి



రెండు చొప్పున, అటవీ శాఖ, ఎస్డిసీ, ఆర్డీఓ, మైన్స్ ఏడీ, ఆర్ సీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, మత్స్య శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎంపీడీవో వీర్నపల్లి, చందుర్తి, వేములవాడ, గంభీరావుపేట బోయినపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం.

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ.**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,**

సిరిసిల్ల , ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారంగ్రీవెన్స్కార్యక్రమంనిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం



అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఘనంగా కెసిఅర్ పుట్టినరోజు వేడుకలు..

దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17బి ఆర్ ఎస్పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎం.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త సంతోష్ పిలుపుతో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా 3మొక్కలను నాటి పేషెంట్లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఅర్ పుట్టినరోజును పండుగల జరుపుకుంటున్నారని.ప్రజల గుండెలో కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నారని...నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ తిరిగి తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని అధిరోహించి తిరిగి మళ్ళీ తెలంగాణ ప్రజలను సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూసేలా ఆ భగవంతుడు ఆశిషులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, సోయం వీరభద్రం,తూత నాగమణి,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు,మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,దారా యుగంధర్,అంకథ ఉమ మహేశ్వరరావు,జలగం వాసు,రావుల శ్రీను,రావూరి వీరయ్య, నాగేంద్ర,బుడే,ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,రాజు బాబు,బలుసు గోపి,యార్లగడ్డ శ్రీనివాస్ రావు,గాజుబోయిన శ్రీనివాసరావు(ఆటో శ్రీను), వల్లెపు నాగేశ్వరావు,బండి ప్రసాద్,అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,కౌలురి నాగయ్య,రాంబాబు,తాళ్ళ వెంకటేశ్వరరావు,కోర్స ఎ ా ం క ్ ట ే ష ్ , బ ా క ్ ర ం వెంకటేశ్వరరావు,శ్రీను,సున్నంనరేంద్ర,నాగరాజు,గణేష్,మనోజ్,నాగేంద్ర,తదితరులు ఉన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల హనుమాన్ దేవాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కీసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో దుష్టపరిపాలన తొలగిపోవాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మల్లొకసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, రాజేందర్ గుప్తా, శ్యామ్ రెడ్డి, మాజీ సర్పంచ్



శ్యామ్, కాట్రియాల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బసవయ్య, శ్రీశైలం రెడ్డి, బిక్షపతి, చందర్ నాయక్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ బిఆర్ఎస్ కార్యాలయంలోఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు..





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మెదక్ బిఅర్ఎస్ కార్యాలయంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఅర్ఎస్ శ్రేణుల ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. కేసీర్ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్య పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని, పునర్ వైభవంతోఉండాలనిదేవుణ్ణిపార్థిస్తున్నామనితెలిపారు.అధికారంకోల్పోయినకసీఆర్మళ్ళీఅధికారంలోకితీసుకురావడానికిప్రజలుసమాయాత్తమవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి కృష్ణారెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, విశ్వం, పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణగౌడ్, లింగారెడ్డి, జుబేర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం చంద్రకళ, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు చింతల నర్సింలు, మోచి కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కండెల సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ , ఫాజిల్, ఇస్మాయిల్, సాప సాయిలు, మేకల సాయిలు, సాప శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్, శ్రీనివాస్, యాదగిరి, నారాయణ, సురేష్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, అమీర్ చాంద్ పాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినము సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ శివారులోని నల్లవాగు కేసరి హనుమాన్ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 రాజన్నసిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ పెంచలయ్య సోమవారం రోజున గంబీరావు పేట సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ కేటాయించిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన వైద్యసేవలు అందించాలని కోరారు వేసవి కాలంలో వడ దెబ్బతో వచ్చు రోగులకు తగిన వైద్యం సకాలంలో అందించాలని తెలిపారు సాధారణ కాన్పులు అయ్యేలా కృషి చేయాలన్నారు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల



వైద్యాదుకారులతో సమన్వయంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరయిన వైద్యం సకాలంలో అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకొని అత్యవసర సమయాల్లో అవసరం అయితే ఆరోగ్యశ్రీ నిధులనుంచి తెప్పించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూపరిండెంట్లు డాక్టర్ సృజన్ శ్రీ వాత్సవ్ ఆర్ఎంఓ సింధుజ తోపాటు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# 5వ రోజు అట్టహాసంగా కొనసాగుతున్న చండీ హెూమం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 17)శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ వేడుకలు షట స్థల బ్రహ్మ108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి సానిధ్యామన అంగరంగ వైభవంగా నిర్వహణ జరుగుతున్నది. శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మహాస్వామి వారికి రుద్రాభిషేకము, తదుపరి మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి త్రిశక్తి స్వరూపిణి చండీ మహాదేవి చండీ హవనం అయిదవరోజు అద్భుతంగా కొనసాగుతుందని అదేవిధంగా చండీ హవన సమయంలో వేద పఠణంతో సుక్షేత్రమంతా ఎంతో పవిత్రతను సాధిస్తున్నట్లు పూజ స్వామీజీ తెలియజేశారు.సకల శక్తి స్వరూపిణి ,దుష్ట సంహారిణి అయినటువంటి చండీ హవనంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు భక్తులు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేశ్వరి, మడివాలయ స్వామి, విజయ్ కుమార్ స్వామి,



ఓంకార్ స్వామి ,బన్నయ్య, ఔసలి సంగమేశ్వర దంపతులు, తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**-బిఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు సోమవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు**

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 17 వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర జన్మదిన వేడుకలు దొంతేబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు జన్మదిన వేడుకలు కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వర్లు ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, మాజీ కౌన్సిలర్ పవిత్ర కుమారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఎంతో పరిపాలన అందించి సంక్షేమ పాలన అందించారని



మరల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ,మాదినేని ప్రసాద్ ,కోల్లి నాగేశ్వరావు,పఠన్ సైద్ ఖాన్, కొల్లి శ్రీనివాస్ రావు ,గోల్లపుడి గోవిందా రావు ,కాంసాని బాబు,అప్పాం సురేష్, కంటేపుడి విజయ్ కంటేపుడి రాజా ,ఇండ్ల బుచ్చలు ,కుక్కల రాజేష్,కారుకోండ బోసు ,విరాబాబు యదవ్, విలసాగరం నరేష్, తదితరులు పాల్గొన్నారు

# వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం..

సత్యవర్ధన్ అనే దళిత వ్యక్తిని కిడ్నాప్ చేశారంటూ వైసీపీ నేత వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రస్తుతం జైల్లో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. ఇదే సమయంలో వంశీ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నానని... జైల్లో తనకు బెడ్ ఇప్పించాలని, ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని, ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని పిటిషన్ లో కోరారు. తనపై కుట్రపూరితంగా, కక్షపూరితంగా కేసు పెట్టారని పేర్కొన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశాననేది తనపై అక్రమంగా పెట్టిన కేసు అని చెప్పారు.

# గజ్వేల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా.




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్) లో ఈనెల 19 వ తేదీన బుధవారం జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాద్ కి చెందిన ఆక్సిస్ బ్యాంక్ లో ఉద్యోగాలకి ఏదైనా డిగ్రీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై, 30 సంవత్సరాలలోపు వయసు ఉన్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఇందులో ఎంపికైన వారికి నెలకి 18,000 పైగా జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డులతో ఈ నెల 19న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల టీఎస్కేసి మెంటర్ జబ్బార్ ను 9396421849 నెంబర్లో సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# మరంపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మఠంపల్లి, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక )తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో అదేవిధంగా పెదవీడులో మాజీ ఎం పి టి సి వెంకట్ రెడ్డి, యాతవాకిళ్ల లో మాజీ సర్పంచ్ కొలహలం లక్ష్మి నరసింహ రాజు కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ జన్మదినం జరుపుకోవడం సంతోషకరమని, వారు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టారని వ్యవసాయం, సంక్షేమం అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, వారి హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం మన తెలంగాణలో ఏ ఒక్క సామాజిక వర్గాన్ని పట్టించుకోకుండా రైతుని, మహిళలని, విద్యార్థులని రైతు కూలీలను పేదవర్గాలని అందర్నీ విస్మరించారని అమలు గాని హామీలు ఇచ్చి గెలిచి నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చక పోగా వికృత చేష్టలు, బూతు పదజాలంతో రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఇస్లావత్ బాలాజీ నాయక్, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొలహలం కృష్ణంరాజు, మాజీ ఎం పి టి సి లు భూక్య నాగు నాయక్, సైదమ్మ, మాజీ సర్పంచులు కే లక్ష్మి నరసింహ రాజు, బేత వెంకటరెడ్డి,దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, టీక్యా నాయక్, పాండు నాయక్, బేత శివారెడ్డి, భద్రంరాజు రామారావు, ఇరిగేల వెంకటరెడ్డి, యువ నాయకులు పరాశరం అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, కంబాల మురళి, హరిచంద్ర నాయక్, రాముడు, కుర్రి కాశయ్య, మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, ఆరల నాగరాజు, కస్తాల మట్టయ్య, ఆరాల వీరస్వామి, బాబు నాయక్, పేరం కొండలు, గుండెపంగు సురేష్, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జడ్జి సమక్షంలో పందెం కోళ్లకు వేలం..

హైదరాబాద్ నగర శివారులోని మెయినాబాద్ లో కోడిపందేలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్ పై పోలీసులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పందెంరాయుళ్లతో పాటు పందెంకోళ్లను పోలీసులు పట్టుకున్నారు. ఫామ్ హౌస్ లో పట్టుకున్న పందెంకోళ్లను ఈరోజు వేలం వేశారు. రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది వేలం నిర్వహించారు. జడ్జి సమక్షంలో పందెంకోళ్ల వేలం జరిగింది. ఉప్పరపల్లి కోర్టు ఆదేశాల మేరకు వేలంపాటను నిర్వహించారు.వేలంపాటలో 16 మంది అడ్వొకేట్లు, 57 మంది పౌరులు పాల్గొన్నారు. ఇటీవల పట్టుబడ్డ పందెంరాయుళ్లు కూడా వేలంలో పాల్గొనడం గమనార్హం. 10 కోళ్లను ఒక స్లాట్ గా చేసి వేలం నిర్వహించారు. 10 కోళ్ల స్లాట్ ను శ్రీనివాస్ అనే వ్యక్తి రూ. 2,50,000కు కొనుగోలు చేశారు. రూ. 50 వేల నుంచి వేలంపాట మొదలయింది. మొత్తం 84 కోళ్లకు వేలంపాట నిర్వహిస్తున్నారు. వేలంపాట ఇంకా కొనసాగుతోంది.

# మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా బాధ్యత..

## -గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. "ములుగు" జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ములుగు ప్రొబిషనరీ ఎస్ఐ సమత, గజ్వేల్ షీటీమ్ బృందం, భరోసా సిబ్బంది సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని అన్నారు. భారతదేశంలో అమలవుతున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డయల్-100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435



హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700906, 040-27852246 ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉదయ భాస్కర్, ఉపాధ్యాయులు, ములుగు ప్రొబిషనరీ ఎస్ఐ సమత, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది సోనీ, వినోద తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి బారీ మెజారిటీతో గెలిపించాలి- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక), 42 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు.సిరిసిల్ల లో కె కన్వెన్షన్ హాల్లో ఈ రోజు మెదక్, నిజామాబాద్ - ఆదిలాబాద్ , కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జరిగిన సిరిసిల్ల నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో 50 మంది కి ఒకరిని ఇంచార్జి గా పెట్టుకుని ఎన్నికల్లో ముందుకెళ్లాలని అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ పదేళ్లలోనే ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన ఇస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ బీ జే పీ తో లోపాయకారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.గ్రామాల్లో ఉన్న పట్టభద్రులకు 50 మందికి ఒకరిని ఇంచార్జి గా పెట్టుకుని ఎన్నికల్లో ముందుకు పోవాలన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందనీ విమర్శించారు.ఆనాడు రాష్ట్రపతి ఎన్నికల్లో ,నల్ల చట్టాల అమలు సమయంలో బిఆర్ఎస్ బీజేపీ కి మద్దతు ఇచ్చారనీ గుర్తు చేసారు.బిఆర్ఎస్ బీజేపీ వ్యవహార శైలి గల్లీలో లొల్లి డిల్లీలో దోస్తీఅన్న విధంగా ఉందనీమొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ వారికి సున్నా సీట్లు రావడం జరిగిందనీ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీ పైనలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పైన ల్ అని అన్నారు.ఎన్నికల రోజు బూతు ఇంచార్జిలు ఇతర ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు వచ్చి ఓటు వేసేలా చూడాలికాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ వివరించాలన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డినీ బారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిబహుమతిగా ఇవ్వాలి..బిఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలహీన పడ్డది కాబట్టి నేడు పోటీలో లేదు..బల్మూరి వెంకట్ ప్రతిపక్షంలో అనేక ఆందోళనలు చేసి ప్రజలను చైతన్యవంతం చేశారుగత ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులపై అనేక అక్రమ కేసులను పెట్టారు.నేడు ప్రజా ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.ఆనాడు కేటీఆర్ సిరిసిల్ల కి వస్తె నేరేళ్లలో ముళ్ళ కంచెలు వేసే వారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు..అన్ని వర్గాల



ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పాటు పడుతుందనీ వివరించారు.ఈ కార్యక్రమంలో నాగలసత్యనారాయణ సంగీతం శ్రీనివాస్ వెలుముల స్వరూప రెడ్డి కాముని వనిత చొప్పదండి ప్రకాష్ మడుపు శ్రీదేవి ఆడపు చంద్రకళ సూర్య దేవరాజ్ మీ ఆయన ప్రసాద్ ఎల్ ఏ లక్ష్మీనారాయణ గోనే ఎల్లప్ప పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి కబ్జానుండి కాపాడి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

## - రోడ్డు బౌండ్రీ కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

కోటగిరి( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17. కోటగిరి మండల కేంద్రంలోని సర్వే నెం.1314 లోగల15.30 ఎకరాలు, సర్వే నెం. 1302/1/4/3/3 లో గల 65.02 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు వెంటనే గుర్తించి ఆ భూములకు హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,కోటగిరి మండల కేంద్రంలోని విజయ డైరీ ఎదుట రోడ్డుకు అటువైపు రోడ్డు బౌండ్రిని ఆక్రమించి ఓ వర్గం వారు చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోటగిరి గ్రామ పెద్దలు యువకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కోటగిరి తహసీల్దార్ కు అక్రమ నిర్మాణాలు ఆపి ప్రభుత్వ స్థలాలకు హద్దులు నిర్ణయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాపు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు స్థానికంగా ఉండరని గ్రహించి కొందరు ముస్లింలు రోడ్డు బౌండరీని




ఆక్రమించి అది ఖబ్రాస్తాన్ స్థలం అని అందులో షెటర్లు నిర్మించేందుకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖబ్రాస్తాన్ స్థలం పేరుతో సర్వే నెంబర్ 1302,1314 లో గల దాదాపు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎలాంటి పత్రాలు లేకున్నా ఆక్రమించి ప్రహరీ గోడను నిర్మించినా అధికారులు పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. కోటగిరి లోని హిందూ సమాజం ఇకనైనా మేల్కొనకపోతే ప్రభుత్వ స్థలాలు మిగలవని ఇప్పటికే సర్వేనెంబర్ 1302 లోని 65 ఎకరాల భూమిలో చాలామంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని తమ స్థలంగా చెబుతూ ఇష్టారించిన అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఓవర్గం నాయకులపై అధికారులు చర్యలు తీసుకోకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేయడానికైనా హిందూ సమాజం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వెంటనే తహసిల్దార్ ఆధ్వర్యంలో 1302, 1314 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు,బందులు ప్రకటిస్తామని ఎంతటి ఉద్యమానికైనా వెనకాడ బోమని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లెల మోహన్ రావు, ఏముల నవీన్, పంది ముక్కుల సతీష్, పత్తి సతీష్,యార్లగడ్డ రవి, దయానంద్,కన్నం శ్రీను ,వడ్ల శ్యామ్, మామిడి శ్రీనివాస్, డాన్ రాజు, హస్కుల విజయ్, మామిడి సాయి ప్రసాద్, రమణ,బర్ల మధు, తోట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 22 శనివారం నుంచి కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## -కందులు కొనుగోలు కేంద్రాలపై రేపు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

## -కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 22 శనివారం నుంచి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1129 ఎకరాలలో కందుల సాగు జరిగిందని, మొత్తం 6 వేల 211 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అన్నారు.ఐకెపి కేంద్రాల ద్వారా గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట, చందుర్తి మండలాల్లో ఐకెపి కేంద్రాల మిగిలిన చోట్ల పి.ఏ.సి.ఎస్. కేంద్రాల ద్వారా కందుల కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులు నిర్ణయించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కందుల కొనుగోలుకు అవసరమైన చర్యలు



చేపట్టాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల నుంచి సమీప గోడౌన్లకు కందుల తరలింపు కోసం రవాణా కొరకు టెండర్ ల ద్వారా అవసరమైన వాహనాలు అందుబాటులోకి పెట్టాలని, కందుల కొనుగోలుకు అవసరమైన గన్నీ బ్యాగులు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు, టార్ఫాలిన్ లు, ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలో చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కందులు కొనుగోలుకు సంబంధించి కనీసం మద్దతు ధర, పంట నాణ్యత పరిశీలన,12 తేమ శాతం , ఇతర నాణ్యత ప్రమాణాలపై అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమం రేపటి నుంచి అందించాలని, ఫిబ్రవరి 22 శనివారం నుంచి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. తేమ 12 శాతం లోపు ఉన్న కందులకు రూ 7550/- మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని, కందుల పంట సంబంధించి అవసరమైన నాణ్యత ప్రమాణాలను రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెఫెడ్ అధికారి హబీబ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, డి ఆర్ డి ఓ శేషాద్రి, డి సి ఓ రామకృష్ణ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంచలన పథకాల సాధకుడు కేసీఆర్...

## -అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేటలోని రుస్తుంఆర్ట్ గ్యాలరీ లో "తెలంగాణ జాతిపిత కేసీఆర్" క్యాన్వాస్ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం నేడు అవిష్కరించిరి. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పుట్టుకే తెలంగాణ రాష్ట్ర సంచలన చరిత్ర. అనచబడ్డ భూమిలోనే ఉప్పెనలా ఎగిసిపడ్డ తెలంగాణ రాష్ట్ర సాధన ఉధ్యమ అధినేత తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్ర జాతిపితగా సుస్థిర పాలన కొనసాగిందన్నారు. నిరుద్యోగ సమస్యలను ఉద్యోగ విమర్శలను అధిగమిస్తూ ఐకమత్యంతో ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తూ రైతు బిడ్డగా, రైతు బంధువుగా, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, శిశుసంరక్షా కేసీఆర్ కిట్టు, కంటివేలుగు, నీటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం గావిస్తూ పాడిపంటలతో బంగారు తెలంగాణకు బాటలువేస్తూ జాతీయ రాజకీయాల్లో అవినీతిపై విరుచుకపడుతూ మంచివైపు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ కు హ్యూమానిటి పెయింటర్




రుస్తుం కలర్ఫుల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్యచిత్రకారుడు నహీంరుస్తుం అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, సాధిక్ మహ్మద్, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కే సి ఆర్ కావాలంటున్న ప్రజలు





## -టిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 187ముఖ్యమంత్రిగా మళ్లీ కేసిఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద బాణాసంచా కాల్చి,మిఠాయి పంపిణీ చేసి, కేక్ కట్ చేసి ఆసుపత్రులలో పండ్లు పంపిణీ చేశారు,అలాగే మొక్కలు నాటి కెసిఆర్ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ,రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి,మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందెల భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మర్ల నాగరాజు,గోపగాని యాదగిరి గౌడ్,మడోత్ లక్ష్మణ్ నాయక్,బిల్లకుదురు రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షులు బోగ హరినాథ్, రాము నాయక్, సందెల వెంకటేశం, అంకతి సుదర్శన్,ఆకిరెడ్డి నరసింహులు,అంకతి రాజేశ్వర్,తాజా మాజీ నరసాపురం సర్పంచి నాగిర్తి గోపి,యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బోంగోని ఉప్పలయ్య,చింతల దాసు,కూతురు లింగం,సగ్గు బాలరాజు,ఉల్లి రమేష్,ఎర్ర ఉపేందర్,ముదిరాజు సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి,యాదాద్రి భువనగిరి జిల్లా బుడిగ జంగాల అధ్యక్షులు చింతల రాజు,నీల బాలకిషన్,కుంభ కర్ణాకర్,జానకి ం ా వ ు ు ల ు , లచ్చునాయక్,మోత్కుపల్లిబాలకృష్ణ,కాకలచిన్నఉపేందర్,గొల్లరాజయ్య ,కూర ఉప్పలయ్య,తాడూరు రవి,భూపతి బాలకిషన్,భూపతి బాలరాజు,ముఖ్య కార్యకర్తలు నాయకులు,ప్రజలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.రాజపేటలో ప్రదర్శన నిర్వహించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





## -ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు బ్రెడ్ పంపిణి
## -ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ, భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా భువనగిరి పట్టణ యువజన విభాగం నాయకులు సయ్యద్ ఆమెర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది.అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల,శేఖర్ రెడ్డి మాట్లాడుతు, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవించే రోగులకు కెసిఆర్ ముఖ్యమంత్రి గా,ఉన్నప్పుడు బాలింతలకు,కెసిఆర్ కిట్ ఇచ్చేవారని,ఆసుపత్రి లో బాలింత లు చెబుతున్నారని గుర్తు చేసారు.అదే విధంగా కాంగ్రెస్,పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయడం లో విఫలమయ్యారని ఎద్దేవా చేసారు.అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా కోరుకున్నారు.రాబోయే రోజుల్లో మళ్ళీ అధికారం బి ఆర్ ఎస్ దే అని జ్యోత్సం చెప్పారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి.మాజీ గ్రంధాలయం చైర్మన్ జడల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనే యులు,రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్,మాజీ వైస్ చైర్మన్చింతలకిష్టయ్యమండల,అధ్యక్షులు జనగాం పాండు కార్యదర్శి ఓం ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు ఖాజా అజీమోద్దీన్,నాయకులు కుశంగుల రాజు తుమ్మల పాండు,తాడేం రాజశేఖర్,తాడూరి బిక్షపతి,అతికం లక్ష్మీ నారాయణ,ఎడ్ల సత్తిరెడ్డి,రైకల శ్రీనివాస్,సందెల సుధాకర్,మధు సూధన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, సుభాష్ మైనారిటీనాయకులు ఎండీ ఇస్మాయిల్,ఎండీ రహీం సూరజ్,ఎండీ అంజద్,ఎండీ

# ఆపదలోఉన్న నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):కేసీఆర్ జన్మదినం సందర్భంగా తండ్రిని కోల్పోయిన చిన్నారులకు 72వేల రూపాయల పోస్టల్ డిపాజిట్లను మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అందజేశారు. గజ్వేల్ మండలం గిరిపల్లికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. రవీందర్ కు భార్య అనిత ఆరు సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత (6), లౌక్యశ్రీ (4), రిశిక (2) ఉన్నారు. రెండు నెలల క్రితం రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది. దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల పిలుపు మేరకు సామజిక సేవా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి 24వేల రూపాయల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను సోమవారం చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అనేక త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు, ఉండకూడదని వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు కేసీఆర్ తీవ్రంగా కృషి చేసి రైతుకు అండగా నిలిచాడని, కానీ నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఈ సంవత్సర కాలంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అవుతుందని రాబోయే రోజుల్లో తిరిగి కేసీఆర్ నిర్లక్ష్యానికి గురవుతున్న అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపే విధంగా ఆయనకు భగవంతుడు అన్ని రకాల శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాధించాలని కోరారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి సహృదయంతో ఆదుకున్న కేసీఆర్ కు, మాదాసు శ్రీనివాస్ కు రవీందర్ భార్య అనిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జఖి, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, ఊడేం కృష్ణారెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణాగౌడ్, మద్ది రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు స్వామి, రమేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, విష్ణురెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ కో అప్షన్లు, పాక్స్ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్ నియోజక వర్గం ప్రతినిధి. ఫిబ్రవరి 17 తెలంగాణా పత్రిక. తెలంగాణ ప్రదాత,ఉద్యమ నాయకుడు,తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, రైతు భాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 71 వ జన్మదిన వేడుకలు వాంకిడి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసి అజేయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అయూబ్ ,పార్టీ యువజన అధ్యక్షులు ఎంగలి. రాకేష్ కుమార్ ,మాజీ ఎంపిటిసి సభ్యులు, వినోద్ , ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్,రియాజ్, అజ్మ, యువనాయకులు సంతోష్,



# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన రాయికల్ విజ్ డమ్ విద్యార్థులు

జగిత్యాల ఫిబ్రవరి 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి) : రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో స్పార్కింగ్ విభాగంలో రాయికల్ పట్టణానికి చెందిన విస్డమ్ హై స్కూల్ విద్యార్థులు పడకంటి జాహ్నవి, కండ్లపల్లి శశాంక్, కండ్లపల్లి సుశాంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వీరితోపాటు దినేష్ సాహిత్య గోల్డ్ మెడల్ లాస్య ప్రియ సిల్వర్ మెడలో సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ ప్రవీణ్ లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.



# కులగణన సర్వే చర్చను దారి మళ్లించేందుకే మోదీ బీసీ అవునా కాదా చర్చ తెరపైకి..!

## - ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత కవిత

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక):కులగణన సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవపట్టించడానికి మోదీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, మోదీ బీసీ అయితేంది కాకపోతేందని రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేందని, 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు నరకం చూస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కళాకారులతో కలిసి డప్పువాయిస్తూ సందడి చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సుదర్శన యాగం, ఆయుష్మ హోమంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని, ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని, వీళ్లు వాళ్లను, వాళ్లు వీళ్లను తిడుతూ వాళ్లిద్దరు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని, బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే మా డిమాండ్ అని అన్నారు. తెలంగాణ



చాలా రాజకీయ కుట్రలు చూసిందని ఆ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవవని, బీసీ కుల గననను పక్కదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి మోడీ బీసీ అనే మాటకు తెర లేపారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఏ కార్యక్రమంలో అయిన ముఖ్యమంత్రి వంకర టింకర మాటలు చెప్పి ఆగం చేసుడే తప్ప దేనికి పరిష్కారం చూపించే పాపానపోలేదని అన్నారు. మోడీది, రాహుల్ గాంధీ దీ ఏ కులము అయితే మాకేంటని, మేము అడిగేది ఒకటే ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణనన మొదలై రెండో రోజు గడుస్తున్న ప్రజలలో వెళ్లేందుకు అడ్వర్ట్ టైస్ ఎందుకు చేయడం లేదన్నారు. ప్రభుత్వం కుల గణనను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# బీఆర్ఎస్ చెక్కుల పంపిణీ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 రాయికోడ్ .సోమవారం రోజు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాయికోడ్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మంగలి విఠల్ కుటుంబానికి రాయికోడ్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, మల్లేశ్ కురుమ,5000/-రూపాయల చెక్కును,మైనార్టీ మండల నాయకుడు మహబూబ్ పటేల్ 5000/- నగదు అందించడం జరిగింది.ఈ కార్య క్రమంలో బీఆర్యస్ బిసి సెల్ మండల అధ్యక్షులు, యం.అంజయ్య తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కాశీ బస్వరాజ్ పాటిల్, మండల యువ నాయకులు మల్లు పటేల్,దత్తు పటేల్, దిగంబర్,బూతి నాగేశ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేశ్,గ్రామ పెద్ద పండరినాత్ పటేల్ , తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

జగిత్యాల ఫిబ్రవరి 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్, ప్రవాసీలు, కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- రూపాయలు మృతుని కుటుంబానికి నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్, మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇసుక వేలం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 17:– ఇటీవలి నిర్మల్ గ్రామీణ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో అక్రమంగా పట్టుబడ్డ 35 ట్రాక్టర్ల ఇసుక వేలంపాటను సోమవారం మంజులాపూర్ సమీపంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు. కాగా 64,700 రూపాయలకు ఇసుకను వేలం పాటలో షేక్ ముబీన్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో నిర్మల్ గ్రామీణ మండలం తహసీల్దార్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, నిర్మల్ గ్రామీణ ఎస్సై లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ విద్యార్థుల కుంగ్ ఫు విజయం రాష్ట్రానికి గర్వకారణం



తెలంగాణ పత్రిక ,/షాద్ నగర్ 24వ నేషనల్ కరాటే అండ్ కుంగ్ ఫు ఓపెన్ ఛాంపియన్‌షిప్ – 2025 పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికేట్లు, కప్‌లు గెలుచుకున్నారు.ఈ పోటీల్లో పృథ్వీ అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు.అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.కుంగ్ ఫు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సమాజానికి ఎంతో అవసరం,చిన్న పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆత్మరక్షణ కీలకంఆడపిల్లలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శరీర ధృడత్వం, మేధస్సు తీక్షణత పెరుగుతుంది"ప్రతి ఒక్కరూ స్వీయరక్షణ విద్యలను అభ్యసించాలని సూచించారు."షాద్‌నగర్‌కు అంతర్జాతీయ గుర్తింపు:ఈ విజయంతో షాద్‌నగర్ మరోసారి క్రీడా రంగంలో తమ స్థాయిని చాటుకుంది. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేయాలని మాస్టర్స్ ఆకాంక్షించారూ.

# ఎంపీ అరవింద్ ధర్మపురి ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 : నిజామాబాద్ పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా ఇందూరు నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త,బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ , బీజేపీ నాయకులు మఠం పవన్, బట్టికిరి ఆనంద్,పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17. కోటగిరి మండల కేంద్రంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు71వ.జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆశ్రమంలోని చిన్నారులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎత్తోండ మాజీ ఎంపీటీసీ ఫరూక్ మాట్లాడుతూ... ఎల్లవేళలా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనసా రా కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఆశ్రమ ఆవరణలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. సుధాం నవీన్ సమీర్ సాయిలు రాజు శంకర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ బాధితుల సమస్యలను పరిశీలన

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 17:ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళు చేతిలో మోసపోయిన నలుగురు బాధితులు నేరుగా పిర్యాదు ఆరుగురు బాధితులు ఫోన్ కాల్ ద్వారా వారి సమస్యలు తెలియజేయడం జరిగింది.ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930 గాని,https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

# ఎలిగేడు మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు.

## కార్యకర్తల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన - సంక్షేమ నిధి



ఎలిగేడు, ఫిబ్రవరి17, (తెలంగాణ పత్రిక) – తెలంగాణ జాతిపిత, టిఆర్ఎస్ పార్టీ అధినేత, కెసిఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల టిఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సమక్షంలో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మోహన్ రావు బైరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అలాగే పెద్దపెల్లి నియోజకవర్గ ఇన్చార్జి అయిన దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మా అధినేత కేసిఆర్ గారి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినామని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నతమైన వ్యక్తి అని తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలలో బంగారు తెలంగాణ చేసిన వ్యక్తి కెసిఆర్ మేము గౌరవంగా చెప్పుకుంటున్నాం. సామాజిక సేవ చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు మా ఎలిగేడు మండల నాయకులు కార్యకర్తలు అందరం కలిసి, కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంక్షేమ నిధి నుండి ఏ కార్యకర్తకైనా నష్టం జరిగిన ఏమైనా జరిగినా ఈ సంక్షేమ నిధి నుండి ఖర్చు చేయడం జరుగుతుందని, కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఆలోచిస్తుందని , తెలంగాణ తొలి సీఎం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గుర్తు చేసుకున్నారు. పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచులు రాచర్ల కొండయ్య, కుమార్, టిఆర్ఎస్ నాయకులు బద్ధం తిరుపతిరెడ్డి, గోల లక్ష్మణ్, బాపయ్య, న్యాతరి పోచాలు, బాసంపెల్లి వినోద్, బసంపల్లి రాజేష్, బంగ్లా శీను, నరేష్, కనకయ్య, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 17:మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వృక్షార్చన లో భాగంగా మూడు మొక్కలను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి ధనావత్ చిట్టిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

## -ప్రజావాణికి (64) ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):-ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ %-% 41,ఇతర శాఖలకు %-% 23,మొత్తం 64 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారువేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు.లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు.ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు,వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో గ్రౌండింగ్ అయిన పనులు పెండింగులో ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ యుపిఎస్ స్కూల్ బిల్డింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్ కు వినతి :భూపతి శ్రీను వాసరావు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)మా తండ్రిగారైన భూపతి అప్పారావు జీవిత కాలములో విద్య, స్థాపన, మండల వనరుల కేంద్రం,పతకం లో భాగంగ ఎంపి యుపిఎస్-రావికంపాడు లో అసంపూర్తిగా గల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి అదనపు గదులు నిర్మించినారు. అట్టి నిర్మాణం పూర్తి అయినప్పటికి ఇప్పటివరకు సదరు బిల్లుకు సబంధించిన రు.1,35,000/-(అక్షరాల ఒక లక్షా ముప్పై అయిదు వేల రూపాయలు) లు రావలసి యున్నది. కాని ఇప్పటివరకు బిల్లు రాలేదు.ఈ డబ్బులు .1,35,000/- అప్పుచేసి సదరు స్కూలు యొక్క 4వ తరగతి అదనపు గదులు నిర్మించియున్నాడు. పూర్తి చేసిన కొన్ని రోజులకు మా తండ్రి మరణించినారు. సదరు అప్పుగా తెచ్చిన డబ్బులకు వడ్డీలకు వడ్డీలు కడుతూ నేను, నా కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నాము. అప్పులవాల్లు మా కుటుంబాన్ని నిలదీస్తున్నారు. నేను, నా భార్య, నా కూతురు ఈ అప్పుల వలన మానసికంగా కృంగిపోవుదున్నాము. ఇంట్లో వుండే పరిస్థితిలేదు. దీని వల్ల మా అమ్మ కి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నది. ఈ పై విషయము గురించి అధికారులకు దరఖాస్తు పెడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు కావున దయగల తమరు నా పరిస్థితిని అర్ధంచేసుకొని మా నాన్న ద్వారా మాకు రావలసిన విద్య, స్థాపన, మండల వనరుల కేంద్రం, పదకం ద్వారా నిర్మించిన అదనపు తరగతిగదులకు సంబందించి డబ్బులు మంజూరు చేసి ఇప్పించి మా కుటుంబాన్ని అదకోగలరని భూపతి శ్రీనివాసరావు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

# జడ్పి మాజీ చైర్‌పర్సన్ గృహప్రవేశంలో పాల్గొన్న తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :గద్వాల్, ఫిబ్రవరి 17:జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రత్యేకంగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "ఇంటి నిర్మాణం అనేది ఒక్క వ్యక్తికి మాత్రమే కాదు, కుటుంబ సమస్తికి ఒక మధురమైన అనుభూతి. నూతన గృహంలో శాంతి, సంతోషం సదా నెలకొనాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, స్థానిక పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 17:– సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాగ్రి భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుతున్న సామాగ్రి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఊరుకొండ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరు కొండ మండలం లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఊరుకొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధ్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవా లయంలో కెసిఆర్ పేరు మీద అర్చన అభిషేకం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అలాగే ఆలయ ప్రాంగణంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా కేసిఆర్ పేరు మీద గుడి ఆవరణలో వృద్ధులకు పండ్ల పంపిణీ అలాగే మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం ఊరకొండ గేటు దగ్గర కెసిఆర్ బర్డే సందర్భంగా టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం చాపలబండ గ్రామం ఇటీవల మరణించిన కీ"శే"ల్యాదల్ల సుమలత కుటుంబాన్ని పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000/ – రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అజ్మీర దంజ్యా నాయక్ ,నర్సంపేట బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,క్లస్టర్ ఇంచార్జ్ ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి .. గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లాటి ప్రభు నాయకులు రాగం కట్టయ్య,ఆరె కరుణాకర్ రెడ్డి,బొగ్గుల దేవేందర్,బోనగిరి రాజు,ఇటికాల రాజేశ్వరరావు., యాదగిరి,మంద అజయ్,భూక్య గోపి ,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా



తొగుట, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):తొగుట మండలం బండారుపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా అక్షయ, ఉపాధ్యాయులుగా రష్మిత, స్పందన, ప్రనీత్, సాయి హర్షిత్, విశ్వానంద్, అభిమన్యు, కిరణ్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయలు రవీందర్ రెడ్డి, హనుమంతు, రామచంద్రా రెడ్డి, ఆరాధన, పుష్పలత పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 మాజీసీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నీతూ కిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, సూదం రవిచందర్, సిర్ప రాజు, దండు శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా దురాజ్ పల్లి లింగమంతుల పెద్దగట్టు జాతర



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 17:సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతర మహోత్సవాలు ముఖ్యఅతిథిగా నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లప్ప, ఎల్లమ్మ పండుగలలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే

ఊరుకొండ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మాదారం గ్రామంలో శ్రీ మల్లప్ప మరియు ఎల్లమ్మ పండుగను ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పండుగకు ముఖ్యఅతిథిగా జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ పండుగకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి రావడానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కే. సి. ఆర్ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 17:- మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రేవర్ ఆదేశానుసారం బాసర మండల కేంద్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కెసిఆర్ కి ఆయురారోగ్యాలతో పాటు బలమైన శక్తిని ఇచ్చి రాబోయే కాలంలో తెలంగాణను మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా అనుగ్రహం ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించామని బాసర మండల బి.ఆర్.ఎస్. నాయకులు తెలిపారు. బాసరలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## మహా కుంభాభిషేక సంప్రోక్షణ

# మహోత్సవములను వైభవంగా నిర్వహించాలి

### దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 17) ఈ నెల 19 నుండి 23 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములను అత్యంత వైభవంగా నిర్వహించాలని, పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్,జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆలయ ఈ.ఓ భాస్కరరావు,ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమీషనర్ మా ట్లాడుతూ..ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు నిర్వహించే స్వామివారి బంగా రు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు కేటా యించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వి ఐ పి లను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ,ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని,ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి,క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్,తాగునీటి సదుపాయాలు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు,ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని,మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు,రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారికే డింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు జరిగే మహోత్సవాన్ని భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈ ఓ శోభారాణి,భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి,ఏ సి పి రమేష్,మండల తహసీల్దార్ లు , ఎంపీడీవో లు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగడికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేత



యాచారం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీలో అంగడి స్థలం సంత కోసం సర్వే నెంబర్ 640లో మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,అలాగే మాల్ మార్కెట్లో నీటి సంపు,వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం మాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కలెక్టర్ కి లెటర్ రాయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో లిక్కి రాజిరెడ్డి,గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పడకంటి కవితా శేఖర్ గౌడ్,చిన్నోళ్ల పద్మజాంగిర్,గుడుగుంట్ల రమేష్,మాస బాలరాజ్,గిరి గాలయ్య,విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు డేరంగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### పదవ తరగతి పరీక్షల్లో మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశాలు






నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 17:- సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.సి పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులకు, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య, పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను పాఠశాలల వారిగా కలెక్టర్ ఆయా ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17 :రాజాపేట మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల,కళాశాలలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ఆద్వర్యం లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. టీచర్స్ సమస్యల్ని పరిష్కరించడానికి పోరాటం చేసే వక్తి. దేశం లోని మధ్యతరగతి, బడుగు వర్గాల గురించి ఆలోచన చేసే పార్టీ బీజేపీ అని పన్నెండు లక్షల వరకూ పన్ను రాయితీ కలిపించి పెదవర్గాలను అదుకున్నది మోడీ అని బీజేపీ జిల్లాఅధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు, కస్తూరి మధురిచంద్ర, మండలమహిళా అధ్యక్షురాలు బూరుగు మౌనిక బురుగు రాణి, కాయితి బాల్ రెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్,జెన్నసిద్దులు,చిగుళ్ళ బీరప్ప,అంకతి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు..






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 17): కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో కేక్ కటింగ్ , హరితహారం మొక్కలు నాటిన MLC, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు & కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, %మీాజ% తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు గార్లతో కలిసి పార్టీ కార్యాలయం ఆవరణంలో హరితహారం మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులతో కేక్ కటింగ్ నిర్వహించి, లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ... కెసిఆర్ గారికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తాళ్లూరి జీవన్ కుమార్, ఉప్పల వెంకట రమణ, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు తోట వీరభద్రం, శీలంశెట్టి వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మరియు నాయకులు సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, పుబ్బలపల్లి నిరోష, సద్దాం షేక్, కృష్ణ ప్రసాద్, మహర్షి, బంక మల్లయ్య, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, బురాన్, ఆసిఫ్ అహ్మద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ లో అంతరాయం

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 మంగళవారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 33/11 కెవి వినాయక్ నగర్ లో ఒకటవ ఫీడర్ విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని ఏ డి ఈ 3 పి. వీరేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మా నగర్ రోడ్ నెం. 1, హనుమాన్ నగర్,యాదగిరి బాగ్, త్రిమూర్తి వెనకాల, కోటగల్లి, జండా గల్లి, నకాష్ గల్లి, సాదుల్లా దర్గా, ఆర్య సమాజ్ రోడ్, సిర్నాపల్లి గడి, బజార్ ధోబి ఘాట్, గోసంగి కాలనీ శివాలయము మరియు తెలంగాణ తల్లి స్టాచు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కావున వినియోగదారులు విద్యుత్ శాఖ తో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 17:పజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా గత రెండు వారాలుగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం ప్రారంభం కాగా 25 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కాగా జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనుల మంజూరి, పనుల గ్రౌండింగ్, పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం లేని చోట పనులు మంజూరైనట్లైతే వెంటనే వాటిని రద్దు చేయాలని, పనులు మొదలు పెట్టన చోట మొదలు పెట్టాలని, పనులలో పురోగతి రావాలని ఆమె సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ప్రత్యేకంగా పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఎప్పటిలాగే ఈ సోమవారం వ్యక్తిగత సమస్యలు, భూములకు సంబంధించిన విషయాలపై ఎక్కువ ఫిర్యాదులు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి పంజాల శ్రీనివాస్ గౌడ్, అక్బర్ పేట మాజీ సర్పంచ్ బుచ్చయ్య, మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, చిట్టాపూర్ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య, బోయ శ్రీనివాస్, పాపని సురేష్, వడ్ల ప్రభాకర్, అయితం శ్రీనివాస్, ఎర్రోళ్ల రాజు, రాజేశ్వర్, నందాల కిషన్, జిడిపల్లి సురేష్ కిషన్, ప్రభాకర్ రావు, పర్శరాములు, చిరంజీవి, పంజా జయరాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ పశుపతినాథ్ ఆలయ శివాలయ ఉత్సవాళ్లకి ఆహ్వానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 17:- ఈ నెల 25 నుండి 27 వరకు ముధోల్ మండల కేంద్రంలోని పశుపతినాథ్ ఆలయ మహాశివరాత్రి జాతర ఉత్సవాలకి రావాలని కోరుతూ ముధోల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్ నూ ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ, విట్టల్ రెడ్డి, జె. వెంకటేష్, టి, దశరథ్, నాగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా తెలంగాణ తొలి సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు



మఠంపల్లి: ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం రఘునాథ పాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా కూలీలు సోమవారం పంట పొలాల్లో కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . వినూత్నంగా పంట పొలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మహిళలు తెలిపారు.

## శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో కుప్పకూలిన భక్తుడు....



వేములవాడ, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి సోమవారం వచ్చిన ఓ భక్తుడికి ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా కుప్పకూలాడు. దీంతో స్థానికులు, కుటుంబ సభ్యులు కలిసి హుటాహుటిన అతడిని చికిత్స కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. అయితే ఇటీవల మహా శివరాత్రి జాతరకు సంబంధించిన నిర్వహించిన సమన్వయ సమావేశంలో అధికారులు ఈ విషయం ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

## అఖిలభారత జూన అక్కడ పీఠాధిపతులు శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 అఖిలభారత జూన అక్కడ పీఠాధిపతులు శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ అప్పగారికి శ్రీ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజు గారిని ఒక్క వెయ్యి ఎనిమిది జూనా అక్కడకు మహామండలేశ్వరగా నిర్ణయించినందున శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యాం రావు సన్మానించడం జరిగినది



# తన సేవలు ఎన్నటికీ నిత్య నూతనమే!

- వికలాంగుల కొరకు విసుగులేని పోరాటం - తన సేవలకు మరెవరు సాటిరారని అంటున్న ప్రజానీకం. -మహర్షి స్వచ్ఛంద సంస్థ పేరుతో సేవలు మరింత విస్తృతం.





పినపాక, పిబ్రవరి 17(తెలంగాణ పత్రిక )పత్రికలు, ప్రజా సంఘాలు తన సేవకు ఇచ్చిన పేరును తన స్వచ్ఛంద సంస్థగా మార్చుకొని వికలాంగుల కొరకు తన నిస్వార్థ సేవలను అందిస్తున్నాడు పినపాక మండలానికి చెందిన తోలెం శ్రీనివాసరావు . గత దశాబ్ద కాలం నుండి నిరుపేదలై కుటుంబానికి భారంగా, వికలాంగ స్థితిలో ఉన్న ఎందరో అభాగ్యులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంప్రదించి, వారిని ఆదుకుంటున్నాడు. ఏదో చిన్న సహాయం చేసి డబ్బాలు కొట్టుకునే ఈ రోజుల్లో, నిరంతరం అభాగ్యులకే తన సేవను అందిస్తున్నాడు శ్రీనివాసరావు. ఇటీవల కాలంలో తన సేవలను మరింత అంకిత భావంతో తన మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నాడు మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు కృత్రిమ కాళ్లు అమర్చడం, శస్త్ర చికిత్సలు చేయించడం తమ విధి నిర్వహణలో భాగమై ఉంది. దీనిలో భాగంగా విజయవడకు చెందిన శ్రీనివాసరావు- కస్తూరి దంపతుల సహకారంతో విజయవాడలోని వికలాంగుల పునరావాస కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన సోంబోయిన పిచ్చయ్యకు ప్రమాదవశాత్తు ఆరు నెలల క్రితం కోల్పోయిన రెండు కాళ్ళకు కృత్రిమ కాలు అమర్చడం జరిగినది. నిన్నటి వరకు వికలాంగులుగా ఉండి కుటుంబానికి భారంగా ఉన్న పిచ్చయ్య, నేటి నుండి సాధారణ వ్యక్తిగా మారడంతో పిచ్చయ్య కుటుంబ సభ్యులు తోలెం శ్రీనివాసరావు చేసిన సహాయానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, తను చేసిన ఈ సహాయాన్ని ఎన్నటికీ మరచిపోలేమని తెలియజేశారు. స్వచ్ఛందంగా మహర్షి సంస్థను స్థాపించిన శ్రీనివాసరావు వ్యక్తిత్వాన్ని పలువురు కొనియాడుతున్నారు.

# నర్సరీలలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక నల్లగొండ ఫిబ్రవరి 17:రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టర్ మండలాల ప్రత్యేక అధికారులు ,ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీల పెంపకంలో చివరిగా నిలిచిన మండలాల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షిస్తూ నర్సరీల పెంపకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి నర్సరీల పెంపకం పై మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జనవరి 26 న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన 31 గ్రామపంచాయతీల మాదిరిగానే, తక్కిన గ్రామాలలో జాబితాల పరిశీలనను ఈనెల 20 లోపు పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీడీవోలు, ఎంఎస్ఓ లు ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన, గ్రౌండింగ్ ,తదితర అంశాలను సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయిలో తీసుకున్న నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని తెలిపారు. జనవరి 26 న ప్రారంభించిన 31 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శిలు, మేస్త్రీలకు ఇదివరకే వెరిఫికేషన్ గురించి తెలియజేయడం జరిగిందని, అలాగే తక్కిన గ్రామాలలో జాబితా పరిశీలన ఉండాలని అన్నారు. అర్హుల జాబితా పరిశీలనలో ఎట్టి పరిస్థితులలో తప్పు చేయవద్దని ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు .31 గ్రామాలకు సంబంధించి మొదటి జాబితాలో ఆమోదించబడిన జాబితాను తక్షణమే కలెక్టర్ లాగిన్ కు పంపించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో భాగంగా ముందుగా గుడిసెలు,పూర్తిగా కొత్తగా మార్కౌట్ ఇచ్చిన వాటిని మాత్రమే తీసుకోవాలని ,చెల్లింపులు దశలవారీగా ఉంటుందని తెలిపారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ,ఆర్డీవోలు, ఎంపిడిఓలు మండలాల ప్రత్యేక అధికారులు, ఏపీ ఓ, ఎంసీఓ లు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# తెలంగాణ తెచ్చిన తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 17. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల సందర్భంగా, వలిగొండ పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల, అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్,జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పల్సం రమేష్ గౌడ్, పడమటి మమత నరేందర్ రెడ్డి , మద్దెల మంజుల నాగరాజు, కళ్లెం మారయ్య, ఐటి పాముల సత్యనారాయణ,ఎడవల్లి శాంతి కుమార్, కొండూరు వెంకటేశం, పైళ్ల మల్లారెడ్డి, పైళ్ల భీమ అర్జున్ రెడ్డి, పల్సంరాజు, నానమాల ఉప్పలయ్య, ఐటిపాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ సూర్యుడు కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 17): తెలంగాణ దశ, దిశను ప్రపంచానికి చాటిన దార్శనికుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ స్వ రాష్ట్ర కలను సాకారం చేసి..అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ను ఆదర్శంగా చూపిన ధీశాలి కేసీఆర్ - మాజీ ఎంపీ నామ 70 ఏండ్ల తెలంగాణ స్వ రాష్ట్ర కలను నిజం చేసి, సాదించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపి మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తెలంగాణ రాష్ట్ర విధాత కెసిఆర్ కు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సారధి, స్వరాష్ట్ర సాధకుడు, అభివృద్ధి కాముకుడు, బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగించిన ఉద్యమంలో కేసీఆర్ గారు చూపిన పట్టుదల, సమర్థ నాయకత్వం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, ఆయన పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో విశేష అభివృద్ధిని సాధించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు వేదికల నిర్మాణం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్ట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరిత హారం, ప్రభుత్వ దవాఖానల ఆధునీకరణ, కంటి వెలుగు వంటి అనేక పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి కొనసాగిందన్నారు. వందేళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం పది ఏండ్లల్లో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ పుట్టిన రోజు శుభ సందర్భంలో ఆయనకు ఆయురారోగ్యాలతో, ఆనందంతో పాటు మునుముందు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షిస్తున్నా అని నామ తెలిపారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:17( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)



సోమవారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే నర్సాపూర్ ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈటి కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గాప్పా గారి అశోక్ గౌడ్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ మరియు మరియు మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్లు స్థానిక నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు..

## నర్సాపూర్ నియోజకవర్గంలో డంప్యాడ్ కు వ్యతిరేకంగా అఖిలపక్ష రిలే నిరాదీక్ష



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:17( తెలంగాణ దినపత్రిక ) నర్సాపూర్ పట్టణంలో డంప్యాడ్ కు వ్యతిరేకంగా అఖిలపక్ష ఆధ్వర్యంలో రిలే నిరాదీక్ష లు చేపట్టిన నర్సాపూర్ అఖిలపక్ష నాయకులు దీక్ష కు సంఘీభావం ప్రకటించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ మాజీ ఎంపీపీ నర్సింలు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్లు స్థానిక అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



ఆదిలాబాద్ : మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం బోథ్ ఎమ్మెల్యేఅనిల్ జాదవ్ ఆధ్వర్యంలో నేరడిగొండలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రక్తదానం చేస్తూ ప్రతీ ఒక్కరు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చిందని, నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుండి 700 పైచిలుకు మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు. రక్తదాన శిబిరానికి వచ్చిన స్పందనను చూస్తుంటే ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటున్నారని అర్థమవుతుందని అన్నారు.

## కోరుట్ల, ధర్మారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.. రక్తదానం చేసిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, ఫిబ్రవరి 17 : కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలనుబీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తో పాటు 50 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ అనే మూడు అక్షరాల పేరిట కేకును ఏర్పాటు చేసి నంది మేడారం, పత్తిపాక ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రావు, రామారావు తదితరులు కలిసి కేక్ కట్ చేశారు.స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో సీఎం కేసీఆర్ ప్రముఖ పాత్ర వహించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పది సంవత్సరాలపాటు రాష్ట్రానికి సీఎం కేసీఆర్ చేసిన సేవలు గొప్పవన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దహనమైన పూరి గుడిసెను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం



పినపాక, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట గ్రామం ఎస్సీ కాలనీలో ఫిబ్రవరి 14



తారీఖున పూస వెంకటేష్ పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ వలన పూర్తి గా దహనమైనది ప్రమాదం జరిగిన రోజు ఎమ్మెల్యే పాయం హైదరాబాదులో ఉన్న కారణంగా రాలేకపోయారు సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన పూస వెంకట్ పూరి గుడిసెను పరిశీలించి ప్రమాదం జరిగిన సంఘటనను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఇందిరమ్మ ఇల్లును కల్పిస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కెసిఆర్ జన్మదిన వేడుకలు.



ఎలిగేడు, ఫిబ్రవరి17, (తెలంగాణ పత్రిక) – ముప్పిరితోట గ్రామములో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించిన కార్యకర్తలు. ఆనాటి కెసిఆర్ పాలనే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్షా అని చేరుకొనడం పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గోల్లె లక్ష్మణ్ , నాయకులు కోట మహేందర్, చీకటి సంతోష్, మారం రాయమల్లు, దామ సదయ్య, జల్లి రమేష్, మారం రాజయ్య, జడ రాజేశం, చెవుల అజయ్, కోట సాగర్, జల్లి లచ్చయ్య, పురేళ్ళ హనుమయ్య, కోట జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:17( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా.సోమవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామా గౌడ్,సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, యువ నాయకులు పోల నవీన్ ,సందీప్ కుమార్ ,సాగర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిజిఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 17)మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా ఈ రోజు గజ్వేల్ ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీజీఎస్సీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం



## ఫిబ్రవరి 20న ఛలో విద్యుత్ సౌదాను విజయవంతం చేయాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17:రాష్ట్రంలో 23వేల మంది తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్లను కన్వరన్ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న టీవీఏసి– జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో విద్యుత్ సౌదాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కో–చైర్మన్ చింత ఎల్లయ్య, సూర్యాపేట జిల్లా చైర్మన్ మేడె మారయ్యలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 132/33కెవి సబ్ స్టేషన్లో ఛలో విద్యుత్ సౌదా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలన్నారు. ఐటీఐ చేసిన ఆర్టిజన్స్కు జెఎల్ఎం, జెపీఏ ఇవ్వాలన్నారు. డిగ్రీ, పిజి చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్ ఇవ్వాలని, డిప్లమా ఉన్న వారికి సబ్ ఇంజనీరోపోస్టు ఇవ్వాలని, పది, ఇంటర్ పూర్తి చేసిన వారికి ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఇవ్వాలన్నారు. చదువులేని వారికి తగిన ఉద్యోగం కల్పించి వెంటనే ఆర్టిజన్స్ను కన్వర్సన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలనే ప్రధాన డిమాండ్తో నిర్వహించే ఛలొ విద్యుత్ సౌదాలో ప్రతి ఆర్టిజన్ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ వెన్నమల్ల నరేందర్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు ఎం.ఎ.రహమాన్, కన్వీనర్ దొమ్మటి మురహరి, రామస్వామి, రవింద్రచారి, ఎల్.రవి, జీవన్, శ్రీదర్, మల్లయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**- నరేందర్ రెడ్డి కి మద్దతుగా వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

గంగాధర ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆయా పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని వారిని కోరారు.నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు , రాజగోపాల్ రెడ్డి,సింగిల్ విండో



వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సత్తు కనుకయ్య,బుర్గ గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి, కరుణాకర్, సతీష్,మధు,పడితపల్లి కిషన్, భాస్కర్,వేముల అంజి, ఆనంద్, కిరణ్, నాగేంద్రర్, తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్



పాలకుర్తి, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):జనగాం జిల్లా,పాలకుర్తి మండలం, వావిలాల గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరను యాదవులంతా కలిసి అంగరంగ వైభవంగా డప్పు చెప్పులతో, బోనాలతో, మహిళల నృత్యాలతో, అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, ఈ జాతరకు జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు, యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు చిలివేరి కృష్ణమూర్తి యాదవ్ , పాండు కృష్ణ యాదవ్,అఖిల భారత యాదవ సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు చిలువేరు వీరన్న యాదవ్, యూత్ అధ్యక్షుడు శీల లింగన్న, యాదవ్, గ్రామ పెద్ద గొల్ల సుడిద వీరన్న యాదవ్, చార గొల్ల శీల మల్లయ్య యాదవ్, పన్నబోయిన లింగయ్య యాదవ్, శీల సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## ఇసుక తరలింపు లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్.



ఏటూరు నాగారం ఫిబ్రవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు. తప్పవు.ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు.ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమ వారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్ర మ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతం గా తనిఖీ లు చేపట్టారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాడం. జరుగుతుంది అన్నారు ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘాఏ ర్పాటు చేయడం జరిగింది. అన్నారు.నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు.అక్రమ రవాణా పూర్తి స్థాయి లో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిసి ఏస్ సిఐ రమేష్. ఎన్ఆర్ఎఫ్ సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 19న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు: ఎస్ కే సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి 17 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : బంజారా కుటుంబాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన ఐక్య వేదిక సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి వేడుకలను 19న లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్డు హరిత హెటల్లో నిర్వహించేందుకు నిర్ణయం జరిగిందని తెలిపారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం తమ సహకారం అందించనుంది, నియోజకవర్గ పరిధిలోని బంజారా కుటుంబాలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్తోపాటు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్మిక్రమంలో పాల్గొంటారని సాబీర్ పాషా తెలిపారు.

## సాధారణ ప్రసవాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**



గుండాల, తెలంగాణ పత్రిక : ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలతోనే సంపూర్ణ ఆరోగ్యమని సాధారణ ప్రసవాల సంఖ్య పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పర్యటించి గర్భిణీ స్త్రీలను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయానికి పౌష్టికాహారం, మందులు వాడాలన్నారు. డెలివరీ కి ఉన్న స్త్రీలకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ వారికి అవసరమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అపర్ణకి న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీసిల్దార్ ఎన్. జల కుమారి, ఎంపిడిఓ పి దేవేందర్ రావు, సిడిపిఓ జోష్ణ, డిఎంహెచ్ఓ మనోహర్, మండల వైద్యాధికారి హైమావతి, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లుతదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తి సిద్దేశ్వరాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం



యాచారం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):–యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో బీజేపీ నాయకులు ఒంగూరి సాయి కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో కొలువుదదీరినటువంటి సిద్ధేశ్వరాలయం ఆవరణలో జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. అలాగే ఈ మొక్కలు నాటే కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్,వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య,గ్రామ స్తులు ముచ్చర్ల వెంకట రమణ,బుగ్గరాములు, ముచ్చర్ల యాదగిరి,తెల్గమల్ల ప్రవీణ్ కుమార్,రాజ్ కుమార్,సాయి కిరణ్,ఉదయ్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## భూమి గుణం తెలుసుకొని సాగితేనే రైతుకు మేలు

జగిత్యాల:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తీరొక్క నేలలు కనిపిస్తాయి.. ఒక్కోచోట ఒక్కో రకం భూములు ఉన్నాయి.. గోదావరి తీర ప్రాంతంలో ఒండ్రు నేలలు అధికంగా ఉంటే.. మైదాన ప్రాంతాల్లో ఎర్ర, నల్లరేగడి భూములు అధికంగా ఉన్నాయి.. మరికొన్ని చోట్ల సౌడు భూములు కనిపిస్తాయి. అయితే ఉమ్మడి జిల్లాలో 70 శాతం ఎర్ర, నల్లరేగడి నేలలు, 20 శాతం సున్నపు నేలలు, మరో 10 శాతం ఇతర రకాలు ఉన్నాయి. మొత్తంగా 93 శాతం భూమిలో నత్రజని లోపం కనిపిస్తున్నది. 80 శాతం పాస్పరస్, 78 శాతం పొటాషియం అధికంగా ఉన్నది. నీటి సౌ లత్ అధికంగా ఉండడంతో రైతులు వరి సేద్యానికే అధిక ప్రాధాన్యత ఇస్తు న్నారు. అయితే ఈ నేలల్లో వరి ఒక్కటే కాదు ఆరుతడి పంటలు పుష్కలంగా పండుతాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వాతావారణ పరిస్థితులు, భూసారం ఆధారంగా పంటలు వేస్తే మేలైన దిగుబడులు వస్తా యని, రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. ఎర్రనేలలు అంతగా సారవంతమైనవికావు.

## జనహృదయనేత తెలంగాణ జాతిపితకు

# జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 17:యాదాద్రి పవర్ ప్లాంట్ లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామము నందు నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (4 వేల మెగావాట్ల కెపాసిటీ) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాములో 30 వేల కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా థర్మల్ ప్లాంటు పరిసర ప్రాంత ప్రజలు భారీ కేకు కట్ చేసి ప్లాంట్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వయించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రివర్యులు , ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు %ఒ% దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్, తిప్పన విజయసింహా రెడ్డి విచ్చేసి కేకు కట్ చేసి కేసీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హాతీరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్య నాయక్, ఎం.డి. యూసుఫ్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం







ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17–ఏజిపి పసుల కృష్ణ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కార్యవర్గానికి సోమవారం రోజున ఏజీపీ పసుల కృష్ణ తన ఆఫీసులో సీనియర్ పాత్రికేయులు ఎదురుగట్ల ముత్తయ్య బండారి బాల్ రెడ్డి శాలువలు కప్పి ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్ అనిల్ కుమార్ కిషోర్ జగదీష్ బాబు రవికాంత్ నరేష్ షరీఫ్ కృష్ణ సన్మానించి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, గంట కార్తిక్ గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎల్ల రాజ్ కుమార్, బండ లింగంపల్లి దేవయ్య, గంట బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొని ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు

# ఘనంగా నిర్వహించిన అంజయ్య యాదవ్










తెలంగాణ పత్రిక /షాద్ నగర్ మాజీ శాసన సభ్యుడు అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 70వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించబడినాయి.జన్మదినవేడుకలు,ముఖ్యాం శాలు.భారీ కేక్ కటింగ్ %–% కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ శ్రేణులు అతిపెద్ద కేకును కట్ చేశారు. హరిత హారం కార్యక్రమం %–% హ్యాపరిత పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.సేవా కార్యక్రమాలు %–% స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అంజయ్య యాదవ్ కీలక వ్యాఖ్యలు:కేసీఆర్ నాయకత్వం: తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ, రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన పోరాటం అపూర్వమని అన్నారు.సంక్షేమ పథకాలు: కేసీఆర్ హయాంలో తెలంగాణ సంక్షేమంలో నంబర్ వన్ స్థాయికి ఎదిగిందని, మిషన్ భగీరథ, రైతు బంధు, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ లాంటి పథకాలతో సామాన్యులకు మేలు జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితి: కేసీఆర్ లేని లోటు ప్రస్తుతం రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.రాబోయే ఎన్నికలు: బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.శేరిపేట మాజీ ఎంపీటీసీ రవీందర్ యాదవ్,నందిగామ జడ్పీటీసీ ఈట గణేష్,గిద్దంగుల శాఖ మాజీ చైర్మన్,రాజవరప్రసాద్,ఉద్యమ నాయకురాలు గద్దం రాజ్యలక్ష్మి,యాదవ్,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నరేందర్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుసంఘటనపై విశ్లేషకుల అభిప్రాయాలు.ఈ వేడుకలు కేసీఆర్ అభిమానుల్లో ఉత్సాహాన్నినింపాయి.బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి ప్రజాదరణ పొందవచ్చని అంచనాలుకేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు!

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



తుర్కపల్లి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, ఆలయ నిర్వాహకులు, డప్పులు ,డోలు, శివసత్తుల ఏశాల మధ్య పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల యూత్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బాలు యాదవ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కోసం కార్యక్రమంలో భాగంగా

# పెద్దూరులో సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన



సిరిసిల్ల, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దూరు ,లో మీకోసం కార్యక్రమానికి హాజరైన ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించిరు ఈ సందర్భంగా సి.ఐ కె కృష్ణ మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని ప్రజలను కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

## శివాలయానికి వెండి మకర తోరణం

# ప్రధానం చేసిన మాజీ మంత్రి వనమా

### ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు.





కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, దంపతులు సోమవారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలోని శివాలయానికి వెండి మకర తోరణం ప్రధానం చేశారు. ఆలయానికి వచ్చిన వనమా దంపతులకు పెద్దమ్మ తల్లి ఆలయ పూజారులు మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ ముల్లోకాలకు అధిపతిగా ఉన్న శివుని ఆలయాన్ని పాల్వంచలోని జగన్నాధపురం లో గల పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. శివపార్వతు లకు వనమా ఆయన సతీమణి పద్మావతి లు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ అందించడం అభినందనీయం

## - 60 బాలికలకు ప్రోత్సాహం అందించిన మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్

### డిఐఈఓ రవీందర్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక): మహిళల అభివృద్ధితో దేశం పురోగతి చెందుతుందని.. బాలికల విద్య కోసం స్కాలర్షిప్ అందించడం అభినందనీయం అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలికల విద్యకు మద్దతులో భాగంగా సిద్దిపేట జిల్లా లోని 60 మంది నిరుపేద విద్యార్థినిలకు స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సిద్దిపేట షోరూం హెడ్ శారిక్ షరీఫ్ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు స్కాలర్షిప్ అందజేశారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం సామాజిక సేవా కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలల్లోని నిరుపేదలైన, తల్లిదండ్రులను కోల్పోయిన ఆర్థికంగా వెనుకబడిన 60 మంది విద్యార్థినిలను ఎంపిక చేసుకొని వారికి ఒక్కొక్కరికి ఎనిమిది వేల నుండి పదివేల రూపాయల వరకు సుమారు ఐదు లక్షల రూపాయల స్కాలర్షిప్ ను అందజేయడం గొప్ప మానవీయ కోణమని తెలిపారు. స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థినులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. సమాజంలో మహిళలు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆర్థికంగా స్థిరపడాలని తెలిపారు.మలబార్ గ్రూప్ లాభాలలో ఐదు శాతం వరకు సామాజిక సేవ దాతృత్వ కార్యక్రమాలు చేయడం గొప్ప విశేషమన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద విద్యార్థినిలకు 3.14 కోట్ల స్కాలర్షిప్ నిధిని ఏర్పాటు చేసి వారి విద్యకు మద్దతుగా నిలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్లు జ్యోతి, రాజన్న, మధు, సిద్దిపేట మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జిల్లా ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక దొరవ చూపి అధికారులు సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.నేటి ప్రజావాణి లో మొత్తం 86 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖ కు సంభందించినవి 33, వ్యవసాయశాఖ 7, డిఆర్డీఏ, జిడబ్ల్యు ఎంసీ, ఎంజిఎం 5 చొప్పున, సంబంధిత శాఖల నుండి మిగిలిన వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో భాగస్వాములు కండి

# శివాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 10 ఏండ్లు

### దేవాలయ నిర్మాణ దాతలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలి : దేవాలయ చైర్మన్



నర్సంపేట ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) నిజాంపేట పట్టణంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 19 బుధవారం రోజున దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని దాతలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని శివాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి తెలియజేశారు. సందర్భంగా దేవాలయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా కమిటీ సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని శివాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి పది సంవత్సరాలు గడిచిందని ఈనెల 19న బుధవారం రోజున దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు వారు తెలియజేశారు ఈ దేవాలయ నిర్మాణానికి అనేకమంది దాతృత్వం చాటుకుని దేవాలయ నిర్మాణానికి సహాయపడ్డారని ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా పాల్గొని శివాంజనేయ స్వామి కృప కరుణ కటాక్షాలు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమాలు: 19 తారీకు ఉదయం ఐదు గంటలకు గణపతి పూజ ఉదయం 10 గంటలకు రుద్రహోమం 10:30కు రుద్రాభిషేకం అష్టోత్తర శత కలశ వరుణ పూజ రాత్రి వరకు కొనసాగుతుంది అని తెలియజేశారు కమిటీ సభ్యులు కోడాటి వీరస్వామి,గుర్రపు సాంబయ్య గౌడ్, మెరుగు లక్ష్మణ్ బాబు, కొంకిసా జ్ఞాన సాగర్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, ముల కల సాంబయ్య ముదిరాజ్, దండు రాజు, సుంకరి వెంకటరమణ, కొయ్యడి సంపత్ గౌడ్.

## మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని

# భార్యని చంపిన భర్త:తూప్రాన్ సీఐ రంగకృష్ణ



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక:మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని భార్యను హత్య చేసిన సంఘటన తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది గత మూడు నెలలుగా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అశోక శివ కాళీ దంపతులు బతుకుదెరువు కోసం గ్రామానికి వచ్చి జీవిస్తున్నారు భర్త అశోక్ పనిచేయకపోవడంతో భార్యా ప్రతిరోజు కూలి పని చేసిన డబ్బుల కోసం తరచు గొడవపడేవాడని త్రాగడానికి డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించి తలపై కట్టెతో కొట్టడంతో భార్య శివకాళి అక్కడికక్కడే మృతిచెందిని సోమవారం ఉదయం స్థానికులు చూసి శివకాళి రక్త మడుగులతో కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ సీఐ రంగకృష్ణ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలించామని తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు

# ప్రజా వ్యతిరేఖ కేంద్ర బడ్జెట్‌ని నిరసిస్తూ ఫిబ్రవరి 19న వామపక్షాల నిరసన కార్యక్రమం

## వామపక్షాల జిల్లా ఉమ్మడి సమావేశంలో నిర్ణయం

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 19న నిరసన కార్యక్రమం చేయనున్నట్లు పార్టీల జిల్లా నాయకులు వెల్లడించారు. వామపక్షాల జిల్లా సమావేశం (17-02-2025) సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదరి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ పేదలపై బారాలు మోపే బడ్జెట్ గా ఉందని బడ్జెట్ని సవరించి కార్పొరేట్లపై నాలుగు శాతం పన్నులు విధించి ప్రజల సంక్షేమ పథకాల కోసం అధికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు అందుకు ప్రత్యామ్నాయ బడ్జెట్ను రూపొందిస్తూ కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని ప్రత్యామ్నాయ బడ్జెట్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చా యని అందులో భాగంగా ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




వామపక్షాల ప్రత్యామ్నయ ప్రతిపాదనలు

1) దేశంలో 200 మంది శత కోటీశ్వరులపై 4% సంపద పన్ను ప్రవేశపెట్టాలి.
2) కార్పోరేట్ పన్ను పెంచాలి.
3) వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలి.
4) భీమా రంగంలో 100% ఎఫ్ఎఐ ఉపసంహరించాలి.
5) ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం ఆపాలి.
6) ఉపాధి హామి పథకం 50% నిధులు కేటాయింపులు పెంచాలి. పట్టణాలకు వర్తింప చేయాలి.
7) ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3% చొప్పున కేటాయించాలి.
8) ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలి.
9) ఎస్సి, ఎసిటి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. 10) స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలి.
11) రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలి.
12) పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్చార్జీలను రద్దు చేయాలి

ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(యంఎల్) మాస్స్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్కే సాబీర్ పాషా,గౌని నాగేశ్వరరావు నాయకులు అన్నవరపు కనకయ్య అన్నవరపు సత్యనారాయణ జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీను, మాచర్ల శ్రీను జె. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీప ఎటునాగారం పిఓఆదేశాల మేరకు ఈరోజు ఏ హెచ్ ఎస్ పేరూరు పాఠశాల నందు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ యోషిత ఆరోగ్య శిబిరం.




వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17. వాజేడు మండల కేంద్రంలో పేరూరు ఆశ్రమ పాఠశాల నందు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఆరోగ్య శిబిరం నందు 80 మందికి బాల బాలికలకు మరియు ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా ఆరోగ్య పరీక్ష నిర్వహించడం జరిగినది. జ్వర పీడితులు ఎవరు కూడా నమోదు అవ్వలేదు జలుబు మరియు దగ్గుకు 20 మందికి చికిత్స చేయడం జరిగినది మిగతా వారికి చిరు వ్యాధులకు చికిత్స చేయడం జరిగినది. బాల బాలికలకు ఆరోగ్య విషయాల మీద ఆరోగ్య విద్యా బోధన చేయుట కూడా జరిగినది. హాస్టల్ ఆవరణలో మరియు వంటశాల ప్రాంతంలో పరిశుభ్రత మరియు త్రాగునీటిని పరిశీలించడం జరిగినది. హాస్టల్ నందు పని చేస్తున్న ఏఎన్ఎం జ్వరము మరియు అస్వస్థత వస్తే ప్రథమ చికిత్స చేసి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని ప్రత్యేకంగా తెలియజేయడం జరిగినది. ముందు జాగ్రత్త చర్యగా 5% ఆల్ఫా సైపర్ మైత్రిన్ అనే దోమల మందును హాస్టల్ మరియు వంటశాల మరియు పాఠశాల ఆవరణ లోపల పిచికారి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ గారు, డాక్టర్ యోషిత గారు, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ మహేందర్ గారు, వేణుగోపాలకృష్ణ గారు, పి హెచ్ ఎన్ సంగీత గారు, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి , ఎం సి హెచ్ నర్సింగ్ ఆఫీసర్ అనూష గారు, ఏఎన్ఎం శకుంతల గారు, ఆరోగ్య కార్యకర్త శ్రీను గారు ఆశ్రమ స్కూలు హెడ్మాస్టర్ గారు మరియు వార్డెన్ గారు వారి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కెసిఆర్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలతో పాటు హెూమం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు లెక్క చేయకుండా ఢిల్లీతో పోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఏదోరకంగా ప్రభుత్వ సాయం అందేలా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని గెలుపొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మరోసారి కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తుందని, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపడుతుందని ఆశాభావాని వ్యక్తం చేశారు. కాగాకెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి శాలిని రెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి, బ్ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు, కే సి రెడ్డి లావణ్య, రమాదేవి, కొండ్ర నరేష్, ప్రతాపకృష్ణ, ఇమ్రాన్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కెసిఆర్



ఆయురారోగ్యాలతో ఉండాలని సుదర్శన హెూమం...కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుదర్శన హెూమం నిర్వహించారు. వేద పండితులచే మంత్రోచ్ఛరణల మధ్య పెద్ద ఎత్తున హెూమం నిర్వహించారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

# ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

హైదరాబాద్: రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామా బాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246



మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం,నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 17:- సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దారి, దూరం, పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు పట్టే సమయం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీల్ చైర్, ర్యాంపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది సామాగ్రి తరలింపునకు సంబంధించిన వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలను తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి మరోసారి శిక్షణ నిర్వహించి, నమూనా ఎన్నికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, నిర్మల్, భైంసాల ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి లు, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో -అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-17 నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో... మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త పాల్గొన్నారు. శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ వారి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు, అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము మరియు సా? 5-05 ని?లకు అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, మరియు పూజ్య స్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహా మంత్ర పుష్పము, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా, పెద్ది రాజేందర్ గుప్తా, పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవికుమార్ గుప్తా, పార్శి రాఘవేందర్ గుప్తా,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మరియు భక్తులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17 :పీడిత ప్రజల విముక్తి కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసీ అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల మరణించిన నెమిల గ్రామానికి చెందిన కామ్రేడ్ గవ్వల బిక్షపతి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ సోమవారం కుటుంబ సభ్యులు గవ్వల భరత్ , మధు, అనిల్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ కామ్రేడ్ గవ్వల బిక్షపతి మరణం బహుజన సమాజానికి తీరని లోటని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం పని చేసిన బిక్షపతి కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పూర్తిస్థాయి అండదండలు ఉంటాయన్నారు. అదేవిధంగా నెమిల గ్రామంలో ఇటీవల ప్రమాద వశాత్తూ తాటి చెట్టు మీద నుండి పడి ప్రాణాలు కోల్పోయిన పాల సిద్ధులు కుటుంబానికి ప్రభుత్వపరంగా



తగిన సహకారం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పరామర్శించిన వారిలో కుల సంఘాల నేతలు మాయ కోటి రాజు,గవ్వల సిద్ధేశ్వర్, బుడుగె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను అధిగమించాలి



జైపూర్, : ఆర్థిక సంవత్సర లక్ష్యాలను అధిగమించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సింగరేణి డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు సూచించారు. శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్‌తో కలిసి డివిజన్‌లోని ఇందారం ఓపెన్‌కాస్టుగనిని సందర్శించారు. 2024-25 లక్ష్యసాధనకు ఈ 45 రోజులు కీలకమైనవని గుర్తుచేశారు. అధికారులతో కలిసి ఓపెన్‌కాస్టు గనిలోని పనిస్థలాల వద్ద బెంచ్‌లను, ఆఫ్ లోడింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఓసీలో మట్టి నిర్వహణ పనులు చేపడుతున్న వరహా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ఉత్పత్తికి అనుగుణంగా ఓబీ తీయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో ముందుండాలని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) నాయకులు సింగరేణి డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లును కోరారు. సింగరేణి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును ఆదివారం గోదావరిఖనిలోని డైరెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించారు. సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధనలో నాయకులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ నాయకులు సీహెచ్ వెంకటరమణ, దాసరి శ్రీనివాస్, రాజనాల రమేశ్, కే.లక్ష్మణ్, కూడాల తిరుపతి, కొట్టె రమేశ్, రవికిరణ్, పెద్దపల్లి రాజయ్య పాల్గొన్నారు.

# నీళ్ల వ్యాపారానికి పంచాయతీ బోరు!



యాడికి:యాడికి పంచాయతీకి చెందిన బోరుబావితో నీళ్ల వ్యాపారం జోరుగా సాగుతోంది. దీనిపై అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. గతంలో పట్టణంలోని ప్రజలు నీటికి కష్టాలు పడుతుండటంతో పంచాయతీ నిధులు వెచ్చించి మూడేళ్ల కిందట నాలుగు బోరుబావులు తవ్వించారు. ఇందులో ఒకటి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉంది. ఇక్కడి బోరుబావి ద్వారా ప్రైవేటు వ్యక్తులు ట్రాక్టర్లు, ఆటోలు తెచ్చుకుని మోటారు వేసుకుని, ట్యాంకర్లల్లో నింపుకొంటున్నారు. ఇలా రోజూ 20 నుంచి 30 ట్రిప్పులకు పైగా తరలిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ట్రిప్పులను ఇళ్ల నిర్మాణాలకు, గృహ అవసరాలకు,చిరు హెూటళ్ల, పెద్ద వ్యాపార సంస్థలకు విక్రయించి ప్రతి నెలా రూ. వేలల్లో వెనకేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇదే అదునుగా భావిస్తున్న అక్రమార్కులు వైకాపా నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా తమ పబ్బం గడుపుకొంటున్నారు. మరోవైపు పట్టణంలో కనీస అవసరాలకు నీరందక జనం ఇబ్బంది పడుతున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. శివారు ప్రాంతాల వారు తాగునీటి సమస్యలతో అల్లాడుతున్నా పట్టించుకొనే నాథుడే కరవయ్యారు.

**ఏటా క్రమం తప్పకుండా పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నా..**

నీటి వసతి విషయంలో నిర్లక్ష్యాన్ని జనం దుమ్మెత్తిపోస్తున్నారు. పంచాయతీ ఆదాయానికి మాత్రం గండి కొడుతూ,వారు మాత్రం జేబులు నింపుకొంటున్నారు. అసలే గత ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వ నిధులు రాకపోవడంతో పంచా యతీలు ఆర్థిక సుడిగుండంలో మునిగిపోయాయి.

# తగ్గుతున్న ప్రాతినిధ్యం



భారతీయకార్పొరేట్ కంపెనీల్లో మహిళా డైరెక్టర్ల ప్రాతినిధ్యం తగ్గుతున్నదట. నిఫ్టీలో లిస్ట్ అయిన టాప్–100 కంపెనీల్లోని ఐదు శాతం సంస్థల్లో ఇప్పటికీ మహిళా ఇండిపెండెంట్ డైరెక్టర్లు లేరట. కార్పొరేట్ గవర్నెన్స్ సర్వే సంస్థ.. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం.. ఈ విషయాన్ని బయట పెట్టింది. గత మూడేళ్లుగా ఈ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నదనీ, అదే సమయంలో ఇండిపెండెంట్ డైరెక్టర్ల సంఖ్య పెరుగుతున్నదని వెల్లడించింది. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' సర్వే ప్రకారం.. భారతీయ కార్పొరేట్ సంస్థల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య.. 2021లో 57 ఉండగా.. 2022లో 56కు, 2023లో 54కు,2024లో 53కు పడిపోయింది. అయితే,మొత్తం డైరెక్టర్ల శాతంలో మహిళా డైరెక్టర్ల సగటు మాత్రం అలాగే (20 శాతం) ఉంది.

మహిళా స్వతంత్ర డైరెక్టర్లు మాత్రం.. 2021లో 101 మంది ఉండగా.. 2022లో 133, 2023లో 139, 2024లో 147కు పెరిగారు. కార్పొరేట్ కార్యాల యాల్లో సమర్థులైన మహిళలను గుర్తించడం, వారికి వృత్తిపరమైన పురోగతిని కల్పించినప్పుడే ఆయా సంస్థల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని ఈ సర్వే చెబుతున్నది. అదే సమయంలో చైర్‌పర్సన్/ఎండీలుగా ఎదగడానికి, వివిధ బోర్డుల కమిటీలలో చేరి, వాటికి అధ్యక్షత వహించడంపైనా మహిళా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని సూచిస్తున్నది.

# కొత్త ఏడాదికి కమలానికి కొత్త అధ్యక్షుడు..?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కం ఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించను న్నట్లు తెలుస్తోంది. అయితే అ ంతర్గత చర్చల్లో రోజుకో సీని యర్ నేత పేరుతెరపైకి వస్తున్నా..ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలు న్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మా్ర తం అనూహ్యంగా కొత్త నేత కూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్నాయి. పాత, కొత్త నేతల పంచాయతీలతో రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిందంట. తాము అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరమని భావిస్తున్న పార్టీ పెద్దలు.. ఆ దిశగా కొత్త అధ్యక్షుడికి బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నారంట.అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే ఢిల్లీ పెద్దలు పట్టం కట్టబోతోతున్నారంట.. పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి. మరోవైపు సంస్థాగత ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసింది. గత నెల 25 నుంచి ఈ ప్రక్రియను మొదలు పెట్టింది. కాగా ఈనెల 15 లోపు బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. అందుకు పార్టీ హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. 15 నుంచి 20 వరకు మండల కమిటీలు కంప్లీట్ చేయాలని చూస్తోంది. ఈ ప్రక్రియ అనంతరం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వెళ్లేందుకు నాయకత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే పార్టీ బూత్ ల వారీగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహించింది. గ్రౌండ్ నుంచి పార్టీని స్ట్రాంగ్ చేయడాంతో పాటు,. సంస్థాగత ఎన్నికల నిర్వహణ, సభ్యత్వాలు, యాక్టివ్ మెంబర్ షిప్ అంశాలపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.ఇక సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, జిల్లాల వారీగా ఇంచార్జ్‌లను హైకమాండ్ నియమించింది. జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ను, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణను నియమించింది. వారు ఇప్పటికే సంస్థాగతంగా ఎన్నికలకు కసరత్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో నెలకొంది. స్టేట్ ప్రెసిడెంట్ కోసం చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. ఎంపీల్లో రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, డీకే అరుణ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఎమ్మెల్యేల్లో రాజాసింగ్, పాయల్ శంకర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే కొంతమంది నేతలు పార్టీ హైకమాండ్ ఆశీస్సులు పొందాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. అయితే పార్టీ అధ్యక్షుడు ఎవరనే దానిపై అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో హైకమాండ్ నిర్ణయానికి అనుగుణం గానే సంస్థాగత ఎన్నికలు జరిగుతున్నాయనే చర్చ ఆ పార్టీలో జరుగుతోంది.పార్టీ డిసైడ్ చేసిన నేతకే మద్దతు తెలిపి లాంఛనంగా ఎన్నుకుంటారనే టాక్ సైతం వినిపిస్తోంది. అధ్యక్షుడు ఎవరనే నిర్ణయం జరిగిపోవడంతో.. ఇక ఆ పేరు చుట్టూనే ఎన్నిక హడావుడి కొనసాగనుంది. అభ్యర్థి ఈటల రాజేందరే అంటున్నారు. అయితే పార్టీ డిసైడ్ చేసింది ఎవరిని అనేది కాషాయశ్రేణుల్లో సస్పెన్స్‌గా మారిందంట.

# ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!



ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. 'కేజీఎఫ్'తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సలార్: సీజ్‌ఫైర్' సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని హెంబళే ఫిల్మ్స్ సంస్థ 'సలార్ 2' సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హెంబళే సంస్థ 'సలార్ 2'నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా 'ది రాజా సాబ్'తో పాటు 'ఫౌజీ' మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి 'సలార్ 2' మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేడు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు 'వార్ 2' సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు. కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు. ఈ టైంలో అతడు ఈ సినిమాకు సంబంధించిన బౌండెడ్ స్క్రిప్టును రెడీ చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది.

# మోక్షజ్ఞ డెబ్యూ మూవీకి డైరెక్టర్ ఛేంజ్

నందమూరి బాలకృష్ణ వారసుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న నందమూరి మోక్షజ్ఞ తేజ డెబ్యూ సినిమా గురించి ఇటీవల పలు రూమర్లు సంచలనం రేపుతున్నాయి. ప్రారంభంలో, మోక్షజ్ఞ తేజ మొదటి సినిమా కోసం ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారని వార్తలు వచ్చాయి.కానీ,తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్టు ఇప్పుడు వాయిదా పడింది. ఆపిన ప్రాజెక్టుతో సంబంధం ఉన్న పుకార్లు నిజం కాదని, దీని పట్ల క్లారిటీ ఇచ్చారు ప్రొడక్షన్ హౌస్. అలాగే, కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ లోని కొంతమంది వర్గాల్లో నాగ్ అశ్విన్, "కల్కి" సినిమా ప్యాట్‌లో ఉన్నాడు. అందువల్ల, మోక్షజ్ఞ తేజ మొదటి చిత్రానికి ఆయన దర్శకత్వం వహిస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలు కూడా అసత్యమని బయటపడ్డాయి.ప్రస్తుతానికి నాగ్ అశ్విన్ "కల్కి 2" సీక్వెల్ పనుల్లో బిజీగా ఉన్నారు. అలాగే,ఈ సినిమాపూర్తయ్యే వరకు, ఇతర హీరోలతో ఆయన సినిమా చేసే అవకాశం లేదు. ప్రశాంత్ వర్మ,



"హనుమాన్" సినిమాతో సంచలన విజయాన్ని సాధించిన తర్వాత, మోక్షజ్ఞ తేజతో కూడి సినిమా చేస్తారని మొదట ప్రకటిం చారు. కానీ, ఈ ప్రాజెక్టు ఆగిపోవడం గురించి వచ్చిన వార్తలు నిజం కావు అని,నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వీ సినిమాస్ స్పష్టం చేసింది.

## బంజారా సమాజానికి సద్గురువు

# "సంత్ సేవాలాల్ మహారాజ్"..!

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక): శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, మహాభోగ్ భండారో కార్యక్రమం సోమవారం ఉదయం మెదక్ పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని బంజారా సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతి నిర్వహణకు గతంలో కంటే అత్యధిక నిధులు కేటాయించడం, సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వ హించడం సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం, సమాజ హితం కోసం ఆదర్శవంతమైన జీవితం గడిపిన సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. బంజారా సాంస్కృతి సాంప్రదాయాల నృత్యాలు అలరించాయని బంజారా సంస్కృతి సాంప్రదాయాలు పది కాలాలపాటు పదిలంగా ఉంచుకోవాలని, బంజారా జాతికి చెందిన ఎంతోమంది ఉద్యోగులు ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారంటే దీని వెనుకవారి కృషి పట్టుదల ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్సీ డివో శశికళ సంబంధిత బంజారా గిరిజన సంఘం నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి...

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి,17 (తెలంగాణ,పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో దళిత కుటుంబానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య గత 25 సంవత్సరాలుగా సివిల్ సప్లై అమాలి కార్మికుడిగా పని చేస్తున్నాడు ఇటీవల అనారోగ్యం బాగా లేక మృతి చెందినారు. మూడవరోజు ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆత్మకు శాంతి జరగాలని పూలువేసి నివాళులర్పించిన మరేపల్లి మల్లేష్ ఎల్లయ్య సతీమణి వినోద ని వారి ముగ్గురు కూతుళ్లు కు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు హమాలి వృత్తినే నమ్ముకుని 25 సంవత్సరాలుగా తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎల్లయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని కోరడం జరిగింది ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్ గంధం రాజశంకర్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం

# పదవ వార్షికోత్సవ ఉత్సవాలు..!





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి17,(తెలంగాణ పత్రిక): పట్టణంలోని స్థానిక శ్రీసంగమేశ్వర మందిరం పదవ వార్షికోత్సవ ఉత్సవాలను సోమవారం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో ఆలయ పూజారులు మోహన్రావు, బిఎన్ శంకర్రావు, నారాయణరావుల ఆధ్వర్యంలో ఉదయం దీపా స్థాపన, ధ్వజారోహణం, గణపతిపూజ స్వస్తి పుణ్య వాచనం, హెూమం, పూర్ణావతి తదితర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలచేత సామూహికంగా 108 కళాశాల ఊరేగింపును స్థానిక గాంధీ చౌక్ల మీదగా డప్పు వాయిద్యాలు శివ స్వాముల భజన కార్యక్రమం ద్వారా ఆలయం చేరుకొని కలశాల నీటితో అభిషేకం చేశారు. ఆలయంలో మాడుగుల సర్వోత్తమ శర్మ ఆధ్వర్యంలో హెూమం, పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద విత్తరణ లక్ష్మీ నరసింహ బుక్ స్టాల్ మల్లికార్జున పూర్ణచందర్ గుప్తా సౌజన్యంతో చేశారు. గాండ్ల సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 6 గంటలకు పల్లకి సేవ 8 గంటల నుండి భజన భక్త బృందం ఆధ్వర్యంలో తెల్లవారులు భజన కార్యక్రమం ద్వారా ఆలయ పదో వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం మారేపల్లి శివకుమార్, మునిగి మల్లేశం, సుధాకర్, నరసింహారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, శంకర్ గౌడ్, పరమేశ్వర్, రాజన్న స్వామి, సంగమేష్ స్వామి, మల్లేశం స్వామి, తదితర శివ స్వాములు ఆలయ కమిటీ భక్త బృందం పాల్గొన్నారు.

# షుగర్.. టెర్రర్!



ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో.. మధుమేహం ముందు వరుసలో ఉన్నది. వయసు, లింగభేదం లేకుండా ఈ వ్యాధి అందర్నీ ఇబ్బంది పెడుతున్నది. అయితే.. గర్భిణుల్లో షుగర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నదని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెస్టేషనల్ డయాబెటిస్.. తల్లితోపాటు బిడ్డకూ హాని కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే.. ఆరోగ్యవంతమైన, పండంటి బిడ్డలకు జన్మనివ్వొచ్చని చెబుతున్నారు.

సాధారణ మహి ళలతో పోలిస్తే.. గర్భిణుల్లో ఇన్సులిన్‌కు ప్రతికూల హార్మోన్లు (కార్టి సోల్),మాయకు సంబంధించిన హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయట. ఫలితంగా ఇన్సులిన్ సామర్థ్యం తగ్గి.. రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయట.

దీనిని నిర్లక్ష్యం చేస్తే.. తల్లికి ఇబ్బంది కలగడంతోపాటు పిండం ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ముదిరితే.. పిండం అవయవాల తయారీ మందగిస్తుందనీ, పుట్టిన తర్వాత గుండె, ఊపిరితిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందనీ చెబుతున్నారు.

దీనినుంచి బయటపడాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారం విషయంలో నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రక్తంలో గ్లూకోజ్ మోతాదును పరీక్షించుకుంటూ.. వైద్యుల సలహామేరకు మందులు వాడాలని అంటున్నారు.